తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి : 02 సంచిక : 285 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి, గురువారం, జనవరి 23, 2025, పేజీలు - 12 వెల: 5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 8096660656

## హైదరాబాద్‌లో కొత్తగా హెచ్‌సీఎల్ టెక్ సెంటర్
# విస్తరణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం

**హైదరాబాద్,జనవరి22 :** ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ హెచ్‌సీఎల్ హైదరాబాద్ లో కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించనుంది. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు, హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ సివిజయకుమార్‌తో చర్చలు జరిపారు. హెచ్‌సీఎల్ కొత్త సెంటర్‌లో లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్ సేవలకు ప్రాధాన్యమిస్తుంది. అత్యాధునిక క్లౌడ్, అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్‌లను అందిస్తుంది. హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటవుతుంది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి గోల్డ్ సర్టిఫికేషన్ అందుకుంది. దీంతో దాదాపు 5,000 మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు లభిస్తాయి. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు, ఐటీలో ప్రతిభా వంతులైన నిపుణులతో ఇప్పటికే హెచ్‌సీఎల్ గ్లోబల్ నెట్‌వర్క్ సెంటర్ గా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ కొత్త సెంటర్ మరింత అత్యాధునిక సామర్థ్యాన్ని అందుబాటులోకి తెస్తుందని హెచ్‌సీఎల్ టెక్ సీఈవో



విజయకుమార్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో హెచ్‌సీఎల్ సేవల విస్తరణను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్వాగతించారు.

## బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు
### ట్విటర్ వేదికగా భావోద్వేగానికి లోనైన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,జనవరి22:** ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'బేటీ బచావో, బేటీ పఢావో' కార్యక్రమం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. 'నేటితో బేటీ బచావో, బేటీ పఢావో ఉద్యమానికి పదేళ్లు పూర్తవుతాయి. గత దశాబ్ద కాలంలో ఇది ఒక కీలక పరివర్తన, ప్రజల–ఆధారిత చొరవగా మారింది. అన్ని వర్గాల భాగస్వామ్యాన్ని పొందిందని' ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. లింగ అడ్డంకులు, పక్షపాతాలను అధిగమించడంపై ఈ ఉద్యమం దృష్టి సారించిందని, ఆడపిల్లలకు విద్య, అవకాశాలు ఉండేలా చూసేందుకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆడ పిల్లల లింగ నిష్పత్తులను సమతుల్యం చేయడం కోసం ప్రజలతోపాటు వివిధ కమ్యూనిటీ సంస్థలు చేపట్టిన ప్రయత్నాలకు, అంకిత భావానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పిల్లల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న జిల్లాలు గణనీయమైన మెరుగుదలను సాధించాయని, అవగాహన ప్రచారాలు లింగ సమానత్వం, ప్రాముఖ్యతను తెలియజేయడంలో హితోదికంగా తోడ్పడ్డాయన్నారు. దేశంలోని మహిళల హక్కులను కాపాడేందుకు, వారి విద్యకు భరోసా కల్పించేందుకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ఈ ఉద్యమాన్ని కింది స్థాయి నుంచి ఉధృతం చేసిన భాగస్వాములందరినీ అభినందిస్తున్నానన్నారు. మన కుమార్తెల హక్కులను పరిరక్షించడాన్ని కొనసాగిద్దాం, వారి విద్యను నిర్ధారిద్దాం.

## జన్మతః పౌరసత్వం రద్దు వ్యవహారం
### ఉమ్మడిగా కోర్టుల్లో సవాల్ చేసిన 22 రాష్ట్రాలు



**వాషింగ్టన్,జనవరి22:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన మొదటిరోజే పలు కీలక ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఇందులో పౌరస త్వంపై చేసిన ఉత్తర్వులను పలు రాష్ట్రాలు వ్యతిరే కిస్తున్నాయి. ట్రంప్ చెప్పినట్టుగానే వల సలను కట్టడి చేసే దిశగా కఠినంగా వ్యవహరిస్తున్నారు. అందులో జన్మతః వచ్చే పౌరసత్వం రద్దు కూడా ఒకటి. దీనిపై డెమోక్రటిక్ పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. వారి పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు ఈ నిర్ణయాన్ని న్యాయ స్థానాల్లో సవాల్ చేశాయి. 22 రాష్ట్రాలు కలిసి రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖలు చేశాయి. అధ్యక్షుడి నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ వెల్లడించారు. ఈ ఉత్తర్వులు అమల్లోకి రాకుండా వెంటనే నిలిపివేయాలని తమ వ్యాజ్యంలో కోర్టును కోరారు. సరైన పత్రాల్లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారు దాదాపు 1.40 కోట్లమంది ఉంటారని అంచనా. వీరిలో భారతీయుల సంఖ్య సుమారు 7.25 లక్షలు. మెక్సికో, సాల్వెడార్ ప్రజల తర్వాత ఎక్కువగా ఉన్నది మన వారే. ఎన్నికల ప్రచారం నుంచి ఇలాంటివారి విషయంలో పదేపదే తన వైఖరిని ట్రంప్ వెల్లడించారు. బాధ్యతలు చేపట్టాక స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. ఆ దేశ రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమిస్తుంది. దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు.

## రేషన్‌కార్డుదారులకు మరో శుభవార్త
### త్వరలో రేషన్‌షాపుల్లోనే కొడిగుడ్ల పంపిణీ



**హైదరాబాద్,జనవరి22:** తెలంగాణలోని రేషన్ కార్డు దారులకు మరో కొత్త శుభవార్త వినిపించనుంది. కోడిగుడ్డులోని పోషక విలు వలను దృష్టిలో ఉంచుకొని రేషన్ షాపుల్లో గుడ్లు కూడా పంపిణీ చేయాలని నేషనల్ ఎగ్ చికెన్ ప్రమోషన్ కౌన్సిల్ (ఎన్‌ఈసీపీసీ) తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. సాధార ణంగా రేషన్ షాపుల్లో పప్పులు, బియ్యం, నూనెలు వంటి నిత్యవసర వస్తువులు పం పిణీ చేస్తుంటారు.

## తెలంగాణలో కొనసాగుతున్న పెట్టుబడుల వేట
### రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు

ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా
తెలంగాణ వృద్ధిలో ఈ డేటా సెంటర్ మరో
**మైలురాయి : ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్,జనవరి22:** తెలంగాణ ప్రభుత్వం దావోస్‌లో పెట్టుబడుల వేట కొనసాగిస్తోంది. ఇదివరకే యూనిలీవర్, హెచ్‌సీఎల్ లాంటి దిగ్గజ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. తాజాగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కంట్రోల్ ఎస్ ముందుక ొచ్చింది. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవో యూపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు చేశారు. తెలంగాణలో అత్యాధునిక డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు తెలంగాణ బృందంతో భేటీ అనంతరం సంతకం చేసింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ ప్రభుత ్వంతో ఈ ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఈ కంపెనీ రూ. 10,000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముం దుకొచ్చింది. ఓవరాల్ గా 400 మెగా వాట్ల సా మర్థ్యంతో ఈ డేటా సెంటర్ రూపొందనుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని తెలంగాణ ప్రతినిధులు అంచనా వేశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కంట్రోల్ ఎస్ వారు నెలకొల్పనున్న ఈ డేటా సెంటర్ మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.

## రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకే రక్షణ లేదు
### ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్,జనవరి22:**రాష్ట్రంలో ప్రజా ప్రతి నిధులకు కూడా రక్షణ లేకుండాపోతుందని, కాంగ్రెస్ గూండాలు హద్దులు దాటుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో దివ్యాంగుడైన ఒక మాజీ ఎమ్మెల్యేకే రక్షణ లేదని.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి దుండ గులు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా విమర్శలు చేశారు. బీఆర్‌ఎస్‌కు భయపడి నల్గొండ రైతు మహాధర్నాకు అనుమతి ఇవ్వలేదని.. ఫ్లెక్సీలు చింపి, ఏకంగా ఓ ప్రభుత్వ ఆఫీసులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గూండాలు దివ్యాం గుడైన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని బూతులు తిడుతూ పోలీసుల ముందే దాడికి పాల్పడ్డారని మండిపడ్డారు. దాడి చేసింది మంత్రి గూండాలు అయితే.. పోలీసులు భూపాల్ రెడ్డిని అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఫైర్ అయ్యారు. ప్రశ్నించిన తమ నేతను అరెస్ట్ చేసి.. దాడి చేసిన వారిమీద ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇదీ కాంగ్రెస్ అరాచక పాలన తీరని మండిపడ్డారు. తమ నాయకుడు కంచర్ల భూపాల్ రెడ్డి మీద జరిగిన పాశవిక దాడిని ఖండిస్తున్నానన్నారు. బాధ్యులపై కేసులు నమోదు చేయాలని రాష్ట్ర డీజీపీని కోరుతు న్నానని కేటీఆర్ ఎక్స్‌లో పేర్కొన్నారు ఇదిలా ఉండగా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ తలసాని శ్రీనివాసరావు ఇంట్లో సమావేశమ య్యారు. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు.

## దావోస్‌లో ఒకే వేదికపై ముగ్గురు సిఎంలు




**దావోస్,జనవరి22 :** దావోస్‌లో జరిగిన కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహారాష్ట్ర ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడణవీస్ పాల్గొన్నారు. దేశం ఒక యూనిట్‌గా పెట్టుబడులు రాబట్టే లా కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 3 రాష్ట్రాల ముఖ్యమంత్రులు.. కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో పాల్గొన్నారు.

## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు
### కొన్ని చిత్రాలను విడుదల చేసిన నాసా



**లక్నో,జనవరి22 :**ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. 45 రోజులపాటు సాగే ఈ మహాకుంభ మేళాలో భాగంగా త్రివేణీ సంగ మంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తుల కోసం యూపీ సర్కార్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భక్తుల కోసం ప్రత్యేక టెంట్లు వంటి నిర్మాణాలు చేపట్టింది. దీంతో మహాకుంభ్ మొత్తం ఓ పెద్ద నగరాన్ని తలపిస్తోంది. ఇందుకు సంబంధించి కొన్ని చిత్రాలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ తాజాగా విడుదల చేసింది. స్పేస్ సెంటర్ నుంచి కుంభమేళా ఏరియాను ఉపగ్రహాలు తీసిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. మహాకుంభ మేళాకు సంబంధించిన ఏర్పాట్లు చేయకముందు, చేసిన తర్వాత తీసిన ఫొటోలను షేర్ చేసింది ఇస్రో. ఆ ఫొటోల్లో గతేడాది ఏప్రిల్‌లో మహాకుంభ్ ప్రాంతం మొత్తం నిర్మానుష్యంగా కనిపించింది. ఇక డిసెంబర్ 22 నాటికి నిర్మాణాలు వెలిశాయి.

## తెలుగు రాష్ట్రాలకు పలువురు న్యాయమూర్తులు
### తెలంగాణకు నలుగురు..ఎపికి ఇద్దరు కేటాయింపు




**న్యూఢిల్లీ,జనవరి22 :** తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. అందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులను బుధవారం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. అందులోభాగంగా తెలంగాణ హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులు జస్టిస్ రేణుక ఎర్రా, జస్టిస్ నర్సింగరావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి ఎడ, జస్టిస్ మధుసూధనరావు బొబ్బిలి రామయ్యలను నియమించింది. అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులు.. జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావులను నియమించింది. తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తులను ఎంపిక చేసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన నాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా .

# అర్హులందరికీ రేషన్ కార్డు..ఇందిరమ్మ ఇల్లు
## కరీంనగర్ జిల్లాలో మంత్రుల హామీ

**కరీంనగర్,జనవరి22:** అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. పేదలందరికీ కార్డులు ఇస్తామని, ప్రతిపక్షాలు ఆరోపించినట్లు ఎవ్వరూ భయపడొద్దని మంత్రి చెప్పారు. వివిధ గ్రామసభల్లో మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్‌లు పాల్గొని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎవ్వరూ ఆందోళన చెందవద్దన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు గ్రామసభలో ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తులు అన్నీ పరిశీలిస్తున్నామని చెప్పారు.



ఈరోజు దరఖాస్తు ఇచ్చినా రేషన్ కార్డు ఇస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. కాగా, తెలంగాణ వ్యాప్తంగా జనవరి 21 నుంచి గ్రామసభలు ప్రారంభమయ్యాయి. గ్రామసభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈనెల 24 వరకూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో పెద్దఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. కాగా, ఈనెల 26న నుంచి అర్హులకు రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేయనుంది.

# నిష్పక్షపాతంగా ప్రభుత్వ పలాలు పేదలకు అందే విధంగా చూడాలి మాచర్ల



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి పేదవాడికి అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ మాజీ డైరెక్టర్ మాచర్ల భద్రయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తమ కార్యకర్తలకు సంక్షేమ ఫలాలు అంటూ ఆరోపణలు చేస్తున్నారని అలాకాకుండా నిష్పక్షపాతంతో నిజమైన లబ్ధిదారులకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందే విధంగా చూడాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి తప్పుడు సంకేతాల వల్ల ప్రజలలో పార్టీ చులకన అవుతుందని ప్రజలలో నమ్మకం కూడా పోతుందని అభిప్రాయాన్ని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి నిలబెట్టుకుని అన్ని సంక్షేమ ఫలా లు అమలయ్యే విధంగా చూడాలన్నారు. పార్టీలను పక్కనపెట్టి ఎన్నికల ముందే పార్టీలుగా భావించి రాష్ట్ర ప్రజలు అభివృద్ధి దిశగా ప్రభుత్వం తమ ఆలోచనలను తీసుకోవాలని సూచించారు ప్రజల మన్ననలు పొందిన ఏ ప్రభుత్వమైనా ఎక్కువకాలం పనిచేస్తుందని గుర్తుంచుకోవాలని అభిప్రాయపడ్డారు

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 22** నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి గారికి కంటి ఆపరేషన్ జరిగినందున మరియు అదే గ్రామానికి చెందిన చాకలి మొగులయ్య కుమారుడికి రోడ్డు ప్రమాదం జరిగినందున వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ, మాజీ సర్పంచ్ పండరి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, పిఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పిరయ్య, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రప్ప, హనుమాన్లు, వెంకయ్య, పేతురు తదితరులు ఉన్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్నా డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ 22** నారాయణఖేడ్ మండలం చాప్టా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేరికర్ నందీష్ గారి తండ్రి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారినీ వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి పరామర్శించి అంత్యక్రియలకు హాజరైన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వారితో పాటు నారాయణరెడ్డి బస్వారాజ్ మాజీ సర్పంచ్. పండర్ రెడ్డి మాజీ ఎంపిటిసి. పట్లోల నారాయణ్ రెడ్డి . శ్రీనివాస్ రెడ్డి ఎం ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు. బి రాజు . అల్లా బకాష్.గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# బోర్ పట్ల గ్రామంలో హెల్త్ క్యాంపు..



**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర జనవరి 22:** గత రెండు మూడు రోజులుగా వాంతులు, విరోచనాలు జ్వరాలతో తీవ్ర ఇబ్బంది పడుతు న్నట్లు ప్రాథమిక సమాచారం ద్వా రా దౌల్తాబాద్ ప్రభుత్వ ప్రాథమిక కేంద్రం హెల్త్ క్యాంపు నిర్వహిం చారు. హత్నూర మండలం బోర పట్ల గ్రామంలో గత నాలుగు రోజు ల నుండి ఎస్సీ కాలనీ వార్డులలో స్థానిక ప్రజలు వాంతులు, విరేచనాల, జ్వరం తో ఇబ్బంది పడుకున్నారని తెలుసుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రమైన డాక్టర్ హిమబిందు బుధవారం గ్రామపంచాయతీ పరిధిలో వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక ప్రజలకు బిపి, షుగర్ , మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేసి అవసరమైన మెడిసిన్ మందులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మంగమ్మ, ఏఎన్ఎం మీనా, అసిస్టెంట్ ప్రభాకర్, ఆశ వర్కర్లు ప్రసన్న ,రాణి, ప్రశాంతి ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లాలో నిరంతరంగా పోలీస్ టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు

**జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి**





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 తెలుగు వెలుగు** :అక్రమ రవాణాల పైన జిల్లాలో నిరంతరంగా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ తెలిపినారు. జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు జిల్లాలోని యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో దాడులు చేసి 4 ఇసుక ట్రాక్టర్ లు మరియూ ఒక కలప ట్రాక్టర్ ను పట్టుకొని సిజ్ చేయడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు. ఇట్టి వివరాలు టాస్క్ ఫోర్స్ బృందం యాలాల్ పీస్ పరిధిలోని రస్నాం గ్రామ శివార్లలో అనుమతి లేకుండా కలప రవాణా చేస్తున్నా ట్రాక్టర్‌ని మరియు విశ్వనాథ్ పూర్ గ్రామ శివారులో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నా 4 ఇసుక ట్రాక్టర్ లను కూడా పట్టుకొని సిజ్ చేసి యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు నమోదు చేయడం జరిగింది.
జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగిన, అక్రమ రవాణాలు జరిగిన వెంటనే టాస్క్ ఫోర్స్ అధికారులకు సంప్రదించాలని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

# సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయి

## ఎంపీడీవో వినయ్ కుమార్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 21 తెలుగు వెలుగు** : సంక్షేమ పథకాలు అరులైన ప్రతి ఒక్కరికి అందుతాయి ఎంపీడీవో వినయ్ కుమార్ అన్నారు. మంగళవారం వికారాబాద్ మండలం సిద్దులూర్ గ్రామపంచాయతీ ఆవరణము వద్ద గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. వినయ్ కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ముసాయిదా జాబితా ఆమోదం పైన చర్చ దరఖాస్తుల స్వీకరణ, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన లో మన గ్రామంలో నివసిస్తున్న అర్హులైన అందరూ లబ్ధిదారులకు ఈ పథకాల కింద సహాయం అందించాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశం కాబట్టి ప్రతి ఒక్కరూ కొత్తగా రేషన్ కార్డు కావాల్సిన వాళ్ళు, రేషన్ కార్డు ఉండి దానిలో కొత్తగా కుటుంబ సభ్యులను కలపవలసిన వాళ్ళు దరఖాస్తులను గ్రామ సభల ద్వారా ఆమోదించుకునే అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. ఇంకెవరైనా గ్రామసభకు హాజరు కాలేని వారు మండల కేంద్రంలో ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తులు ఇవ్వవచ్చు వీటిని కూడా పరిశీలన చేయబడును, పరిశీలన పూర్తి అయిన తర్వాత అందరికీ రేషన్ కార్డులు వొస్తాయి. ఇందిరమ్మ ఇండ్లు కూడా ఇండ్లు లేని వారు ఇల్లు కట్టుకున్నందుకు స్థలం ఉన్న వారిది ఒక జాబితా గా, స్థలం లేనివారిది రెండవ జాబితా గా ఈ గ్రామ సభలో మొత్తం 750 అప్లికేషన్స్ ఇండ్లకు అప్లికేషన్ పెట్టుకోవడం జరిగింది.మీ ముందు ఉంచుతున్నాను. మీ ముందు ఉంచిన వివరములు సరిచూసుకోవాల్సిందిగా కోరుచున్నాము అభ్యంతరం ఏమైనా ఉంటే తెలియజేయగలరు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేయని వారు చేసిన కూడా ఈ జాబితాలో పేరు లేని వారు గ్రామసభలో దరఖాస్తు పెట్టుకోగలరు. తర్వాత అందరికీ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుంది. గ్రామంలో ఉచిత కరెంటు బిల్లు 430 కి 418 మందికి ఉచిత కరెంటు బిల్లు వస్తుంది. రైతు రుణమాఫీ 238 వారికి రుణమాఫీ అయింది ఇంచుమించు ఒక్క కోటి 83లక్షల ఏనామీది వేయిల ఏడువందాల అరువై ఐదు రూపాయలు రుణమాఫీ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ, ప్రసన్న కుమార్, ఏ ఈ ఓ కావ్య, ఆర్ ఐ సంజయ్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సయ్యద్ సాజిద్, ఏ ఈ హౌసింగ్ మహమ్మద్ సిరాజుద్దీన్, డి ఎల్ పి ఓ సంధ్యారాణి, ఏ ఈ పి ఓ శ్రీను, ఏఎన్ఎం శంకరమ్మ, తదితరులు ఆఫీసర్లు, గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు మహిళా సంఘాలు యువజన సంఘాలు, గ్రామస్తులందరూ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో 54 వేల సార్లు రామ శివ లిఖిత జ్ఞాన యజ్ఞం




**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో**
అనపర్తి,జనవరి 22: శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం శ్రీ శారదా పీఠం శృంగేరి( కర్ణాటక) వారు నిర్వహించే యజ్ఞంలో నేను సైతం అనే భగవత్ ఆర్తితో కుతుకులూరు కు చెందిన శివాలయం చైర్మన్ తాడి సత్తిరెడ్డి చాముండేశ్వరి దంపతులు,అనపర్తి సనాతన ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి సురేష్ శర్మ నేతృత్వంలో ఈ నామ లిఖిత యజ్ఞానికి శ్రీకారం చుట్టి 2500 మంది సభ్యుల స్వహస్తాలతో 54 వేల సార్లు భక్తిశ్రద్ధలతో రామ నామం, శివనామం రాయించడం జరిగింది.కాగితానికి ఒక వైపున రామా, శివ అని భక్తులచే 54 వేల సార్లు రాసిన పత్రాలకు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలు వెలిగించి స్వామివారిని అలంకరించారు.ఈ పత్రాలను కర్ణాటక పంపించి నట్లు రెడ్డి సతీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి రామ మోహన్ రావు, వి ప్రసాద్, పి రవి, హరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ కి రైతులు రుణపడి ఉంటారు

**బిజెపి కోటపల్లి మండల అధ్యక్షుడు కందూరి శివకుమార్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 తెలుగు వెలుగు** :పసుపు బోర్డుపై ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి రైతులు రుణపడి ఉంటారని బిజెపి కోట్ పల్లి మండల అధ్యక్షుడు కందూరి శివ కుమార్ అన్నారు.బుధవారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో వ్యవసాయ పొలంలో స్థానిక నాయకులు,రైతులతో కలిసి ప్రధాని మోడీ చిత్ర పటానికి పసుపు కొమ్ములు సమర్పించి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు, నాయకులు మాట్లాడుతూ..
రైతుల కోసం పనిచేసే ప్రభుత్వం ఏదైనా ఉంటే అది మోదీ ప్రభుత్వమేనని.. సంక్రాంతి రోజున పసుపు బోర్డు ఏర్పాటుతో మోదీ రైతులకు మేలు చేశారని గుర్తు చేశారు. నిజామాబాద్ ఎంపీలుగా గతంలో చాలా మంది పనిచేసినా అర్వింద్ ఒక్కరే బాండ్ పేపర్ మీద రాసిచ్చిన తన హామీని నెరవేర్చుకున్నారని చెప్పారు. బోర్డు ఏర్పాటు వల్ల రైతులకు మెరుగైన ధర లభిస్తుందని అన్నారు. లక్షలాది మంది పసుపు రైతుల కల నెరవేర్చిన ప్రధాని మోదీకి పాదాభివందనాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రవి, జగన్ రెడ్డి, చంద్రయ్య, నరసింహారెడ్డి, నరేందర్ రెడ్డి, జగదీష్, రవీందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజు, మల్ రెడ్డి, గ్రామస్తులు పెంటా రెడ్డి నరసింహారెడ్డి, శంకర్ రెడ్డి,రమేష్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి నరసింహా స్వామీ గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**శేరిలింగంపల్లి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**
యాదగిరి గుట్ట లక్ష్మి నరసింహ స్వామీ గిరి ప్రదక్షిణలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించా రు.కవిత మాట్లాడుతూ...శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీనీ దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని అలాగే తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ సుసంపన్నంగా సుఖః సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ సునీత మహేందర్ రెడ్డి,మాజీ ఎంఎల్ఏ గాదరి కిషోర్,రాజ్యసభ సభ్యుడు లింగయ్య యాదవ్, శేరిలింగంపల్లి, హాఫీజ్ పేట్ డివిజన్ గౌరవ అధ్యక్షులు వాల హరీష్ రావు,జాగృతి వేణు,ముద్దంగుల మల్లేష్,బాబు,మజీద్ బండ రవి మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విశిష్ట సేవలందిస్తున్న ఆదర్శప్రాయులకు నేడు పురస్కారాలు



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో**
అనపర్తి,జనవరి 22: స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తూ స్వామి వివేకానంద పురస్కారాలకు ఎంపికైన ప్రముఖులను నేడు(గురువారం) ఉదయం 10 గంటలకు అనపర్తి మండలం దుప్పలపూడి ఆర్ వి ఆర్ కన్వెన్షన్ హాల్లో సత్కరించినున్నట్లు రామకృష్ణ మిషన్ సభ్యులు ఎం దుర్గాప్రసాద్ తెలిపారు.బుధవారం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా అందించే జీవన సాఫల్య పురస్కారం-2025 కు ఎంపిక చేసిన ఏపీ శాసనసభ ఉప సభాపతి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, చిలుకూరు శ్రీ బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు సి ఎస్ రంగరాజన్, ఏపీ నీటి పారుదల శాఖ సలహాదారు,బ్యారేజీ నిపుణులు నాగినేని కన్నయ్య నాయుడు పురస్కారంతో సత్కరించనున్నట్లు తెలిపారు. వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు 2025 ను ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, గౌరీ సంప్రదాయకులు రాధా మనోహర్ ప్రభూజికి అందజేయనున్నట్లు దుర్గాప్రసాద్ తెలిపారు. రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా పురస్కార గ్రహీతలకు రూ.25 వేలు నగదు, ప్రశంసా పత్రం, జ్ఞాపికతో సత్కరించడం జరుగుతుందని దుర్గాప్రసాద్ వివరించారు.

# సిల్క్‌రోడ్ డార్క్‌వెబ్ వ్యవస్థాపకుడి నేరాలు

**రాస్ విలియం ఉల్‌బ్రిచ్ట్ క్షమాభిక్ష - ట్రంప్ మరో దుందుడుకు నిర్ణయం**

**వాషింగ్టన్,జనవరి22:** అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన ట్రంప్ వరుసగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేస్తున్నారు. అలాగే పలు కేసుల్లో దోషులను విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో సిల్క్‌రోడ్ డార్క్‌వెబ్ వ్యవస్థాపకుడు రాస్ విలియం ఉల్‌బ్రిచ్ట్ ను క్షమించారు. ఇంటర్నెట్ వేదికగా విస్తృతస్థాయిలో నేర సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశారన్న అభియోగాలపై అమెరికా న్యాయస్థానం రాస్ విలియంకు 2015లో జీవితఖైదు విధించింది. సిల్క్‌రోడ్ ఇ-కామర్స్ వెబ్‌సైట్‌ను ఏర్పాటుచేసి.. మనీలాండరింగ్, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, కంప్యూటర్ హ్యాకింగ్‌కు పాల్పడ్డారని విలియంపై అభియోగాలు నమోదుకాగా.. 2013లో ఎఫ్‌బీఐ ఆ వెబ్‌సైట్‌ను మూసివేసింది. 'అతడొక డ్రగ్ డీలర్. ప్రజల వ్యసనాల నుంచి లబ్ధిపొందాడు. ఆరుగురు ప్రాణాలు పోవడానికి కారకుడయ్యాడు' అని జీవితఖైదు శిక్ష వేసిన సందర్భంగా మాన్‌హటన్ అటార్నీ పేర్కొన్నారు. కాగా.. తాను అధికారంలోకి వస్తే రాస్ విలియంకు క్షమాభిక్ష పెడతానని గత మే నెలలో ట్రంప్ హామీ ఇచ్చారు. అతడు ఇప్పటికే 11 సంవత్సరాల శిక్ష అనుభవించాడని వ్యాఖ్యానించారు. అతడికి విధించిన శిక్ష హాస్యాస్పదమంటూ తాజాగా అభివర్ణించారు. చర్చిలు, పాఠశాలల్లో అక్రమ వలసదారులు ఉంటే అరెస్టు చేయకూడదనే గత నిబంధనను తాజాగా ట్రంప్ (÷సబీపూ) ప్రభుత్వం తొలగించింది. దాంతో ఇకపై పాఠశాలలు, చర్చిలలోనూ అక్రమ వలసదారుల అరెస్టుకు వీలు కలుగుతుంది.

# డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌ల నిర్వీర్యం

**సిబ్బందికి లే ఆఫ్ ఇస్తూ తాజా ఉత్తర్వులు**

**వాషింగ్టన్,జనవరి22:** అగ్రరాజ్యానికి రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో దూకుడు పెంచారు. ఇప్పటికే గత అధ్యక్షుడు జో బైడెన్ ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేస్తూ డజన్ల కొద్దీ కార్యనిర్వాహక ఆదేశాలను జారీ చేశారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫెడరల్ డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బంది అందరికీ లేఆఫ్ లు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు వారందరినీ సెలవులో ఉంచాలని ఆదేశిస్తూ ట్రంప్ కార్యవర్గం ఓ మెమో జారీ చేసింది. అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌లను నిర్వీర్యం చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఈ నేపథ్యంలోనే సిబ్బంది నిర్వహణ కార్యాలయం మెమో విడుదల చేసింది. దాని ప్రకారం.. డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ (డీఈఐ) సిబ్బంది అందరినీ అమెరికా కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం 5 గంటల్లోగా వేతనంతో కూడిన సెలవుపై పంపించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగా తొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. దీంతో పాటు డీఈఐ సంబంధిత శిక్షణ కార్యక్రమాలను తక్షణమే ముగించాలని ఏజెన్సీలకు సూచించారు. ఈ విభాగాలు చేసుకున్న ఒప్పందాలను కూడా రద్దు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే కొన్ని వెబ్ సైట్లను తొలగించారు. వచ్చే శుక్రవారం నాటికి వీరికి లేఆఫ్‌లు ఇచ్చి ఫెడరల్ సిబ్బంది సంఖ్యలో కోత విధించాలని ట్రంప్ సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగాల కోతపై నూతన అధ్యక్షుడి యంత్రాంగం నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. అయితే, తాజా నిర్ణయం ఎంతమందిపై ప్రభావం చూపనుందనేదానిపై ఇంకా స్పష్టత లేదు.

# హెచ్1బీ వీసాల విస్తరణపై భిన్నాభిప్రాయాలు

**వాషింగ్టన్,జనవరి22:** హెచ్1బీ వీసాల విస్తరణపై డొనాల్డ్ ట్రంప్ పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి చట్టబద్ధమైన వలసలకు మద్దతు ఇస్తుంటే ఇతర నేతలు మాత్రం అమెరికా ఫస్ట్ విధానానికి కట్టుబడి ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా దీనిపై అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. తనకు రెండు వైపుల వాదనలూ నచ్చాయన్నారు. అయితే, సమర్థవంతమైన ప్రజలు అమెరికాలోకి రావాలని తాను కోరుకుంటున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు వైట్‌హౌస్‌లో ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. 'ఈ అంశంపై నాకు రెండు వైపుల వాదనలూ నచ్చాయి. సమర్థవంతులైన వ్యక్తులు మన దేశంలోకి రావడాన్ని నేనూ ఇష్టపడతాను. కేవలం ఇంజనీర్ల గురించి మాత్రమే నేను మాట్లడటం లేదు. అన్ని స్థాయిల వ్యక్తులను దృష్టిలో ఉంచుకొని ఈ మాట చెబుతున్నా. దేశ వ్యాపారాలను విస్తరింపచేసేందుకు మాకు సమర్థవంతమైన, నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావాలి. అది హెచ్1బీ వీసాతో సాధ్యమవుతుంది. అందుకే నేను రెండు వాదనలనూ సమర్థిస్తున్నా' అని ట్రంప్ పేర్కొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం, జనవరి 23, 2025



# తులం బంగారం ఎప్పుడిస్తారని ప్రజలు అడుగుతున్నారు : ఎమ్మెల్యే తలసాని



**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం ఎప్పుడిస్తారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. బుధవారం సికింద్రాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో 108 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తులం బంగారం కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు.ఎన్నికల ముందు తులం బంగారం ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది దాటినా తులం బంగారం ఇవ్వడం లేదు. ఇచ్చిన హామీని ఎప్పుడు నిలుపుకుంటారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత విధానాలపై బీఆర్ఎస్ పార్టీ తరఫున నిరంతరం పోరాడుతామన్నారు.

# ప్రజా పాలన సభలు అంతా బోగస్ : ఎమ్మెల్సీ రవీందర్‌రావు




**మహబూబాబాద్ :** ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మరోసారి మోసం చేసింది. ప్రజా పాలన సభలు అంతా బోగస్ అని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మండిపడ్డారు. మహబూబాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పనికి మాలిన సభల కోసం కోట్ల రూపాయల ప్రజా ధనం వృథా అవుతుందన్నారు. 13 నెలలు గడిచినా రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని జరగలేదని ఆరోపించారు. నాటి సీఎం కేసీఆర్ పార్టీలకు అతీతంగా పథకాలను అన్ని వర్గాలకు అందించిన గొప్ప నాయకుడని ప్రశంసించారు.కానీ, నేటి కాంగ్రెస్ పాలకులు పార్టీ ఆధారంగా పథకాలను రూపకల్పన చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి లాంటి మూర?పు ముఖ్యమంత్రిని ప్రజలు వదిలించుకోవడానికి సిద్ధంగా ఉన్నారనన్నారు. ఒక్క పథకాన్ని ఐనా సరిగ్గా అమలు పర్చవా రేవంత్ రెడ్డి అని సూటిగా నిలదీశారు. రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు దరఖాస్తులు ఇవ్వడానికే సమయం సరిపోవడం లేదు. బీఆర్ఎస్ నేతలు ప్రజా సమస్యలపై పోరాడితే అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కూనీ చేస్తున్నదని మండిపడ్డారు.

# ఏపీలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల తేదీలు విడుదల




**అమరావతి :** ఏపీలో గ్రూప్-1 ఉద్యోగాల నియామకం కోసం మెయిన్స్ పరీక్షల తేదీలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. మే 3 నుంచి 9వ తేదీ వరకు ఎగ్జామ్స్ నిర్వహించనుంది. ప్రిలిమ్స్‌లో 4,496 మంది అభ్యర్థులు అర్హత సాధించగా వారిలో 1:50 చొప్పున అభ్యర్థులను మెయిన్స్?కి ఎంపిక చేసింది. 2023 డిసెంబర్?లో అప్పటి వైసీపీ ప్రభుత్వం 89 గ్రూప్?-1 ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చింది. 2024 మార్చి 17న ప్రిలిమ్స్ ఎగ్జామ్స్‌ను నిర్వహించింది. వైసీపీ సర్కార్ ఎన్నికల సమయంలో హడావుడిగా ప్రిలిమ్స్ నిర్వహించడం వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని, మెయిన్స్ పరీక్ష రాసేందుకు తగిన గడువును ఇవ్వాలని కమిషన్‌ను పలువురు అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు .విశాఖపట్నం, విజయవాడ తిరుపతి, అమలాపురంలో మెయిన్స్ పరీక్షల కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ పరీక్షలను డిస్క్రిప్టివ్ టైప్?లో నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ ఇన్‌చార్జి కార్యదర్శి ఐ . నరసింహ మూర్తి తెలిపారు. మెయిన్స్ ప్రశ్నాపత్రాన్ని ట్యాబ్‌లలో పొందుపరచి ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

# 76కి పెరిగిన స్కీ రిసార్ట్ మృతుల సంఖ్య.. కొనసాగుతున్న సహాయక చర్యలు



**టర్కీ :**వాయువ్య టర్కీ ప్రముఖ స్కీ రిసార్ట్ హెూటల్‌లో మంగళవారం ఘోర అగ్ని ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ అగ్నిప్రమాద ఘటనలో మరణించిన వారి సంఖ్య 76కి పెరిగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గాయపడిన దాదాపు 51 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.బోలు ప్రావిన్స్‌లోని కర్తాల్కాయ రిసార్ట్‌లోని 12 అంతస్తుల గ్రాండ్ కర్తాల్ హెూటల్ రెస్టారెంట్‌లో తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రమాదం జరిగిన సమయంలో 234 మంది హెూటల్‌లో ఉన్నారు.

# కర్ణాటకలో ఘోర ప్రమాదం.. ట్రక్ బోల్తాపడి పది మంది దుర్మరణం..




**కర్ణాటక:**కర్ణాటకలో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. యల్లాపుర సమీపంలో ట్రక్కు లోయలో పడిపోయింది. ఈ ఘటనలో పది మంది దుర్మరణం పాలయ్యారు. మరో 15 మంది గాయపడ్డారు. మృతులు, క్షతగాత్రులు సావనూర్ నుంచి యల్లాపుర సంతకు పండ్లను విక్రయించేందుకు వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. ఉత్తర కన్నడ జిల్లాలోని సావనూర్ హుబ్బళి రహదారిపై అటవీ ప్రాంతం మీదుగా ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఉదయం 5.30 గంటల ప్రాంతంలో ట్రక్కు డ్రైవర్ మరొక వాహనానికి దారి ఇచ్చే ప్రయత్నంలో వాహనం అదుపు తప్పి లోయలోకి దూసుకువెళ్లిందని తెలిపారు. ప్రమాదంలో 10 మంది అక్కడికక్కడే మరణించగా.. మరికొందరు గాయపడ్డారు. క్షతగాత్రులను హుబ్బలిలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# యుద్ధ క్షేత్రాలను తలపిస్తున్న గ్రామసభలు.. ఇల్లు రాలేదని అడిగితే కొడుతున్న కాంగ్రెస్ నాయకులు



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గ్రామ సభలు వార్డు సభలు రసాభాసాగా మారుతున్నాయి. ప్రజలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ప్రజలు తరిమి తరిమి కొడుతున్నారు. అనర్హుల ఎంపిక, అధికారుల నిర్లక్ష్య, కాంగ్రెస్ నాయకుల దాడులతో గ్రామ సభలు కాస్తా యుద్ధక్షేత్రాలను తలపిస్తున్నాయి. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ సభలు, వార్డు సభలు రెండో రోజు కూడా గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి. ప్రభుత్వ హామీలపై ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు.

# పెదవులు బాగా పగులుతున్నాయా.. అయితే ఈ చిట్కాలను పాటించండి..!



**హైదరాబాద్ :** సాధారణంగా చాలా మందికి చలికాలంలో పెదవులు పగులుతుంటాయి. అయితే కొందరికి ఈ సమస్య ఎల్లప్పుడూ ఉంటుంది. పెదవులు పగిలి అంద విహీనంగా కనిపిస్తు ంటాయి. దీంతో నలుగురిలోనూ తిరగలేకపో తుంటారు. పెద వులు పగలడం అన్నది సహజంగానే జరిగే ప్రక్రియ అయి నప్ప టికీ కొందరికి ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. పెద వులు మంటగా అనిపిస్తాయి. కొందరికి రక్తం కూడా వస్తుం టుంది. అయితే ఇందుకు ఖరీదైన చికిత్స తీసుకోవాల్సిన పని లేదు. ఎలాంటి మెడిసిన్లను వాడాల్సిన అవసరం లేదు. మన ఇంట్లో ఉండే పలు సహజసిద్ధమైన పదార్థాలను వాడితే చాలు, పెదవులు పగలడం తగ్గుతుంది. పెదవులు అందంగా మారుతాయి. ఇక అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.కొబ్బరినూనె..పగిలిన పెదవులను అందంగా మార్చేందుకు కొబ్బరినూనె ఎంతగానో పనిచేస్తుంది. కొబ్బరి నూనెను రాత్రి పూట పెదవులకు రాయాలి. మరుసటి రోజు ఉదయం గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే పెదవులు పగలడం తగ్గుతుంది. కొబ్బరినూనెలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉంటాయి. ఈ నూనెలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు పగిలిన పెదవులకు మరమ్మత్తులు చేస్తాయి. దీంతో పొడిబారడం కూడా తగ్గుతుంది. పెదవులు అందంగా మారి కాంతివంతంగా ఉంటాయి. అలాగే పగిలిన పెదవుల సమస్య నుంచి బయట పడేందుకు తేనె కూడా అద్భుతంగా పనిచేస్తుంది. తేనెలో సహజసిద్ధమైన హీలింగ్ గుణాలు ఉంటాయి. అందువల్ల పెదవులకు తేమ లభిస్తుంది. చర్మానికి మరమ్మత్తులు చేస్తుంది. తేనెనుపెదవులకు రాసి కొన్ని నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజుకు 3 సార్లు చేస్తుంటే పగిలిన పెదవులు మళ్లీ సాధారణ స్థితికి వస్తాయి. పెదవులుగా తేమగా ఉండి అందంగా కనిపిస్తాయి.కలబంద గుజ్జు..కలబంద గుజ్జును కూడా పగిలిన పెదవులపై రాస్తుండవచ్చు. దీంతో పెదవులకు కావల్సిన తేమ లభిస్తుంది. కలబంద గుజ్జు పెదవులకు తేమను, చల్లదనాన్ని అందిస్తుంది. కలబందలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు పగిలిన పెదవులను తిరిగి సాధారణ స్థితికి తీసుకువస్తాయి. రోజూ పెదవులకు కలబంద గుజ్జును రాస్తుంటే ఫలితం ఉంటుంది. అలాగే పెదవులకు నెయ్యిని కూడా రాయవచ్చు. ఇది చర్మానికి తేమను, కాంతిని అందిస్తుంది. కొద్దిగా నెయ్యి తీసుకుని పెదవులకు రాసి కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజుకు 2 సార్లు చేస్తుండాలి. దీంతో పగిలిన పెదవులు తిరిగి పూర్వ స్థితికి వస్తాయి. పెదవులను సంరక్షించడంలో నెయ్యి అద్భుతంగా పని చేస్తుంది. ఇది చర్మానికి మరమ్మత్తులు చేస్తుంది.కీరదోస..మీ పెదవులు పగిలిపోయి బాగా ఇబ్బంది పెడుతుంటే కీరదోసను కూడా ఉపయోగించవచ్చు. కీరదోస ముక్కలను పెదవులను సున్నితంగా మసాజ్ చేస్తుండాలి. కనీసం 5 నిమిషాల పాటు ఇలా చేయాలి. ఇలా రోజుకు కనీసం 3 సార్లు చేస్తుండాలి. దీంతో పెదవులు పగలడం తగ్గుతుంది. పెదవులకు తేమ లభిస్తుంది. అవి మృదువుగా కాంతివంతంగా మారుతాయి. కీరదోసలో నీటి శాతం ఎక్కువ కనుక పెదవులకు తేమ లభించి అందంగా మారుతాయి. అలాగే గులాబీ పువ్వులను పేస్ట్‌లా చేసి దాన్ని పెదవులకు రాస్తుండాలి. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తుంటే పెదవులు పగలడం తగ్గుతుంది. పెదవులు అందంగా పింక్ రంగులోకి మారుతాయి.కాంతివంతంగా కనిపిసాయి. ఇలా పలు ఇంటి చిట్కాలను పాటిస్తే పెదవులు పగలడాన్ని తగ్గించుకోవచ్చు. పెదవులు అందంగా కూడా కనిపిస్తాయి.

# వేపాకులను అంత తేలిగ్గా తీసుకోకండి.. వీటితో ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయో తెలిస్తే షాకవుతారు..!




**హైదరాబాద్ :** పూర్వకాలం నుంచి మన పెద్దలు కొన్ని విషయాలను చెబుతూ వస్తున్నారు. కానీ మనమే వాటిని సరిగ్గా పాటించడం లేదు. వేప చెట్టు లేని ఊర్లో ఉండకూడదు అని అంటుంటారు. అది అక్షరాలా సత్యం అని చెప్పవచ్చు. ఎందుకంటే వేప చెట్టు మనకు ఆరోగ్య ప్రదాయినిగా పనిచేస్తుంది. ఎన్నో ఆరోగ్య సమస్యలను ఇది నయం చేస్తుంది. వేప చెట్టుకు చెందిన అన్ని భాగాలు కూడా మనకు ఏదో ఒక విధంగా ఉపయోగపడతాయి. కనుకనే మన పెద్దలు అలా చెప్పారు. వేప చెట్టు ఆకులు, బెరడు, కాయలు, పుల్లలు, వేర్లు కూడా మనకు ఎంతగానో మేలు చేస్తాయి. వీటిని ఉపయోగించి పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. ఆయుర్వేద ప్రకారం వేప చెట్టులో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. వేప చెట్టును పలు రకాలుగా ఉపయోగించుకుంటే మనకు వ్యాధులు అన్న మాటే ఉండదు. వేప చెట్టు మనకు ఎలాంటి లాభాలను అందిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.మొటిమల సమస్యకు..ప్రస్తుత తరుణంలో చాలా మంది మొటిమల సమస్యతో బాధపడుతున్నారు. స్త్రీలే కాదు, పురుషులు కూడా ఈ సమస్యతో సతమతం అవుతున్నారు. అయితే వేప ఆకులు మొటిమలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ ఆకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దురద నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. వేపాకులను కొన్ని తీసుకుని నీటిలో మరిగించి ఆ నీటితో ముఖాన్ని మసాజ్ చేసినట్లు కడగాలి. ఒక గంట సేపు అయ్యాక సాధారణ నీటితో కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే మొటిమల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖంపై ఉండే దురద, వాపులు తగ్గుతాయి. ఎరుపు దనం తగ్గుతుంది. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. చర్మం మృదువుగా మారుతుంది.గాయాలు, పుండ్లకు..వేపాకుల నీళ్లను ఉపయోగించడం వల్ల బ్లాక్ హెడ్స్ సమస్య నుంచి కూడా బయట పడవచ్చు. బ్లాక్ హెడ్స్‌ను తగ్గించడంలోనూ వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. అలాగే ముఖంపై ఉండే పిగ్మెంటేషన్ కూడా తగ్గుతుంది. శరీరంలో ఏ చోట అయినా సరే చర్మంపై వేడి కురుపులు వచ్చినా, గాయాలు అయినా వాటిని మానేలా చేయడంలో వేపాకుల పేస్ట్ ఎంతగానో పనిచేస్తుంది. రోజూ దీన్ని రాస్తుంటే ఆయా సమస్యలు త్వరగా తగ్గుతాయి. అలాగే పుండ్లను తగ్గించడంలోనూ వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. వేపాకుల పేస్ట్‌ను రాసి కట్టు కడుతుంటే పుండ్లకు ఇన్‌ఫెక్షన్ అవకుండా ఉంటుంది. అలాగే పుండ్లు త్వరగా మానుతాయి. చర్మంపై ఉండే దద్దుర్లను కూడా వేపాకులు తగ్గిస్తాయి. చర్మం కందిపోయినా, దురదలు వచ్చి దద్దుర్లు ఏర్పడినా వేపాకుల పేస్ట్‌ను రాస్తుంటే ఉపశమనం లభిస్తుంది. ఇలా చర్మ సమస్యలకు వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. శిరోజాల ఆరోగ్యానికి..శరీరంలో ఎక్కడైనా ఇన్‌ఫెక్షన్‌లు ఉన్నా కూడా వేపాకుల పేస్ట్‌ను ఉపయోగించవచ్చు. వేపాకుల పేస్ట్‌ను తరచూ రాస్తుంటే ఎలాంటి ఇన్‌ఫెక్షన్ అయినా తగ్గుతుంది. తలలో ఉండే ఇన్‌ఫెక్షన్ సైతం తగ్గుముఖం పడుతుంది. దీంతో చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టులో ఉండే దురద తగ్గుతుంది. శిరోజాలు కాంతివంతంగా మారుతాయి. ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. తరచూ వేపాకుల పేస్ట్‌ను హెయిర్ ప్యాక్‌లా కూడా వాడుకోవచ్చు. ఇందులో నిమ్మరసం లేదా పెరుగు కలిపితే ఇంకా ప్రభావవంతంగా పనిచేస్తుంది. శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే జుట్టు రాలడాన్ని కూడా వేపాకులు తగ్గిస్తాయి. వేపాకుల పేస్ట్‌లో నిమ్మరసం లేదా కొబ్బరినూనె కలిపి జుట్టుకు పట్టించాలి. కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టు రాలకుండా ఆపవచ్చు. శిరోజాలు పలుచబడడం తగ్గుతుంది. జుట్టు బలహీనంగా ఉంటే ఆ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతుంది.దంతాలు, చిగుళ్లకు..వేపాకులతో ఇంట్లో పొగ వేస్తే దోమలు పారిపోతాయి. వేపాకుల మిశ్రమాన్ని ఇంట్లో స్ప్రే చేస్తున్నా కూడా దోమల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే వేప పుల్లలతో వారంలో కనీసం 2 సార్లు దంతాలను తోముకుంటే దంతాలు, చిగుళ్లు, నోరు ఆరోగ్యంగా ఉంటాయి. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే రోజూ ఉదయం పరగడుపునే వేపాకు చిగుళ్లను తింటుంటే గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా వేపాకులతో ప్రయోజనాలను పొందవచ్చు.

# సైఫ్ అలీఖాన్‌తో లింకున్న 15000 కోట్ల విలువైన ప్రాపర్టీ జప్తునకు ప్రభుత్వం రెడీ !




**భోపాల్:** పటౌడీ ఫ్యామిలీకి చెందిన సుమారు 15000 కోట్ల ప్రాపర్టీ స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. పటౌడీ ఫ్యామిలీ వంశస్థుడైన బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కు ఆ ప్రాపర్టీతో లింకు ఉన్నది. ఇటీవల మధ్యప్రదేశ్ హైకోర్టు ఆ ఆస్తులపై కీలక తీర్పు వెలువరించింది. పటౌడీ ఆస్తులపై 2015లో విధించిన స్టేను ఎత్తివేస్తూ మధ్యప్రదేశ్ కోర్టు తీర్పును ఇచ్చింది. దీంతో 1968 నాటి ఎనిమీ ప్రాపర్టీ యాక్టు ప్రకారం పటౌడీ కుటుంబ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే అవకాశాలు ఉన్నాయి.హీరో సైఫ్ అలీ పూర్వీకులకు చెందిన ఆస్తుల్లో.. ఫ్లాగ్ స్టాఫ్ హౌజ్ ఉన్నది. ఇక్కడే సైఫ్ తన బాల్యాన్ని గడిపాడు. నూర్ ఉస్ సాహెబ్ ప్యాలెస్, దార్ ఉస్ సలామ్, బంగ్లా ఆఫ్ హబిబ్, అహ్మదాబాద్ ప్యాలెస్, ఖోఫిజా ప్రాపర్టీలు కూడా ఉన్నాయి. మధ్యప్రదేశ్ హైకోర్టు జస్టిస్ వివేక్ అగర్వాల్ ఈ కేసులో తీర్పును ఇస్తూ.. ఎనిమీ ప్రాపర్టీ యాక్టు ప్రకారం సంబంధిత వ్యక్తులు 30 రోజుల్లోగా పిటీషన్లు దాఖలు చేసుకోవచ్చు అని తెలిపారు.దేశ విభజన తర్వాత పాకిస్థాన్‌కు వలస వెళ్లిన వారి స్థిర ఆస్తులను కేంద్ర ప్రభుత్వం ఎనిమీ ప్రాపర్టీ యాక్టు ప్రకారం స్వాధీనం చేసుకునే అవకాశం ఉన్నది. అయితే భూపాల్‌కు చెందిన చివరి నవాబు హమీదుల్లా ఖాన్‌కు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన పెద్ద కుమార్తె అబిదా సుల్తాన్ 1950లో పాకిస్థాన్‌కు వెళ్లిపోయింది. రెండవ కుమార్తె సాజిదా సుల్తాన్ ఇండియాలోనే ఉండిపోయింది. నవాబ్ ఇఫ్తికర్ అలీఖాన్ పటౌడీని ఆమె పెళ్లి చేసుకున్నది. దీంతో పటౌడీ ఆస్తులకు ఆమె చట్టపరమైన వారసురాలయ్యారు.సాజిదా సుల్తాన్ మనువడే సైఫ్ అలీ కాన్. అయితే పటౌడీ ప్రాపర్టీల్లో కొంత షేర్ ఇప్పుడు సైఫ్‌కు వస్తుంది. అయితే అబితా సుల్తాన్ వలస వెళ్లడం వల్ల.. ఆ ప్రాపర్టీని ఎనిమీ ప్రాపర్టీగా భావిస్తూ.. దాన్ని ప్రభుత్వం జప్తు చేసే అవకాశాలు ఉన్నాయి. 2019లో సాజిదా సుల్తాన్‌ను చట్టపరమైన వారసురాలిగా గుర్తించినా.. తాజా తీర్పుతో ఫ్యామిలీ ప్రాపర్టీ వివాదం మళ్లీ మొదటికి వచ్చినట్లు అయ్యింది. ంవత్సరాలకు చెందిన ప్రాపర్టీ ఓనర్‌షిప్ రికార్డులను పరిశీలించనున్నారు. ఆ భూములపై ఉంటున్నవారిని కిరాయిదారులుగా ట్రీట్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల పటౌడీ ప్రాపర్టీల్లో ఉంటున్న సుమారు లక్షన్నర నివాసితులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం ఆ భూముల్ని లాక్కునే ఛాన్సు ఉన్నట్లు అనుమానిస్తున్నారు.

# ఆకాశంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతం.. ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు




**హైదరాబాద్ :** ఆకాశంలో ఓ అద్భుతమైన ఖగోళ దృశ్యం ఆవిష్కృతమైంది సౌర వ్యవస్థలోని ఆరు గ్రహాలు అంగారక, బృహస్పతి, యూరేనస్, నెప్ట్యూన్, శుక్రుడు, శని గ్రహాలు ఒకే సరళరేఖపైకి వచ్చాయి. ఇది ఓ అందమైన ప్లానెట్ పరేడ్‌గా కన్పించింది. ఈ ప్లానెట్ పరేడ్‌లో ఒకే వరుసలోకి వచ్చిన శని, బృహస్పతి, అంగారక, శుక్రుడు గ్రహాలు ఎలాంటి ప్రత్యేక పరికరాలను ఉపయోగించకుండానే మన కళ్లతో స్పష్టంగా కనిపించాయి. అయితే నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసేందుకు మాత్రం టెలిస్కోప్ ద్వారానే సాధ్యమైంది. ఇది జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే జరిగే అద్భుతం అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనిని 'పరేడ్ ఆఫ్ ప్లానెట్స్', 'గ్రహాల కవాతు'గా పిలుస్తున్నారు.

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం



# రఘురామ కేసులో కీలక పరిణామం.. తులసిబాబు ప్రమేయం లేదా?

హైదరాబాద్ : దీంతో రఘురామ గుండెపై కూర్చొని పిడిగుద్దులు గుద్దిన వారు ఎవరనే అనుమానం మళ్లీ మొదలైంది.డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కేసులో కీలక ట్విస్టు చేటుచేసుకుంది. రఘురామను కస్టోడియల్ టార్చర్ సమయంలో తాను లేనంటూ నిందితుడు, టీడీపీ నేత కామేపల్లి తులసిబాబు వాదిస్తున్నారు. దీంతో రఘురామ గుండెపై కూర్చొని పిడిగుద్దులు గుద్దిన వారు ఎవరనే అనుమానం మళ్లీ మొదలైంది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నిందితుడు తులసిబాబు తన ఎత్తు, బరువు ఆధారంగా అపోహ పడుతున్నారని, రఘురామ ఆరోపణల్లో నిజం లేదని కోర్టుకు నివేదించారు.డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఎంపీగా ఉన్నప్పుడు ఆయనపై రాజద్రోహం కేసు నమోదైన విషయం తెలిసిందే. ఆ సమయంలో రఘురామను కస్టోడియల్ టార్చర్ పెట్టారని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తునకు ఆదేశించింది. ఒంగోలు ఎస్పీ దామోదర్ విచారణాధికారిగా వ్యవహరిస్తున్న ఈ కేసులో



అప్పటి సీఐడీ ఏఎస్పీ విజయపాల్ ను ప్రధాన నిందితుడిగా ఆరోపిస్తూ అరెస్టు చేశారు. ఇక రఘురామ రాజు కస్టడీలో ఉండగా, ముగ్గురు వ్యక్తులు ముసుగులు ధరించి వచ్చి దాడి చేశారని ఫిర్యాదు చేశారు. ఇలా ముసుగు ధరించిన వారిలో ఒకరు అప్పటి సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ ప్రధాన అనుచరుడు కామేపల్లి తులసిబాబుగా రఘురామ ఆరోపించారు. దీనిపై దర్యాప్తు చేసిన విచారణాధికారి దామోదర్ జనవరి 8న నిందితుడు తులసిబాబును విచారించి అరెస్టు చేశారు.అప్పటి నుంచి గుంటూరులోని జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న తులసిబాబు కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. రఘురామపై దాడి చేసినట్లు తనను అనుమానిస్తూ అరెస్టు చేశారని, వాస్తవానికి తనకు ఈ కేసుకు సంబంధం లేదని తన లాయర్ల ద్వారా కోర్టుకు తెలిపారు. తన ఎత్తు, బరువును దృష్టిలో పెట్టుకుని అపోహ పడుతున్నారని కోర్టుకు నివేదించారు. రఘురామ కేసుతో తమ క్లైయింటుకు సంబంధం లేదని తులసిబాబు న్యాయవాదులు వాదించారు.తులసిబాబు వాదన ప్రకారం కోర్టు విచారించి తగిన నిర్ణయం తీసుకోనుంది. ఈ కేసులో తులసిబాబుకు వ్యతిరేకంగా పోలీసులు సమర్పించే ఆధారాలే కీలకంగా మారనున్నాయి. తులసిబాబు వాదనతో ఏకీభవించి కోర్టు బెయిల్ ఇస్తే.. కేసు కీలక మలుపు తిరిగే అవకాశం ఉందంటున్నారు. తులసిబాబుకు బెయిల్ లభిస్తే రఘురామపై దాడి చేసిన ముసుగు వ్యక్తులు ఎవరన్న కోణంలో పోలీసులు మళ్లీ విచారించాల్సి ఉంటుందని అంటున్నారు.

# టాప్ 10 ఇండియన్ గ్లోబల్ లీడర్లు వీరే.. మొదటి స్థానంలో తెలుగోడు



అమెరికా:భారత సంతతికి చెందిన జాబితాలో మైక్రోసాఫ్ట్ ఛైర్మన్ సీఈవో సత్య నాదెళ్ల అగ్రస్థానంలో నిలిచారు.తెలుగోడి సత్తా ప్రపంచానికి తెలిసే జాబితా ఒకటి విడుదలైంది. భారతదేశం వెలువల రాణిస్తున్న భారత సంతతికి చెందిన జాబితాలో మైక్రోసాఫ్ట్ ఛైర్మన్ సీఈవో సత్య నాదెళ్ల అగ్రస్థానంలో నిలిచారు. తర్వాతి స్థానంలో సుందర్ పిచాయ్.. నీల్ మోహన్ తదితరులు ఉన్నారు. తొలిసారి హెచ్ఎస్ బీసీ హురున్ గ్లోబల్ ఇండియన్స్ లిస్ట్ 2024 జాబితాను విడుదల చేసింది.ఇందులో ప్రపంచంలో భారతీయ మూలాలు ఉన్న వ్యక్తుల ఆధ్వర్యంలో నడుస్తున్న టాప్ 200 కంపెనీల జాబితాను హురున్ ప్రకటించింది. కనీసం రూ.8600 కోట్ల మార్కెట్ విలువ ఉన్న కంపెనీలను పరిగణలోకి తీసుకుంది. ఈ కంపెనీల మార్కెట్ విలువ కలిపితే 10 లక్షల కోట్ల డాలర్లకు దరిదాపుల్లో నిలిచింది. ఈ 200 సంస్థలకు 226 మంది సీఈవోలు. .ఎం డీలు.. వ్యవస్థాపకులున్నారు. వీరంతా భారత్ వెలుపల ఉన్న భారతీయ సంతతి వ్యక్తులే. టాప్ 10లో నిలిచిన ప్రముఖుల్ని చూస్తే..పేరు – సంస్థసత్య నాదెళ్ల : మైక్రోసాఫ్ట్సుందర్ పిచాయ్ : ఆల్ఫాబెట్నీల్ మోహన్ : యూట్యూబ్థామస్ కురియన్ : గూగుల్ క్లౌడ్శంతను నారాయణ్ : అడోబ్సంజీవ్ లాంబా : లిండేవసంత నరసింహన్ : నొవార్టిస్అరవింద్ క్రిష్ణ : ఐబీఎమ్విమల్ కపూర్ : హనీవెల్కెవిన్ లోబో : స్ట్రైకర్టాప్ 10లో తెలుగు ప్రాంతాలకు చెందిన వారు మొత్తం ముగ్గురు ఉండగా.. వారిలో సత్య నాదెళ్ల.. అరవింద్ క్రిష్ణ ఏపీకి చెందిన వారు కాగా.. శంతను నారాయణ్ తెలంగాణకు చెందిన వారిగా పేర్కొన్నారు. మొత్తం200 మందిలో ఐటీ రంగానికి చెందిన వారు 87 మంది ఉంటే.. ఆర్థిక సేవలకు చెందిన రంగాలకు 24 మంది.. ఆరోగ్య సంరక్షణ రంగంలో 21 మంది ఉన్నారు. ఈ 200 మందిలో 79 శాతం (172 మంది) ఉండగా.. బ్రిటన్ లో 5 శాతం (11 మంది).. యూఏఈలో 4 శాతం (9 మంది) ఉన్నారు. ఈ 200 మందిలో అత్యధికంగా కాలిఫోర్నియాలో ఉంటున్నారు. 92 మంది కాలిఫోర్నియాలో ఉండగా.. న్యూయార్క్ లో 17 మంది ఉన్నారు. మాసాచుసెట్స్ 9 మంది.. టెక్సాస్ లో 9 మంది.. వాష్టింగ్టన్ లో ఆరుగురు ఉన్నట్లుగా నివేదిక వెల్లడించింది.ఈ నివేదికలో పేర్కొన్న ముఖ్యాంశాల్ని చూస్తే..– అత్యంత ప్రభావవంత మహిళగా ఛానల్ గ్లోబల్ సీఈవో లీనా నాయర్ నిలిచారు.– జాబితాలో ఉన్న 101 మంది ప్రవాసులు హురున్ గ్లోబల్ ఇండియన్స్ రిచ్ లిస్టులో ఉన్నారు. అందులో మిత్తల్ ఫ్యామిలీ మెంటర్లు రూ.1.84 లక్షల కోట్ల సంపదతో తొలి స్థానంలో ఉన్నారు. గోపీచంద్ హిందుజా కుటుంబీకులు రూ.1.78 లక్షల కోట్లతో తర్వాతి నిలిచారు. రూ.31,100 కోట్ల సంపదతో అరబిందో ఫార్మా సహ వ్యవస్థాపకుడు పీవీ రామ్ ప్రసాద్ రెడ్డి తొమ్మిదో స్థానంలో ఉన్నారు.– అత్యంత పిన్న వయస్కుడిగా కమ్యూర్ సహ వ్యవస్థాపకుడు కం సీఈవో తనయ్ టాండన్ (27 ఏళ్లు) నిలిచారు.– జాబితాలో మొత్తం వాల్యూలో అగ్రగామి 10 మంది నిర్వహిస్తున్న కంపెనీలవాటానే 73 శాతంగా ఉంది. జాబితాలోని వారిలో 57 శాతం మంది తొలితరం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలే. మిగిలిన వారు వృత్తి నిపుణులు.. వారసులు. ఈ జాబితాలో 12 మంది మహిళలు ఉన్నారు.

– మొత్తం జాబితాలో 62 శాతం మంది భారత్ లో అండర్ గ్రాడ్యుయేషన్ చదివిన వారే. 77 శాతం మంది అమెరికాలో పీజీ చేశారు. అండర్ గ్రాడ్యుయేషన్ లో ఐఐటీ మద్రాస్ నుంచి 14 మంది ఉన్నారు. పీజీ విషయంలో మంది ఉన్నారు.

# కిడ్నీ రాకెట్ గుట్టురట్టు.. ఆసుపత్రిని సీజ్ చేసిన అధికారులు

హైదరాబాద్ : గుట్టుగా కిడ్నీ రాకెట్ వ్యవహారాన్ని నిర్వహిస్తున్న ఒక ఆసుపత్రిని అధికారులు సీజ్ చేశారు.గుట్టుగా కిడ్నీ రాకెట్ వ్యవహారాన్ని నిర్వహిస్తున్న ఒక ఆసుపత్రిని అధికారులు సీజ్ చేశారు. ఈ వ్యవహారంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ తోపాటు కొందరు ఉద్యోగులను మొదట పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత మరిన్ని ఆధారాలతో ఆసుపత్రిని సీజ్ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాదు నగర పరిధిలోని అల్కానంద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి చేస్తా చికిత్సలు నిర్వహిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదులు వచ్చాయి.కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించాలంటే తప్పనిసరిగా అనుమతి ఉండాలి. ఆరోగ్యశాఖ అనుమతులు లేకుండా ఈ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు చేస్తుండడం పట్ల పలువురు పోలీసులు కూడా ఫిర్యాదులు చేశారు. ఫిర్యాదులు నేపథ్యంలో రాచకొండ పోలీసులు, ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీల్లో విస్తు గొలుపే నిజాలు వెలుగు చూశాయి. ఇతర రాష్ట్రాల నుంచి కిడ్నీ దాతలను రప్పించడంతోపాటు రాష్ట్రంలోని వైద్యులను కూడా పిలిపించి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలను చేయిస్తున్నట్లు గుర్తించారు. ఇందుకోసం లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.ఈ అడ్డగోలు వ్యవహారాల ద్వారా



కోట్లాది రూపాయలను ఆసుపత్రి యాజమాన్యం గడించినట్లు అధికారులు గుర్తించారు. ఈ కిడ్నీ రాకెట్ వ్యవహారంలో కర్ణాటకకు చెందిన ఇద్దరు వ్యక్తులకు కిడ్నీ మార్పిడి చేసినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో తేలింది. తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళలు దానం చేసిన కిడ్నీలను కర్ణాటకకు చెందిన ఇద్దరు రోగులకు అమర్చినట్లు పోలీసులతోపాటు ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించారు. పోలీసులు కిడ్నీ దాతలు, రోగులను అంబులెన్స్ లో సికింద్రాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేవలం ఆరు నెలల క్రితమే ఆసుపత్రిని ప్రారంభించారు. ఇద్దరు వైద్యులతో మైనర్ సర్జరీలు చేసేందుకు ఈ ఆసుపత్రికి అనుమతి ఉంది. ఆసుపత్రి నిర్వహణకు తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా కిడ్నీ మార్పిడి వంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తుండడంతో పోలీసులు ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించి గుట్టు రట్టు చేశారు. ఈ ఆస్పత్రిపై దాడులు నిర్వహించిన అధికారులు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సరూర్ నగర్) కృష్ణయ్య, రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి వెంకటేశ్వరరావుతోపాటు ఇతర అధికారులు ఉన్నారు. ఈ వ్యవహారంలో ఆస్పత్రి ఎండి సుమంత్ చారి, మరి కొంతమంది సిబ్బందిని పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫిర్యాదు మేరకు సరూర్నగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ ఆసుపత్రికి అందించిన అనుమతులు వివరాలను వెల్లడించారు. తొమ్మిది పడకలతో సాధారణ వైద్యశాల అందించేందుకు మాత్రమే అనుమతి ఉందని, కానీ కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారన్న ఫిర్యాదులతో ఈ దాడులు నిర్వహించి అసలు విషయాన్ని గుర్తించామన్నారు. ఈ వ్యవహారంపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో తనిఖీలు కోసం ఏర్పాటు చేసిన టాస్కోర్స్ సమర్ధవంతంగా పనిచేయాలని మంత్రి ఆదేశించారు.

# మహిళా ఓటర్లు ఎక్కువ.. తక్కువగా ఉండే రాష్ట్రాలివే!



అరుణాచల్ ప్రదేశ్:తాజాగా ఎన్నికల సంఘం రాష్ట్రాల వారీగా ఓటర్ల వివరాల్ని విడుదల చేసింది. ఈ క్రమంలో ఆ వివరాలతో ఈ నివేదికను సిద్ధం చేశారు.దేశంలోని మహిళా ఓటర్లకు సంబంధించిన ఆసక్తికర వివరాలతో ఎస్ బీఐ రీసెర్చ్ రిపోర్టు విడుదలైంది. ఇందులో రాష్ట్రాల వారీగా వెల్లడైన వివరాల్ని చూసినప్పుడు పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు అధికంగా ఉండే రాష్ట్రాలు మాత్రమే కాదు.. పురుష ఓటర్లకు చాలా తక్కువగా మహిళా ఓటర్లు ఉన్న రాష్ట్రాలు ఉన్నాయి. తాజాగా ఎన్నికల సంఘం రాష్ట్రాల వారీగా ఓటర్ల వివరాల్ని విడుదల చేసింది. ఈ క్రమంలో ఆ వివరాలతో ఈ నివేదికను సిద్ధం చేశారు.పురుష ఓటర్లు.. మహిళా ఓటర్లకు మధ్య ఉన్న తేడాలు షాకిచ్చేలా ఉండటం గమనార్హం. దేశంలోని 12 రాష్ట్రాల్లో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. ఐదు రాష్ట్రాల్లో మాత్రం పురుష ఓటర్లు మహిళా ఓటర్లు సమానంగా ఉన్నారు. కేరళ.. అరుణాచల్ ప్రదేశ్ లలో ప్రతి వంది మంది పరుష ఓటర్లకు 109 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మేఘాలయ.. మణిపూర్.. గోవా రాష్ట్రాల్లో ప్రతి వంద మంది పురుష ఓటర్లకు 108 మంది.. ఏపీలో ప్రతి వంద మంది పురుష ఓటర్లకు 103 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.దేశ రాజధాని ఢిల్లీ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రాతినిధ్యం వహించే గుజరాత్ రాష్ట్రాల్లో మాత్రం ప్రతి వంది మంది పురుష ఓటర్లకు కేవలం 84 మంది మాత్రమే మహిళా ఓటర్లు ఉన్నట్లుగా రిపోర్టు వెల్లడించింది. దేశం మొత్తమ్మీదా చూస్తే పురుష ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. దేశం మొత్తమ్మీదా పురుష ఓటర్లు వర్సెస్ మహిళా ఓటర్ల లెక్కను చూస్తే.. ప్రతి వంద మంది పురుష ఓటర్లకు 95 మంది మహిళా ఓటర్లు ఉండటం గమనార్హం. పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు ఎక్కువగా ఉండే టాప్ 5 రాష్ట్రాలు.. అదే సమయంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు అత్యంత తక్కువగా చూస్తే..

# బెంగాల్ ట్రైనీ డాక్టర్ కేసును విచారించనున్న సుప్రీంకోర్టు



కోల్కతా :దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్కతా ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ట్రైనీ డాక్టర్పై జరిగిన అత్యాచారం, హత్య కేసును సుప్రీంకోర్టు బుధవారం విచారించనున్నది. ఈ కేసులో ఈ నెల 20న కోల్కతా కోర్టు సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. నిందితుడు సంజయ్ రాయ్కి జీవిత ఖైదు విధించింది. నిందితుడికి మరణశిక్ష విధించాలనే డిమాండ్ల మధ్య.. తాజాగా ఈ కేసును సుప్రీంకోర్టు విచారణ జరుపుతున్నది. ఈ కేసులో దర్యాప్తు ప్రక్రియపై మృతురాలి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్ను సైతం సమీక్షించనున్నారు. దర్యాప్తులో సరిగా జరుగలేదని.. తమకు న్యాయం జరిగేలా కేసును మరింత నిశితంగా దర్యాప్తు చేయాలని కోరారు. గతేడాది ఆగస్టు 9న ఆర్జీ కర్ ఆసుపత్రిలోని సెమినార్ హాల్లో ట్రైనీ డాక్టర్ శవమై కనిపించింది.ఆ తర్వాత మరుసటి రోజే పోలీసులు సంజయ్ రాయ్ని అరెస్టు చేశారు. ఆ తర్వాత సీబీఐ కేసు విచారణ చేపట్టింది. సంజయ్ రాయ్ చివరకు దోషిగా నిర్ధారిస్తూ ఛార్జిషీట్ దాఖలు చేసింది. సుప్రీం కోర్టు ఈ కేసును సుమోటోగా తీసుకొని విచారించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. సంజయ్ రాయ్కి జీవిత ఖైదును విధిస్తూ సిల్దా కోర్టు న్యాయమూర్తి అనిర్బన్ దాస్ తీర్పును వెలువరించారు. అయితే, ఈ కేసు అరుదైన కేసు కిందకు రాదని అభిప్రాయపడ్డారు. కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బెంగాల్ ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. నిందితుడికి మరణ శిక్ష విధించాలంటూ అప్పీల్ చేయగా.. విచారణకు ఆమోదం తెలిపింది. మర వైపు బాధితురాలి తల్లిదండ్రులు కోర్టు తీర్పుపై అసహనం వ్యక్తం చేశారు. నిందితుడికి ఉరిశిక్ష విధించాలని స్పష్టం చేసింది.

నేరంలో భాగమైన మిగతా వారిని వదిలిపెట్టారని, ఇందులో కుట్ర ఉందని ఆరోపించారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తీర్పుపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది.

# ఏపీఎస్ఆర్టీసీకి ఆ ఒక్కరోజే రికార్డు స్థాయిలో రూ. 23.71 కోట్ల ఆదాయం



అమరావతి : సంక్రాంతి పండగ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ నడిపిన బస్సుల వల్ల రోజుకు రూ. 20 కోట్లు రికార్డుస్థాయిలో ఆదాయం చ్చింది. ఈనెల 20న ఒక్కరోజే రూ.23. 71 కోట్లు ఆర్జిం చడం ఏపీ చరిత్రలో ప్రథమమని ఆర్టీసీ ఎండీ,డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు.సాధారణ ఛార్జీలతోనే ఈ నెల 8 నుంచి 20 వరకు 11 రోజుల పాటు 9 వేల 97 ప్రత్యేక బస్సులు నడిపినట్లు ఆయన తెలిపారు. ఈ సీజన్?లో మరో మూడు రోజుల పాటు రోజుకు రూ.20 కోట్లకు పైగా ఆదాయం ఆర్జించినట్లు వివరించారు. సంక్రాంతి సీజన్ మొత్తంలో ప్రత్యేక బస్సుల ద్వారానే రూ. 21.11 కోట్ల ఆదాయం వచ్చినట్లు ఆర్టీసీ తెలి పింది.పండగ సీజన్?లో మొత్తం 7200 బస్సులు నడపాలని ముందుగా నిర్ణయించిన ఆర్టీసీ, ప్రయాణికుల రద్దీ వల్ల అంతకన్నా ఎక్కువగా 9097 ప్రత్యేక బస్సులను నడిపినట్లు వెల్లడించారు.రద్దీని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రైవేట్ కళా శాలలు, పాఠశాలల బస్సులను కూడా వివిధ ప్రాంతాల్లో నడిపినట్లు ఆయన తెలిపారు. డ్రైవర్లు, కండక్టర్ల అంకిత భావం, కృషి ఫలితంగానే ఆర్టీసీ ఈ ఘనత సాధించిందని పేర్కొన్నారు. ఆర్టీసీని ఆదరించిన ప్రయాణికులందరికీ ఆర్టీసీ ఎండీ ప్రత్యేక దన్యావాదాలు తెలిపారు.

# కోల్ కతా రేలిప్ లో కొత్త మలుపు! యువ వైద్యురాలి డెడ్ బాడీ మీద మహిళ డీఎన్ఏ?




కోల్కతా :ఇదంతా ఒక ఎత్తు అయితే బాధితురాలు 'అభయ' హత్య కేసులో కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయి.దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన కోల్ కతాలోని ఆర్ జీకర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికోపై జరిగిన హత్యాచారం ఉదంతంలో కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడి ఆరోపణలు ఎదుర్కొంటున్న సంజయ్ రాయ్ ను చనిపోయే వరకు జైల్లోనే ఉండేలా యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వటం.. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ఈ తీర్పుపై పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సైతం పెదవి విరిచారు. తాజాగా ఈ తీర్పుపై హైకోర్టు అప్పీలును కోరారు. మొత్తంగా ఈ కేసుకు సంబంధించి కోర్టు తీర్పుపై విమర్శలు భారీగా వస్తున్నాయి.ఇదంతా ఒక ఎత్తు అయితే బాధితురాలు 'అభయ' హత్య కేసులో కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయి. దీంతో.. ఈ వ్యవహారంపై కొత్త చర్చ మొదలైంది. విచారణకు సంబంధించిన కొన్ని నివేదికలు వెలుగు చూడటంతో ఈ హత్యాచార ఉదంతంలో మరిన్ని కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయి. సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్ సమర్పించిన రిపోర్టును చూసినప్పుడు అత్యాచారానికి గురైన బాధితురాలి డెడ్ బాడీ మీద సంజయ్ రాయ్ డీఎన్ఏ 100 శాతం మేర ఉన్నట్లుగా గుర్తించారు.అదే సమయంలో కొద్ది శాతం మరో మహిళ డీఎన్ఏ కూడా ఉన్నట్లు తేలింది. ఇది సంజయ రాయ్ డీఎన్ ఏలో కలిసిందా? లేదంటే ఇంకేమైనా జరిగిందా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఇదిప్పుడు కొత్త చర్చకు తెరతీసింది. మరోవైపు కోర్టు తీర్పుపై పెదవి విరిచిన మమతా సర్కారు.. దీనిపై అప్పీలుకు హైకోర్టును ఆశ్రయించగా.. అందుకు ఓకే చెప్పింది. ఈ కేసు విచారణను మరింత లోతుగా సాగాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తుందని చెప్పాలి.

# డెహ్రాడూన్ టూర్ లో గుండెపోటుకు గురైన సికింద్రాబాద్ ఎమ్మెల్యే

డెహ్రాడూన్:డెహ్రాడూన్ టూర్ కు వెళ్లిన సికింద్రాబాద్ ఎమ్మెల్యే.. సీనియర్ బీఆర్ఎస్ నేత



పద్మారావు గౌడ్ గుండెపోటుకు గురయ్యారు.డెహ్రాడూన్ టూర్ కు వెళ్లిన సికింద్రాబాద్ ఎమ్మెల్యే.. సీనియర్ బీఆర్ఎస్ నేత పద్మారావు గౌడ్ గుండెపోటుకు గురయ్యారు. కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 18న ఆయన అక్కడకు వెళ్లారు. సరదాగా సాగుతున్న వారి టూర్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఆదివారం ఉదయం ఆయనకు ఛాతీలో ఇబ్బందిగా అనిపించగా.. హుటాహుటిన అక్కడకు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.దీంతో అక్కడి వైద్యులు పరీక్షించగా గుండె నాళాల్లో ఒకటి పూర్తిగా మూసుకుపోయిందని.. గుర్తించి వెంటనే స్టెంట్ వేశారు. ఇదిలా ఉండగా.. అక్కడి నుంచి ఆయన్ను సికింద్రాబాద్ కు మంగళవారం రాత్రి ఇంటికి తీసుకొచ్చారు. ప్రస్తుతం తన ఆరోగ్యం బాగుందని పద్మారావు తన సన్నిహితులతో చెప్పినట్లుగా తెలుస్తోంది.పద్మారావు అనారోగ్యం గురించి సమాచారం అందుకున్న కేటీఆర్.. ఆయనకు ఫోన్ చేసి పరామర్శించారు. తగిన విశ్రాంతి తీసుకోవాల్సిందిగా సూచన చేశారు. పద్మారావు గుండెపోటుకు గురైన విషయం గురించి తెలిసి తాను షాక్ తిన్నట్లుగా కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లుగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. మరోవైపు పద్మారావు ఆరోగ్య పరిస్థితి తీశారు.

# జనసేన ఇక దూకుడేనా ?

**అమరావతి :** ఏపీలో టీడీపీ వైసీపీ బలమైన ప్రాంతీయ పార్టీలుగా ఉన్న నేపథ్యంలో మూడవ పార్టీకి స్పేస్ ఏదీ అన్న చర్చ ఉంటూనే ఉంది. అయితే పవన్ కళ్యాణ్ జనసేనను స్థాపించిన తరువాత దశాబ్ద కాలంలో రచించిన వ్యూహాల కారణంగా జనసేన మూడవ పార్టీగా ఏపీ పాలిటిక్స్ లో ఎమర్జ్ కాగలిగింది. జనసేన 2014లో పోటీ చేయలేదు, 2019లో పోటీ చేసినా కూడా అధినేత పవన్ రెండు సీట్లలో ఓటమి పాలు అయ్యారు. పార్టీకి ఒకే సీటు దక్కింది. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఏడు శాతం కంటే తక్కువ ఓట్లు వచ్చాయి.

ఫలితంగా జనసేన 2019లో సాధించిన తాత్కాలిక గుర్తు గాజు గ్లాస్ అయితే అలా దక్కునా మానునా అన్న సందేహాలతోనే అయిదేళ్ల కాలం గడచింది. అయితే జనసేన 2024 ఎన్నికల్లో అనేక వ్యూహాలతో ముందుకు సాగింది. ఎందరు ఏ విధంగా మాట్లాడినా లేక రెచ్చగొట్టినా కూడా విడిగా పోటీ చేయలేదు. టీడీపీతో పొత్తు పెట్టుకుని బీజేపీ జట్టుని విడవకుండా కూటమిలో చేర్చి తాను లాభపడి ఆయా పార్టీలకూ రాజకీయ లాభం చేకూర్చింది.దాని ఫలితంగానే పోటీ చేసిన 21 సీట్లనూ జనసేన గెలుచుకుంది. అంతే కాదు ఏకంగా 8 శాతం ఓటు షేర్ ని సాధించింది. దాంతో జనసేనకు కేంద్ర ఎన్నికల సంఘం గుడ్ న్యూస్ వినిపించింది. ఆ పార్టీకి గాజు గ్లాస్ గుర్తుని శాశ్వతం చేస్తూ ఏపీలో జనసేనను రిజిష్టర్ పార్టీగా గుర్తిస్తూ కీలక నిర్ణయం ప్రకటించింది.



దీంతో జనసేన కూడా ఏపీలో టీడీపీ వైసీపీలతో సరిసమానంగా రాజకీయం చేసేందుకు జనమెరిగిన గుర్తు గాజు గ్లాస్ తో దూకుడు చేసేందుకు మంచి ఆస్కారాన్ని ఈసీ కల్పించినట్లు అయింది.ఇక మార్చి 14న జనసేన ఆవిర్భావ సభలు పిఠాపురం వేదికగా జరగబోతున్నాయి. ఈ సభలలో పదేళ్ళ పార్టీ రాజకీయ ప్రస్థానం ముగించుకుని పదకొండో ఏట అడుగుపెడుతున్న నేపథ్యాన్ని పూర్తిగా గుర్తు చేసుకుంటారు. సమీక్షించుకుంటారు. అధికారంలోకి జనసేన వచ్చిన తరువాత తొలిసారి జరుగుతునన్ పార్టీ ప్లీనరీ అన్నది ఇప్పటిదాకా ఉన్న ఉత్సాహం అయితే ఇపుడు మరో కొత్త హుషార్ ఆ పార్టీకి దక్కుతోందిఅదేంటి అంటే జనసేనకు శాశ్వతంగా పార్టీ గుర్తు. ఇది నిజంగా జనసేన సాధించిన అపూర్వ విజయంగా భావిస్తున్నారు. జనసేన గాజు గ్లాస్ జనాలలో ఉంది. అయితే ఇంతకలం ఫ్రీ సింబల్ కావడం వల్ల జనసేనకు ఇబ్బంది ఏర్పడింది. ఇక మీదట జనసేన సొంత గుర్తుతో పోటీకి దిగవచ్చు.పొత్తులు అన్నవి ఉన్నా లేకున్నా కూడా ఆ పార్టీ జెండా ఎగరవేయగలదు అన్న ధీమాను ఈ గుర్తు కలుగచేస్తోంది. ఏ రాజకీయ పార్టీకి అయినా ఊపిరి ప్రాణమూ గుర్తు మాత్రమే. అటువంటి గుర్తుని సాధించిన జనసేన చాలా ఆత్మ విశ్వాసాన్నే నింపుకుని ప్లీనరీ సభలకు ముస్తాబు కాబోతోంది. రానున్న రోజులలో జనసేన రాజకీయ దూకుడు ఏ విధంగా ఉంటుందో కూడా చూడాల్సిందే అని అంటున్నారు.

# బీజేపీకి షాకిచ్చిన నితీశ్ కుమార్.. మద్దతు ఉపసంహరించుకున్న బీహార్ సీఎం



**బీహార్ :**బీజేపీ బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీశ్ కుమార్ షాకిచ్చారు. ఏడాదిన్నరగా జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్ బీజేపీ నేతృత్వంలోని బీరెన్ సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నారు. ఆ రాష్ట్రంలో జేడీయూకి కేవలం ఒకే ఒక్క ఎమ్మెల్యే ఉన్నారు. మేఘాలయాలో అధికారంలో ఉన్న కాన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పార్టీ సైతం కొన్ని నెలల క్రితమే మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వానికి మద్దతు వెనక్కి తీసుకున్న విషయం తెలిసిందే. నిర్ణయం ప్రకటించిన నెలల వ్యవధిలోనే నితీశ్ కుమార్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.కాగా, మణిపూర్‌లో 2022 అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ ఆరు స్థానాలను గెలుచుకుంది. ఆ తర్వాత కొన్ని నెలలకే అధికార పార్టీ సంఖ్యను పటిష్టం చేస్తూ ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరారు. దీంతో ప్రస్తుతం అక్కడ జేడీయూకి కేవలం ఒక్క ఎమ్మెల్యే మాత్రమే మిగిలారు. ఇక 60 మంది సభ్యులున్న మణిపూర్ అసెంబ్లీలో ప్రస్తుతం బీజేపీకి 37 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. ఈ నేపథ్యంలో నితీశ్ పార్టీ నిర్ణయంతో బీరెన్ సింగ్ ప్రభుత్వంపై ఎలాంటి ప్రభావం చూపదు. కానీ కేంద్రంలోని బీజేపీకి, బీహార్‌లో జేడీయూ కీలక మిత్రపక్షంగా ఉన్న విషయం తెలిసిందే. దీంతో ఈ అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు బీజేపీకి నితీశ్ కుమార్ మద్దతు ఎందుకు ఉపసంహరించుకున్నారనే విషయంపై స్పష్టతలేదు.

# ఏపీలో బీజేపీ పగ్గాలపై దగ్గుబాటి పురందేశ్వరి స్పందన ఇదే !



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అధ్యక్షపదవిపై జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఏపీకి అధ్యక్షురాలిగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరికి పోటీగా మరికొందరు సిద్ధంగా ఉండడంతో మరోసారి ఆ పదవిపై ఆమె స్పంది ంచారు. ఏడాదిన్నర కాలంగా ఏపీలో బీజేపీ అధ్యక్షురాలిగా పనిచేస్తున్న ఆమెకు పోటీగా మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధితో పాటు మరికొందరు ఉన్నారు.ఇటీవల జిల్లా అధ్యక్ష పదవులను భర్తీ చేసినా పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూ మరోసారి అధ్యక్ష పదవిపై స్పందించారు. అధిష్టానానికి నాపై నమ్మకం ఉంది. ఏ పదవిచ్చినా నేను తీసుకుంటా. ఇందులో ఎలాంటి అనుమానం లేదని స్పష్టం చేశారు. అధ్యక్ష రేసులో ఎందరైనా ఉండవచ్చు. తప్పులేదు. ఈ విషయంలో కేంద్ర నాయకత్వం టీంను ఏర్పాటు చేసి అధ్యక్షుని పేరును ఖరారు చేస్తుందని అన్నారు.గత మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ మెజారిటీ సాధించడంలో పురందేశ్వరి కీలక పాత్రను పోషించారు. అటు బీజేపీ అధిష్టానాన్ని, ఇటు రాష్ట్రంలోని టీడీపీ, జనసేన పార్టీల నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో 175 అసెంబ్లీ సీట్లకు గాను ఎన్డీఏ కూటమి 164 సీట్లతో ఘన విజయాన్ని సాధించింది.వైసీపీ కేవలం 11 స్థానాలతోనే సరిపెట్టుకుంది. టీడీపీ మొత్తం 144 స్థానాల్లో పోటీ చేయగా 135 స్థానాల్లో నెగ్గింది. జనసేన 21కి 21 స్థానాలు సొంతం చేసుకుంది . ఇక బీజేపీ మొత్తం 10 చోట్ల పోటీ చేయగా 8 సీట్లలో గెలుపొందింది. ఇక 25 పార్లమెంట్ స్థానాలకు గాను కూటమి 21 స్థానాను కైవసం చేసుకుంది. పురందేశ్వరి రాజమండ్రి పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొందింది.

# గ్రామ సభలో ఏడుస్తూ అధికారుల కాళ్లు మొక్కిన మహిళ



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గ్రామ సభలు ఘర్షణలకు నిలయంగా మారాయి. పేరుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నా పెత్తనం అంతా కాంగ్రెస్ నాయకులదేనని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లంచాలు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు కేటాయిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో ఆగ్రహం చెందిన ప్రజలు అధికారులు, ప్రజా ప్రతినిధులపై తిరగబడుతున్నారు.తాజాగా కరీంనగర్ జిల్లా గన్నేరు వరం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో ఓ మహిళ తనకు అన్యాయం జరిగిందని కంట తడి పెట్టుకుంది. ఆత్మీయ భరోసాలో ప్రజలకు అన్యాయం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన తమ పేరులేదని, తనకి న్యాయం చేయాలని ఏడుస్తూ అధికారులకు దండం పెడుతూ కాళ్లు పట్టుకుంది. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# మరోసారి నోరు జారిన సిద్దరామయ్య




**అమరావతి :** ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న అధినేతల నోటి నుంచి వచ్చే మాటలు బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉంది కదా? ప్రతిపక్షాలు ఎంత రెచ్చగొడితే మాత్రం రెచ్చిపోవటంలో అర్థం లేదు.ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న అధినేతల నోటి నుంచి వచ్చే మాటలు బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉంది కదా? ప్రతిపక్షాలు ఎంత రెచ్చగొడితే మాత్రం రెచ్చిపోవటంలో అర్థం లేదు. ఈ విషయాన్ని తరచూ మిస్ అవుతున్నారు కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య. సుదీర్ఘ అనుభవం ఉన్న నేతగా పేరున్న సిద్ధూ.. పాలనతో ఇప్పటివరకు తనదైన మార్క్ వేయలేదనే చెప్పాలి. ఇటీవల కాలంలో కర్ణాటకలోచోటు చేసుకున్న నేరాలపై బీజేపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది. ఈ నేరాలు.. ఘోరాలకు బాధ్యత వహించి రాష్ట్ర హెూంమంత్రి జి. పరమేశ్వర రాజీనామా చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్ పై స్పందించిన సీఎం సిద్ధూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న వేళలో మహిళలపై దారుణాలు జరగలేదా? అంటూ ప్రశ్నించిన వైనం ఇప్పుడు సంచలనంగా మారింది. పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువె త్తుతున్నాయి.గడిచిన కొద్ది రోజులుగా బెంగళూరు మహానగరంలో పలు దారుణ ఉదంతాలు చోటు చేసుకుంటున్నాయి. గత వారం ఆరేళ్ల బాలిక దారుణహత్యకు గురి కాగా.. రెండు రోజుల క్రితం తన సోదరుడి ఇంటికి వెళ్లేందుకు బస్సు కోసం వెయిట్ చేస్తున్న మహిళపై ఇద్దరు గుర్తు తెలియని వారు హత్యాచారానికి పాల్పడ్డారు. ప్రస్తుతం నిందితులు పోలీసుల అదుపులో ఉన్న ప్పటికీ.. వరుస పెట్టి జరుగుతున్న నేరాలపై విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.వరుస పెట్టి రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలకు రాష్ట్ర హెూం మంత్రి బాధ్యత వహించాలని విపక్షాలు పట్టు పడుతున్నాయి. ఇలాంటి వేళ స్పందించిన సీఎం సిద్ధరామయ్య.. బీజేపీ హయాంలో మహిళలపై దారుణాలు జరగలేదా? కేసులు నమోదు కాలేదా? మహిళలకు రక్షణ కల్పించాలి.. సమాజంలో జరిగే చెడు పట్ల కఠినంగా వ్యవహరిస్తామంటూ హెూం మంత్రిని వెనకేసుకొచ్చిన తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# నన్ను అంత మాట అన్నందుకే కొట్టా ఈటల ఫుల్ క్లారిటీ



**అమరావతి :** మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఓ రియల్ ఎస్టేట్ వ్యక్తిని కొట్టిన ఘటన సంచలనంగా మారిన సంగతి తెలిసిందే.మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఓ రియల్ ఎస్టేట్ వ్యక్తిని కొట్టిన ఘటన సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. సీనియర్ పొలిటీషియన్ అయిన ఈటల ఎందుకు ఇలా చేశారనే ప్రశ్నలు ఎదురైన సమయంలో ఈటల ఈ మేరకు క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడుతూ ఎంపీ వచ్చి ఏం పీకుతాడు అని మాట్లాడారట అంట అంటూ తన చర్య వెనుక కారణాన్ని వివరించారు.'ఏకశిలా నగర్ లో 700 ఇల్లు ఉన్నాయి. మిగిలిన వారు ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ కి వెళ్తే అనుమతి ఇవ్వడం లేదు. మున్సిపాలిటీ ఇవ్వడం లేదు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ స్థానిక నాయకులను పట్టుకొని వందమంది గుండాలను, 10 కుక్కలను పెట్టి మరి ఈ ఏకశిలా నగర్ వాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఆడవాళ్లను ఇష్టమొచ్చినట్లు తిడుతున్నారు, దౌర్జన్యం చేస్తున్నారు. గుండాలు ఎంత బెదిరించినా సంయమనం పాటించి పోలీస్ స్టేషన్ కి వెళ్లి బాధితులు కేసులు పెడుతున్నారు. పోచారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ సీఐ వాళ్లకే సపోర్ట్ చేస్తున్నారు. వాని ఎంగిలి మెతుకులకు ఆశపడి కబ్జాదారును పక్షం వహిస్తున్నారు తప్ప పేదల పక్షాన ఆలోచన చేయలేదు. నిన్న నా దగ్గరికి బాధితులందరూ వచ్చి వారిని పెడుతున్న ఇబ్బందులను మొరపెట్టుకున్నారు. నేను వెంటనే సిపి గారికి ఫోన్ చేసి పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదని చెప్పాను. కలెక్టర్ కి ఫోన్ చేసి రోజు ఏదో ఒక కబ్జా మీద ఫోన్ చేయాల్సి వస్తుంది. మీరేం చేస్తున్నట్టు అని అడిగాను. నేనే స్వయంగా ఈరోజు వస్తా అని చెప్పా.. రాత్రిపూట వాళ్ల గుండాలు ఎంపీ వచ్చి ఏం పీకుతాడు అని చెప్పి మహిళలను బెదిరించారు.' అంటూఈటల వివరణ ఇచ్చారు.రాత్రి పోలీసు వాళ్లకు ఫోన్ చేస్తే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారని ఈటల రాజేందర్ వివరించారు. పొద్దున్నే వచ్చాను వీళ్ళతో మాట్లాడి అన్ని వివరాలు తెలుసుకున్నాను. అందులో ఒక చిరు ఉద్యోగి.. 40 లక్షలు పెట్టి ఇల్లు కట్టుకున్నాను ఈ గుండాలు కూలగొట్టారని నా ఇల్లు చూడమని కోరితే.. అటు వెళ్ళాను. 20 మంది గుండాలు బీరు సీసాలు పెట్టి తాగుతూ ఏం చేస్తారు రా అన్నట్టు చూస్తున్నారు.. రెండు నెలలుగా మా మీద దుర్మార్గాలు చేస్తున్నారు వీరే అని చూపించగానే.. వారి దగ్గరికి వెళ్ళాను. పోలీసు ధర్మాన్ని కాపాడటంలో విఫలమైనప్పుడు..రెవెన్యూ అధికారులు విఫల మైనప్పుడు..ప్రజల ఓట్లతో గడిచిన బిడ్డగా..ధర్మాన్ని కాపాడ టానికి. .వాళ్లకు అండగా ఉండడానికి వానికి పనిష్మెంట్ ఇచ్చాను. నేను దీనిని తప్పుగా భావించడం లేదు.అంటూ ఈటల వివరణ ఇచ్చారు.ప్రజల పక్షాన నిజమైన నిలబడ్డాను అనుకుంటున్నానని తన చర్య పట్ల ఈటల క్లారిటీ ఇచ్చా. పోలీసు, రెవెన్యూ అధికారులు ప్రజల ఆస్తులను, ప్రజలను కాపాడటంలో విఫలమైనప్పుడు ప్రజలే తిరగబడతారు. మీరు సిగ్గుపడాలి. ఇంతమంది ఇన్ని రోజులుగా దరఖాస్తులు ఇచ్చినా,కోర్టు తీర్పులు ఉన్నా.. న్యాయం వీరి పక్కన ఉన్నా కూడా న్యాయం కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు అధర్మానికి కొమ్ము కాయడం సిగ్గుచేటు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను. నా 25 సంవత్సరాల జీవితంలో ఎవరిమీద చేయెత్తలేదు. బూతులు తిట్టలేదు. కానీ ఈరోజు వ్యవస్థ చూసి ముఖ్యమంత్రి గారు మిమ్మల్ని అడుగుతున్న మీ నాయకుల అండ దండలతో ఇదంతా జరుగుతుందని ప్రచారం జరుగుతుంది. నిజంగా నీకు ప్రజల మీద ప్రేమ ఉంటే, వారిని రక్షించాలి అనుకుంటే సంపూర్ణమైన ఎంక్వయిరీ చేసి ఎవరి జాగాలని వారికి ఇప్పించే ప్రయత్నం చేయాలి. దీనిలో ఇన్వాల్వ్ అయిన వారి మీద అధికారుల మీద చర్యలు తీసుకోవాలి. వారికి అండగా ఉన్న నాయకులను హెచ్చరించాలి. అని ఈటల సూచించారు.

# శేరిలింగంపల్లిలో ట్రిఫుల్ బెడ్రూం ఇంటి కరెంట్ బిల్ రూ.72 మాత్రమే



**హైదరాబాద్ :** ఒక కమర్షియల్ ప్రాపర్టీకి నెలకు రూ.200 మాత్రమే కరెంట్ బిల్లు వచ్చేలా 'జాగ్రత్త'లు తీసుకున్నారు.

హైదరాబాద్ మహానగరంలో అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటి శేరిలింగంపల్లి. విలాసవంతమైన భవనాలతో పాటు.. ఆకాశాన్ని అంటే భారీ టవర్లకు కేరాఫ్ అడ్రస్. గడిచిన పదేళ్లలో హైదరాబాద్ మహానగరంలో భారీగా డెవలప్ అయిన అతి కొద్ది ప్రాంతాల్లో శేరిలింగంపల్లి ఒకటి. ప్రస్తుతం భారీ ప్రాజెక్టులు నడుస్తున్న ప్రాంతాల్లోనూ ఈ ప్రాంతమే ముందు ఉంటుంది. అలాంటి శేరిలింగంపల్లిలో ఒక ట్రిపుల్ బెడ్రూం ఇంటికి నెలకు వచ్చిన కరెంటు బిల్ ఎంతో తెలుసా? అక్షరాల రూ.72 మాత్రమే.ఈ సిత్రాన్ని విద్యుత్ అధికారులు తాజాగా గుర్తించారు. శేరిలింగంపల్లి తారానగర్ సెక్షన్ పరిధిలో పలు ఇళ్లకు తక్కువగా బిల్లులు రావటం.. స్థానికులు కొందరు చేసిన ఫిర్యాదులతో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులకు కంప్లైంట్ చేశారు దీంతో.. వారు ఫోకస్ చేయటం షాకింగ్ నిజాలు వెలుగు చూశాయి. ఇటీవల కాలంలో లింగంపల్లి.. హుడా ట్రేడ్ సెంటర్ లోని గాంధీ ఎస్టేట్ డి బ్లాక్ లో తరచూ విద్యుత్ సమస్యలు ఏర్పడుతున్నాయి. దీనికి కారణం ఏమై ఉంటుందన్న ఆరా తీసిన అధికారులకు.. అక్కడ పెద్ద ఎత్తున అక్రమ కనెక్షన్లు ఉన్నట్లుగా గుర్తించారు.అంతేకాదు.. ఒక కమర్షియల్ ప్రాపర్టీకి నెలకు రూ.200 మాత్రమే కరెంట్ బిల్లు వచ్చేలా 'జాగ్రత్త'లు తీసుకున్నారు. ఈ భాగోతాలపై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయగా.. వారు మెరుపు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా షాకింగ్ నిజాలు వెలుగు చూశాయి. ఒక ట్రిపుల్ బెడ్రూం ఇంటికి అతి తక్కువగా రూ.72 మాత్రమే బిల్ రావటం గమనార్హం.మరో కమర్షియల్ ప్రాపర్టీతో పాటు మరికొన్ని ప్రాపర్టీలకు చెందిన యజమానులు విద్యుత్ చౌర్యానికి పాల్పడినట్లుగా గుర్తించారు. నిరుపేదలు కక్కుర్తి పడ్డారంటే కాస్త అర్థం చేసుకోవచ్చు. భారీ భవంతుల్లో ఉండే వారి కక్కుర్తిని ఎలా చూడాలి. యజమానులకు బుద్ధి లేదనుకుందాం.

# సత్తెనపల్లికి సెలవంటూ భారంగా అంబటి




**అమరావతి :** వైసీపీలో పెద్ద గొంతుక అంబటి రాంబాబుది. ఆయన వైఎస్సార్ కుటుంబానికి వీర విధేయుడు. ఆయన మొదట వైఎస్సార్ వెంట ఆ తరువాత జగన్ వెంట నడిచారు.వైసీపీలో పెద్ద గొంతుక అంబటి రాంబాబుది. ఆయన వైఎస్సార్ కుటుంబానికి వీర విధేయుడు. ఆయన మొదట వైఎస్సార్ వెంట ఆ తరువాత జగన్ వెంట నడిచారు. జగన్ కాంగ్రెస్ నుంచి వేరు పడినప్పుడు ఆయనతో తన రాజకీయ ప్రయాణం ఏ విధంగా సాగుతుందో కూడా అర్థం కానపుడు సైతం నడచిన తొలి సైనికుడుగా అంబటి రాంబాబుకు పేరుంది.ఆయన గెలిచినా ఓడినా వైసీపీని అట్టేబెట్టుకుని కొనసాగే నాయకుడు. ఇక గత ఏడాది పార్టీ ఓటమి పాలు అయ్యాక అంబటి పార్టీ కోసం పనిచేస్తున్నారు. ఈ రోజుకీ సామాజిక మాధ్యమాల ద్వారా అధికార కూటమి మీద నేరుగా విమర్శలు చేస్తూ వస్తున్నారు.అటువంటి అంబటికి ఆయన మూడు సార్లు వైసీపీ నుంచి పోటీ చేసిన సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గంతో రుణం తీరిపోయింది అని అంటున్నారు. ఆయన 2014లో వైసీపీ నుంచి పోటీ చేస్తే 924 ఓట్ల తేడాతో ఓడారు. ఇక 2019లో అదే సీటు నుంచి 20 వేల 876 ఓట్ల తేడాతో గెలిచారు. ఇక 2024లో ఏకంగా 27 వేల 836 ఓట్ల తేడాతో ఓటమిని చూశారుఇలా సత్తెనపల్లి ఆయనకు మూడు రకాల అనుభవాన్ని మిగిల్చింది. సత్తెనపల్లిలో అంబటి రాంబాబు సామాజిక వర్గం బాగానే ఉంది. ఆయనకంటూ ఒక బలమైన అనుచర గణం ఉంది. అయితే ఆయనను వ్యతిరేకించే వారూ ఎక్కువగానే ఉన్నారు. ఇక ఎన్నికలకు ముందే అంబటిని ఈ సీటు నుంచి తప్పించాలని ప్రయత్నాలు జరిగాయి. ఒక దశలో ఆయనను వేరే నియోజకవర్గం నుంచి పోటీ చేయించాలని కూడా అధినాయకత్వం చూసింది అని అంటారు.

ఏదైతేనేమి అంబటికి సత్తెనపల్లి టికెట్ అయితే దక్కింది కానీ విజయం మాత్రం వరించలేదు. ఆయన మొత్తం మూడున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో రెండే రెండు సార్లు గెలిచారు. ఒకసారి రేపల్లె నుంచి మరోసారి సత్తెనపల్లె నుంచి.ఏడు పదులకు చేరువలో ఉన్న అంబటికి 2024 ఎన్నికలే చివరిని అని అన్న వారూ ఉన్నారు. అయితే ఆయన గుంటూరు జిల్లా వైసీపీ ప్రెసిడెంట్ గా ప్రస్తుతం ఉన్నారు. రాజకీయంగా యాక్టివ్ గా ఉన్నారు. ఆయనను తప్పించి సత్తెనపల్లిలో కొత్త వారికి అవకాశం ఇవ్వాలని వైసీపీ నిర్ణయించిన నేపథ్యంలో పార్టీ కార్యకర్తల సమావేశం పెట్టిన అంబటి భారంగానే మాట్లాడారు.తాను అధినాయకత్వానికి విధేయుడిని అని ఆయన మరోసారి ప్రకటించుకున్నారు. తాను పార్టీ నిర్ణయాన్ని శిరసా వహిస్తాను అన్నారు. అయితే తాను ఏ తప్పూ చేయలేదని ఆయన చెప్పారు. తనకు సత్తెనపల్లి, కార్యకర్తలను వదిలి చేశారు.

## అంకుల్ టీ తాగుదాం' పిలిపించి బుక్ చేసిన కిలేడీ




**అమరావతి :** మొత్తంగా పట్టువదలని విక్రమార్కుల మాదిరి ప్రయత్నించిన పోలీసులకు ఈ కిలేడీ తాజాగా దొరికేసింది. ఆమెను ఆదివారం బ్యాడరహళ్లి పోలీసులు అరెస్టు చేశారు.ఆయనకు 57 ఏళ్లు. ఆమెకు 21 ఏళ్లు. తెలిసిన అమ్మాయే. ఇతగాడు కాంట్రాక్టర్. ప్రైవేట్ కాంట్రాక్టు పనులు చేస్తూ ఉంటాడు. అంకుల్.. అంకుల్ అంటూ అప్యాయంగా పలుకరిస్తుంది. ముచ్చటగా మాట్లాడుతుంటుంది. ఇదిలా ఉంటే.. సదరు అమ్మాయి.. తాజాగా తన ఇంటికి కొన్ని సివిల్ పనులు ఉన్నాయని.. వాటికి సంబంధించిన విషయాల గురించి మాట్లాడుకోవటానికి ఇంటికి రావాలంటూ ఆహ్వానించింది.తెలిసిన అమ్మాయి.. పని కూడా ఉందనుకొని.. టీ కోసం ఇంటికి ఆహ్వానించిన ఆమె ఇంటికి వెళ్లాడు. ఆ క్రమంలో మరింత అడ్వాన్స్ అయిన ఆ అమ్మాయితో ఉండకూడని పరిస్థితుల్లో ఉన్నప్పుడు అక్కడకు కొందరు యువకులు హటాత్తుగా ప్రత్యక్షమయ్యారు. వీరిద్దరిని బెదిరించారు. డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే.. వారిద్దరి వ్యవహారాన్ని బయటపెడతామని బ్లాక్ మెయిల్ చేశారు.చేసేది ఏమీ లేకపోవటంతో భయంతో వారు అడిగిన డబ్బులు ఇచ్చేశాడీ వ్యక్తి. బతుకుజీవుడా అని బయటపడిన అతడికి.. తనను హనీట్రాప్ చేశారన్న విషయాన్ని గుర్తించాడు. పోలీసుల వద్దకు వెళ్లి.. జరిగింది జరిగినట్లుగా చెప్పేసి.. కంప్లైంట్ ఇచ్చారు. రంగంలోకి దిగిన పోలీసులకు సదరు యువతి పరారీలో ఉందన్న విషయాన్ని గుర్తించారు.

మొత్తంగా పట్టువదలని విక్రమార్కుల మాదిరి ప్రయత్నించిన పోలీసులకు ఈ కిలేడీ తాజాగా దొరికేసింది. ఆమెను ఆదివారం బ్యాడరహళ్లి పోలీసులు అరెస్టు చేశారు. ఇదే కేసుకు సంబంధించి మరో ముగ్గురిని కూడా అరెస్టు చేశారు. ఈ ఉదంతం గురించి తెలిసిన తర్వాత అర్థమయ్యేది ఒక్కటే.. ఎవరైనా కావొచ్చు..కాస్త జాగ్రత్తగా మాత్రం ఉండాలని.

## మాజీ చీఫ్ సునీల్ కోసం పక్కా వ్యూహం? తులసిబాబు కంపెనీకి రూ. 3 కోట్లు చెల్లింపులు

**అమరావతి :** సీఐడీ మాజీ చీఫ్ సునీల్ అవినీతికి పాల్పడ్డారంటూ ప్రభుత్వం మరో కేసును తెరపైకి తెచ్చింది.పోలీసు హౌసింగ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టరుగా ఉండగా, డ్యాష్ బోర్డు తయారుచేసేందుకు టెండర్లలో అక్రమాలకు పాల్పడ్డారని, నిబంధనలకు విరుద్ధంగా మూడు కోట్ల రూపాయలు చెల్లించారని ఆరోపిస్తూ మరో అభియోగం నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఆయన సర్వీసు నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపిస్తూ విచారణకు ఆదేశించింది. తాజాగా అవినీతికి పాల్పడ్డారంటూ మరో అంశాన్ని వెలుగులోకి తేవడం ద్వారా ఎట్టిపరిస్థితుల్లోనూ సునీల్ కుమారును విడిచిపెట్టే ప్రసక్తే లేదని సంకేతాలు పంపినట్లైంది.డిప్యూటీ స్పీకర్ రఘురామక్రిష్ణంరాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమారుకు వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యాధారాలు లభించక పోవడంతో ప్రభుత్వం ప్లాన్ బీ అమలు చేయాలని చూస్తోంది. గత ప్రభుత్వంలో వైసీపీకి అనుకూలంగా వ్యవహరించి టీడీపీ నేతలు, కార్యకర్తలను వేధింపులకు గురిచేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి సునీల్ కుమారుపై ఎలాగైనా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం



పంతం పట్టిందని అంటున్నారు. కార్యకర్తలు, నాయకుల నుంచి విపరీతమైన ఒత్తిడి ఉండటం, రఘురామ కేసులో ఆయనకు వ్యతిరేకంగా ఆధారాలు లభించకపోవడంతో కొత్త కేసులు తెరమీదకు తెస్తోందని అంటున్నారు. దీంతో గత ప్రభుత్వంలో సునీల్ కుమారు జరిపిన ప్రభుత్వ ఆర్థిక లావాదేవీలపై ఆరా తీస్తోంది.ప్రస్తుతం వీఆర్ లో ఉన్న సునీల్ కుమారుపై ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉంది. గత ప్రభుత్వంలో అప్పటి వైసీపీ పెద్దలు చెప్పినట్లు చేశారని అభియోగాలు ఎదుర్కొంటున్న సునీల్ కుమార్ ను తేలిగ్గా వదలొద్దని కూటమి పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఆయనకు వ్యతిరేకంగా బలమైన కేసులు పెట్టేలా వ్యూహం రచిస్తోంది. రఘురామ కేసు ఒకవైపు విచారణలో ఉండగానే, అవినీతి వ్యవహారాలను తవ్వితీస్తోంది. ఇందులో భాగంగా గతంలో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ, వైస్ చైర్మనుగా పనిచేసిన సునీల్ కుమార్ ఆ శాఖకు డాష్ బోర్డు తయారు చేయించాలని నిర్ణయించారు. ఇందుకోసం 2019 జనవరి 30న ఈ టెండర్లను ఆహ్వానించారు. అయితే ఈ టెండర్ల ఖరారులో నిబంధనలు పాటించలేదని తాజాగా ప్రభుత్వం గుర్తించింది.ఒక టెండర్ ఖారారు కావాలంటే మూడు దరఖాస్తులు కచ్చితంగా రావాల్సివుంటుంది. అయితే పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డ్యాష్ బోర్డు తయారీ కోసం కేవలం రెండు సంస్థలే దరఖాస్తు చేసుకున్నాయి. నిబంధనల ప్రకారం మరోమారు టెండర్ నోటిఫికేషన్ ఇవ్వాల్సివుండగా, ఎండీ హెూదాలో సునీల్ కుమార్ తుది నిర్ణయం తీసుకున్నారని ప్రభుత్వం చెబుతోంది.

## ప్రయాగ్ రాజ్ లో పేలిన 2 గ్యాస్ సిలిండర్లు.. లక్కీగా బయటపడ్డారు

**ఉత్తరప్రదేశ్:**అగ్నిప్రమాదం గురించిన వివరాల్ని పోలీసులు వెల్లడించారు. 'మహా కుంభమేళాలో సెక్టార్ 19 వద్ద గుడారంలో 2 గ్యాస్ సిలిండర్లు పేలాయి.యావత్ ప్రపంచం ఆసక్తిగా మాట్లాడుకుంటున్న మహా కుంభమేళాలో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. ఆదివారం భక్తుల కోసం ఏర్పాటు చేసిన శిబిరంలో రెండు గ్యాస్ సిలిండర్లు పేలిపోయాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఈ తీవ్రత ఎంతంటే 30 టెంట్లు కాలిపోయాయి.అయితే.. అప్రమత్తంగా ఉన్న అగ్నిమాపక సిబ్బంది కారణంగా మంటల్ని వెంటనే అదుపులోకి తీసుకొచ్చారు. భారీగా పొగలు వ్యాపించటంతో ఆందోళన వ్యక్తమైనా.. తీవ్రత పెద్దగా లేకపోవటం.. ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకపోవటంతో అందరూ గట్టిగా ఊపిరి పీల్చుకున్నారు.రెండు సిలిండర్లు



పేలిన ఘటనతో ఆందోళనకు గురైన భక్తులు.. ఘటనా స్థలం నుంచి పరుగులు తీశారు. ఈ ఘటన గురించి సమాచారం అందు కున్నంతనే యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఘటనా స్థలాన్ని సందర్శించారు. మంటల్ని అదుపులోకి తీసుకొచ్చినట్లుగా వెల్లడిం చారు. సెక్టార్ 19లో జరిగిన ఈ అగ్ని ప్రమాదం కాస్తంత ఆందోళనకు గురి చేసి ంది. అగ్నిప్రమాదం గురించిన వివ రాల్ని పోలీసులు వెల్లడించారు. 'మహా కుంభమేళాలో సెక్టార్ 19 వద్ద గుడారంలో 2 గ్యాస్ సిలిండర్లు పేలాయి. దీంతో మంటలు ఇతర గుడారాలకు వ్యాపించాయి. భద్రతా ఏర్పాట్లలో భాగంగా ముందస్తుగా ఉంచిన అగ్నిమాపక వాహనాలు వెంటనే రంగంలోకి దిగాయి. ఘటనా స్థలానికి చేరుకుని చేశాయి.

## జల సంఘం వెనకడుగు!.. పోలవరం పనులపై అయోమయం?



**అమరావతి :** ఏపీ జీవనాడి పోలవరం పనులు మూడు అడుగులు ముందుకు.. ఆరు అడుగులు వెనక్కు అన్న చందంగా మారుతున్నాయి.ఏపీ జీవనాడి పోలవరం పనులు మూడు అడుగులు ముం దుకు.. ఆరు అడుగులు వెనక్కు అన్న చందంగా మారుతున్నాయి. ప్రాజెక్టులో కీలకమైన డయా ఫ్రంవాల్ నిర్మాణానికి ఇటీవల ఓకే చెప్పిన కేంద్ర జల సంఘం రెండు రోజుల్లోనే తన మనసు మార్చుకుంది. నిర్మాణ సంస్థ బావర్ ప్రతిపాదించిన టీ-5 ప్లాస్టిక్ మిశ్రమాన్ని వాడొద్దని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. అంతర్జాతీయ నిపుణులు ప్రతిపాదించిన టీ-16 మిశ్రమంపైనా కేంద్ర జల సంఘం సందిగ్ధావస్థేనే ఎదుర్కొంటోంది. దీంతో డయాఫ్రంవాల్ నిర్మాణానికి ఏ కాంక్రీటు వాడాలనే విషయమై అయోమయ పరిస్థితి నెలకొంది.

# కాపులపై కూటమి స్టాండ్ కు జోగయ్య డెడ్ లైన్.. తెరపైకి పవన్ మాట!

**అమరావతి :** కాపు రిజర్వేషన్స్ కి సంబంధించి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు హరిరామ జోగయ్య లేఖ రాశారు.ఏపీలో గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో కాపు సంక్షేమ శాఖ అధ్యక్షుడు, మాజీ మంత్రి చేగొండి హరిరామ జోగయ్య రాసిన బహిరంగ లేఖలు తీవ్రస్థాయిలో హాల్ చల్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కాపు రిజర్వేషన్స్ కి సంబంధించి తన ఆమరణ నిరాహార దీక్ష సమయంలో ఇచ్చిన మాటను పవన్ నిలబెట్టుకోవాలని ఓ లేఖ రాశారు.అవును... కాపు రిజర్వేషన్స్ కి సంబంధించి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు హరిరామ జోగయ్య లేఖ రాశారు. ఈ లేఖలో 08-03-2019న టీడీపీ హయాంలో ఇచ్చిన జీవో నెంబర్ 45తో చట్టం నెంబర్ 14 ప్రకారం ఎకనామిక్ వీకర్ సెక్షన్ (ఈడబ్ల్యూఎస్) కోటాలో కాపులకు 5 శాతం రిజర్వేషన్స్ కల్పించడం జరిగిందని జోగయ్య గుర్తు చేశారు.అయితే... తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ



ప్రభుత్వం కాపుల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని.. ఆ ఐదు శాతం రిజర్వేషన్ ను అమలు చేయలేదని.. ఈ సమయంలో.. కాపులకు ఈ డబ్ల్యూఎస్ కోటాలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ కాపు సంక్షేమ సేన హైకోర్టును ఆశ్రయించిందని తెలిపారు.అయితే... ఈ పిటిషన్ కు గత వైసీపీ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేస్తూ.. 5 శాతం రిజర్వేషన్ అమలు చేయకూడదని అభ్యంతరం తెలిపిందని అన్నారు. ఈ సమయంలో కూటమి ప్రభుత్వం ఈ మేరకు ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందిగా హైకోర్టులో రివైజ్ కౌంటర్ దాఖలు చేయాలని కోరారు.ఎందుకంటే... డిసెంబర్ 4న హైకోర్టులో జరిగిన విచారణలో గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్ నే సమర్ధిస్తూ ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ప్రస్థావించారని.. ఈ క్రమంలో ఈనెల 28న న్యాయస్థానంలో తదుపరి విచారణ జరగనుందని.. ఈ లోపు కూటమి ప్రభుత్వం కాపు రిజర్వేషన్స్ పట్ల తమ స్టాండ్ ఏమిటో చెప్పాలని జోగయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా... గతంలో చంద్రబాబు కాపులకు కల్పించిన ఐదు శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని కోరారు. గతంలో తాను ఈ విషయంపై నిరాహార దీక్ష చేసినప్పుడు ఈ అంశంపై కలిసి పని చేద్దామని, దీక్ష విరమించాలని తనకు ఇచ్చిన మాటను పవన్ నిలబెట్టుకోవాలని జోగయ్య తాజా లేఖలో పేర్కొన్నారు.

# చంద్రబాబుకు మైదుకూరు విష్ణ వందన వినతులు.. 24 గంటల్లో ఫలితం వచ్చేసింది

**అమరావతి :** తాజాగా అలాంటి ఉదంతమే మరొకటి చెప్పాలి. వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరులో ఇటీవల పర్యటించిన సందర్భంగా చంద్రబాబు.. అక్కడ విష్ణుప్రియ అనే మహిళ ఇంటికి వెళ్లారు.గత ఎన్నికల్లో బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఏపీ సీఎం చంద్రబాబులో మార్పు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. అంతకు ముందు ఐదేళ్లు ప్రతిపక్ష నేతగా వ్యవహరించిన వేళలో ఆయనకు ఎదురైన చేదు అనుభవాలు ఆయన తీరును మార్చేసినట్లుగా చెప్పాలి. సందర్భం ఏదైనా.. తన నోటి నుంచి హామీ వచ్చినంతనే సూపర్ స్పీడ్ తో జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తాజాగా అలాంటి ఉదంతమే మరొకటి చెప్పాలి. వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరులో ఇటీవల పర్యటించిన సందర్భంగా చంద్రబాబు.. అక్కడ విష్ణ వందన అనే మహిళ ఇంటికి వెళ్లారు.స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా విష్ణ వందన ఇంటికి వెళ్లారు. ఆమె ప్రత్యేకత ఏమంటే.. తడిపొడి చెత్తను వేరు చేయటం.. చెత్తతో సంపదను క్రియేట్ చేస్తూ.. ఇంటి ఆవరణలో కూరగాయల సాగు చేస్తున్న ఆమెను చంద్రబాబు అభినందించారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించటంతో పాటు.. తమకు సాయం చేయాలని కోరుతూ వినతిపత్రాల్ని అందజేశారు. ఆ ఫ్యామిలీ నుంచి మొత్తం ఆరు వినతులు రాగా.. రెండింటిని 24 గంటల్లోనే నెరవేర్చటం ఆసక్తికరంగా మారింది.విష్ణ వందన మామకు పింఛను మంజూరు చేయటంతో పాటు..


ఆమె భర్త వీరప్రసాద్ కు ఉపాధి కోసం వెల్డింగ్ మిషన్ ను పంపిణీ చేశారు. అనారోగ్యంతో ఉన్న ఆమె తోడికోడలు ఉమాలక్ష్మీదేవికి ఇంటి వద్దే చికిత్స అందజేశారు. ఇక.. ఆమె కోరిన ఉద్యోగం.. తోడికోడలు ఉమా లక్ష్మీదేవి భర్తకు వాహనాన్ని కొనేందుకు ఆర్థిక సాయం.. సుబ్బారాయుడి కుమార్తె కుమారుడు నీరజ్ చంద్ కు జాబ్ విషయాల్ని వెంటనే పరిష్కరించేలా చర్యలు



తీసుకోవాలని కలెక్టర్ శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం కలెక్టర్ చొరవ తీసుకొని.. సీఎం ఇచ్చిన హామీలు నెరవేర్చిన తీరు ఆసక్తికరంగా మారాయి.గతానికి భిన్నంగా సూపర్ స్పీడ్ తో సమస్యలకు పరిష్కారాలు లభించటం చంద్రబాబు ఇమేజ్ ను పెంచుతుందని చెప్పాలి.

# జమ్ముూకాశ్మీర్‌లో అంతుచిక్కని మరణాలపై విచారణ.. మెట్లబావి దగ్గర భద్రతా సిబ్బంది మోహరింపు

**జమ్ముూకాశ్మీర్:**జమ్ముూకాశ్మీర్‌లోని మారుమూల గ్రామంలో మూడు కుటుంబాలకు చెందిన 17 మంది స్వల్ప వ్యవధిలోనే మృత్యువాత చెందడం సంచలనంగా మారింది జమ్ముూకాశ్మీర్‌లోని మారుమూల గ్రామంలో మూడు కుటుంబాలకు చెందిన 17 మంది స్వల్ప వ్యవధిలోనే మృత్యువాత చెందడం సంచలనంగా మారింది. ఈ మరణాలకు గల కారణాలు ఇప్పటివరకు తెలియలేదు. దీనిపై అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. మరోవైపు ఈ మరణాలకు కారణంగా భావిస్తున్న మెట్ల బావి సమీప ప్రాంతాన్ని అధికారులు సీజ్ చేశారు.బావిలోని నీటిలో పురుగులు మందుల ఆనవాళ్లు కనిపించినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే మెట్ల బావి దగ్గర 24 గంటలు భద్రతా సిబ్బందిని అధికారులు మోహరించారు. రాజోలి జిల్లాలోని భాదల్ గ్రామంలోని మెట్ల బావికి కంచె ఏర్పాటు చేయాలని, ముగ్గురు భద్రతా సిబ్బందిని 24 గంటలపాటు అక్కడ మొహరించాలని అదనపు డిప్యూటీ కమిషనర్ దిల్ మీర్ ఆదేశించారు. బాదల్ గ్రామంలోని బావి



నుండి సేకరించిన నీటి నమూనాలలో పురుగుల మందుల ఉనికిని నిర్ధారించారు. దీంతో ఆ మెట్ల భావిని మూసివేయాలని నిర్ణయించారు.ఈ మెట్ల బావిలో నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరూ వినియోగించకూడదని అదనపు డిప్యూటీ కమిషనర్ దిల్ మీర్ ఆదేశించారు. బాధల్ గ్రామంలో మరణాలకు గల కారణాన్ని తెలుసుకునేందుకు అంతర్ మంత్రిత్వ బృందాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదేశించారు. కాగా జమ్మూలోని ఎస్ఎంజిఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహమ్మద్ అస్లాం కుమార్తె యాస్మిన్ కౌసర్ కూడా అంతుచిక్కని వ్యాధితో మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు.డిసెంబర్ 7-12 తేదీలు మధ్య గ్రామంలోని రెండు కుటుంబాలకు చెందిన తొమ్మిది మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఇటీవల జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జమ్ము కాశ్మీర్ ఆరోగ్యశాఖతోపాటు ఇతర విభాగాలు ఈ మరణాలపై దర్యాప్తు చేస్తున్నాయని వెల్లడించారు. అయితే, ఈ మరణాలకు ఖచ్చితమైన కారణం ఇంకా తెలివి రాలేదన్నారు. బాధితులు తొలుత జ్వరం, తలనొప్పి, వికారం, స్పృహ కోల్పోవడం లాంటి సమస్యలతో ఆసుపత్రికి వచ్చారని, చికిత్స పొందుతూ కొద్ది రోజులకే మృతి చెందారని మనోజ్ సిన్హా వివరించారు. ఈ రాష్ట్రంలో సంకలనంగా మారిన ఈ వ్యవహారంపై ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది. ఈ విచారణ నేపథ్యంలోనే మరణానికి కారణంగా భావిస్తున్న మెట్ల బావి వద్ద సిబ్బందిని మోహరించారు.

# లోకేష్ డిప్యూటీ సీఎం అవ్వాలంటే... పవన్ సీఎం అవ్వాల్సిందేనా..?



**అమరావతి :** దీనిపై తాజాగా జనసేన నేతలు స్పందిస్తున్నారు. ఇందులో భాగంగా స్పందించిన కిరణ్ రాయల్.. ఈ వ్యవహారంపై సంచలన వ్యాఖ్యలు చేశారు.ఏపీ రాజకీయాల్లో ఓ ఆసక్తికరమైన చర్చ తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ తరుపున నారా లోకేష్ ని ఉప ముఖ్యమంత్రి చేయాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఈ మేరకు కడప జిల్లాకు చెందిన టీడీపీ నేత శ్రీనివాసులు రెడ్డి ఈ విషయాన్ని మొట్టమొదటిసారిగా ప్రతిపాదించారని అంటున్నారు.అనంతరం పలువురు టీడీపీ నేతలు ఈ ప్రతిపాదనను బలపరుస్తూ మీడియా ముందు స్పందిస్తున్నారు.. సోషల్ మీడియాలో పలు పోస్టులు పెడుతున్నారు. ఈ మేరకు టీడీపీ భవిష్యత్తుపై కార్యకర్తలకు సరైన క్లారిటీ ఇచ్చే క్రమంలో నారా లోకేష్ ను ఉప ముఖ్యమంత్రి చేయాలని పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు స్పందిస్తున్నారు.ఇందులో భాగంగా... తెలుగుదేశం పార్టీ తరుపున ఏపీకి ఉప ముఖ్యమంత్రిగా నారా లోకేష్ ను ఎంపిక చేయాలని.. జగన్ సీఎం కావాలని, పవన్ కళ్యాణ్ కూడా సీఎం కావాలని ఆయా పార్టీల కార్యకర్తలు ఎలాగైతే కోరుకుంటారో.. అదేవిధంగా టీడీపీ కార్యకర్తలు కూడా లోకేష్ ఉప ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని పిఠాపురం టీడీపీ నేత వర్మ చెబుతున్నారు.దీంతో... ఈ విషయం ఒక్కసారిగా ఏపీ రాజకీయాల్లో వైరల్ గా మారింది. అయితే... ఇదంతా పవన్ కు చెక్ పెట్టడానికి చంద్రబాబు చేస్తున్న వ్యూహాల్లో భాగం అనే కామెంట్లు విపక్షాల నుంచి వినిపిస్తున్నాయని అంటున్నారు. దీనిపై తాజాగా జనసేన నేతలు స్పందిస్తున్నారు. ఇందులో భాగంగా స్పందించిన కిరణ్ రాయల్.. ఈ వ్యవహారంపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

అవును... ఏపీలోని కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ తరుపున ఏపీకి ఉప ముఖ్యమంత్రిగా నారా లోకేష్ ను ఎంపిక చేయాలనే ప్రతిపాదన తెరపైకి రావడంతో.. టీడీపీ నేతలు ఈ ప్రతిపాదనకు బలం చేకూరుస్తూ కామెంట్లు చేస్తున్నారు. ఈ సమయంలో స్పందించిన జనసేన నేత కిరణ్ రాయల్... కడప జనసేన నుంచి సరికొత్త ప్రతిపాదన తెరపైకి తెచ్చారు.ఇందులో భాగంగా... కడప జనసేన తరుపున తాము కూడా పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని.. నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి అవ్వాలని.. చంద్రబాబు కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లాలని తాము కూడా అనుకుంటున్నట్లు తెలిపారు. ఆ విధంగా చంద్రబాబు కేంద్రంలో.. పవన్ సీఎంగా.. లోకేష్ ఉప ముఖ్యమంత్రిగా ఉండాలని తమకోరిక అని అన్నారు.


# ట్రంప్ ప్రమాణంలో 'నాజీ సెల్యూట్'.. చేసింది అపర కుబేరుడు

**అమెరికా:**అంతా బాగానే ఉన్నా ట్రంప్ ప్రమాణ స్వీకారంలో మస్క్ చేసిన ఓ పని మాత్రం అందరినీ ఆశ్చర్యపరిచింది.అసలే ఆయన వివాదాస్పద నాయకుడు.. ఆయనకు తోడు వివాదాస్పద అపర కుబేరుడు.. అసలు వీరిద్దరి కాంబినేషనే ఆశ్చర్యం అంటే.. ప్రభుత్వంలోనూ భాగస్వామ్యం. ఇదంతా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. టెస్లా అధినేత ఎలాన్ మస్క్ గురించి.అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ సోమవారం ప్రమాణం చేసిన సందర్భానికి మస్క్ కూడా హాజరయ్యారు. అయితే, అక్కడ ఆయన అత్యుత్సాహం వివాదానికి దారితీసింది.ట్రంప్ పై గత జూలైలో హత్యాయత్నం అనంతరం.. ఆయన కోలుకుని సాగించిన ప్రచారంలో మస్క్ హడావుడి చేశారు. మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (మాగా) టోపీ ధరించి డ్యాన్స్ చేశారు.ట్రంప్ గెలుపుతో.. మస్క్ కు అమెరికా వ్యవస్థను ప్రక్షాళన (డోజ్) చేసే కీలక బాధ్యతలు అప్పగించారు. ఈ టీమ్ లో ప్రవాస భారతీయుడు వివేక్



రామస్వామి కూడా ఉన్నారు. దీంతోనే ట్రంప్ సర్కారులో మస్క్ కు ప్రాధాన్యం దక్కుతుందని స్పష్టమైంది.అయితే, అంతా బాగానే ఉన్నా ట్రంప్ ప్రమాణ స్వీకారంలో మస్క్ చేసిన ఓ పని మాత్రం అందరినీ ఆశ్చర్యపరిచింది. వాస్తవానికి ట్రంప్ ప్రమాణంలో మస్క్ ప్రత్యేక ఆకర్షణ. ఈ క్రమంలో హాజరైన ప్రముఖులు, నాయ కుల్లోల జోష్ నింపే ప్రయత్నంలో చేసిన ప్రయత్నం అభాసు పాలైంది.ట్రంప్ ప్రమాణం చేసిన వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ వన్ అరేనాలో మస్క్ మాట్లాడుతూ.. బ్యాక్ టు బ్యాక్ నాజీ సెల్యూట్ చేయడం వివాదానికి దారి తీసింది. ఈ వీడియోను తన సొంత సంస్థ 'ఎక్స్' ఖాతాలో మస్క్ పోస్ట్ చేశారు. కానీ, వివాదం రేగడంతో సర్దుకున్నారు. పాత ట్వీట్ ను రీ ట్వీట్ చేయగా.. అందులో నాజీ సెల్యూట్ లేదు.ఏమిటీ నాజీ సెల్యూట్?ట్రంప్ ప్రమాణంలో మస్క్ నాజీ సీగ్ హీల్ సెల్యూట్ చేశారు. ఇది జర్మనీ నియంత హిట్లర్ సైన్యం సెల్యూట్. దీంతోనే మస్క్ పై యూజర్లు మండిపడ్డారు. అమెరికాకు ఎన్నికవని అధ్యక్షుడు అంటూ ట్రోల్ చేశారు. అయితే, నష్టం జరుగుతోందని గమనించి మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్ సంస్థ.. "మీడియా మిమ్మల్ని తప్పుదారి పట్టిస్తోంది.. మస్క్ ఎప్పుడూ నాజీ సెల్యూట్ చేయలేదు" అని వివరణ ఇచ్చుకుంది.


# ఈ టీడీపీ ఎన్నారై కన్వీనర్ ఫేక్ చేసిన నేరాలు చూస్తే తగులుతుంది షాక్!



**శ్రీసత్యసాయి జిల్లా:** నకిలీ బ్యాంక్ రిసీప్ట్ లు పంపించి, సాయం అందేసింది అన్నట్లుగా నమ్మబలికేవాడు. అనంతరం.. బ్యాంక్ మేనేజర్ లా ఫోన్ చేసేవాడు.తెలుగుదేశం పార్టీ ఎన్నారై కన్వీనర్ నంటూ పెద్ద ఎత్తున ప్రజలను మోసగించిన ఓ సైబర్ నేరగాడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఇతడు సాగించిన దందా.. దాన్ని ఎగ్జిక్యూట్ చేసిన విధానం.. ఇబ్బందుల్లో ఉన్న ప్రజల నుంచి చాకచక్యంగా దోచుకున్న సొమ్ము లెక్క ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.అవును... శ్రీసత్యసాయి జిల్లా రాచువారిపల్లెకు చెందిన కోండూరి రాజేష్ (34) అనే వ్యక్తి ఎక్స్ వేదికగా వైద్య చికిత్సల కోసం ఆర్థికసాయం చేస్తామంటూ పోస్టులు పెట్టేవాడు. దీనికోసం హెల్ప్ ఎట్ నారా లోకేష్, హెల్ప్ ఎట్ సీబీఎన్, హెల్ప్ ఎట్ పవన్ కల్యాణ్ వంటి హ్యాష్ ట్యాగ్ లను ఉపయోగించేవాడు. దీంతో... ప్రజలు నమ్మేవారు!ఈ సమయంలో వైద్య చికిత్సల కోసం ఆర్థిక సాయం అవసరమైనవారి వివరాలను తొలుత సేకరించిన రాజేష్.. అమెరికాకు చెందినదిగా కనిపించే ఫోన్ నెంబర్ తో వాట్సప్ లో వారిని సంప్రదించేవాడు. ఈ సందర్భంగా తనను తాను టీడీపీ ఎన్నారై కన్వీనర్ గా పరిచయం చేసుకునేవాడు.. వారి వైద్య చికిత్సల కోసం సాయం చేస్తామని నమ్మబలికేవాడు.ఈ క్రమంలో.. వారికి మరింత నమ్మకం కలిగించే కార్యక్రమాల్లో భాగంగా.. తన వాట్సప్ డీపీగా నారా లోకేష్ ఫోటో పెట్టుకునేవాడు. ఈ సమయంలో... నకిలీ బ్యాంక్ రిసీప్ట్ లు పంపించి, సాయం అందేసింది అన్నట్లుగా నమ్మబలికేవాడు. అనంతరం.. బ్యాంక్ మేనేజర్ లా ఫోన్ చేసేవాడు. విదేశాల నుంచి వస్తున్న సొమ్ము మీ అకౌంట్ లో జమ అవ్వాలంటే చార్జీలు పంపాలని చెప్పేవాడు.దీంతో... నిజమని నమ్మిన బాధితుల్లు అడిగిన సొమ్మును అతడి బ్యాంక్ అకౌంట్ లో జమ చేసేవారు. ఈ క్రమంలో ప్రస్తుతానికి వెలుగులోకి వచ్చిన తొమ్మిది వ్యవహారాల్లో రూ.54.34 లక్షల మేర ప్రజల నుంచి కొల్లగొట్టాడు.

# కాకినాడ పోర్టులో వాటాలు తిరిగిచ్చేసిన అరబిందో? చక్రం తిప్పిన కేవీ రావు

**కాకినాడ :**కాకినాడ పోర్టులో కేవీ రావుకు చెందిన వాటాలను తిరిగి ఆయనకే అప్పగిస్తూ అరబిందో సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది.కాకినాడ సీపోర్టు వాటాల బదిలీ కీలక మలుపు తిరిగింది. తనను బెదిరించి పోర్టులో వాటాలు తీసుకున్నారని వైసీపీ నేతలు విజయసాయిరెడ్డి, వైవీ విక్రాంత్ రెడ్డి, అరబిందో శరత్ చంద్రారెడ్డిలపై ఫిర్యాదు చేసిన పోర్టు యజమాని కేవీ రావు చాకచక్యంగా వ్యవహరించి తన వాటాలను తిరిగి దక్కించుకున్నారు. ఈ వ్యవహారంపై సీఐడీ కేసు నమోదు చేయడం, ఈడీ రంగంలోకి దిగడంతో పోర్టులో వాటాలు దక్కించుకున్న అరబిందో కూడా వెనక్కి తగ్గి కేవీ రావుకు చెందిన వాటాలను తిరిగి ఇచ్చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే కాకినాడ సెజ్ వాటాలను మాత్రం అరబిందో అట్టే పెట్టుకున్నట్లు చెబుతున్నారు.కాకినాడ పోర్టులో కేవీ రావుకు చెందిన వాటాలను తిరిగి ఆయనకే అప్పగిస్తూ అరబిందో సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఓ ప్రముఖుడి మధ్యవర్తిత్వంతో ఇరుపక్షాల మధ్య రాజీ కుదిరినట్లు చెబుతున్నారు. దీంతో మూడు రోజుల క్రితం గుట్టుచప్పుడు కాకుండా వాటాల బదిలీ పూర్తయినట్లు సమాచారం. వాటాల బదిలీపై సీఐడీ, ఈడీ దర్యాప్తు జరుపుతున్న వేళ.. దర్యాప్తు సంస్థలు లోతుగా



విచారణ జరిపితే ఏం జరుగుతుందోనన్న ఆందోళనతో వాటాలను వదులుకోడానికి అరబిందో సిద్ధపడిందని అంటున్నారు.ప్రతిష్ఠాత్మక సంస్థ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకున్న అరబిందో యాజమాన్యం ఈడీ విచారణపై అప్రమత్తంగా వ్యవహరించినట్లు చెబుతున్నారు. మనీలాండరింగ్ వ్యవహారంలో ఈడీ అభియోగాలు నమోదు చేస్తే సంస్థ ప్రతిష్ఠ దెబ్బతింటుందని అరబిందో యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేసిందని అంటున్నారు. దీంతో ఈ పరిస్థితిని తనకు అనుకూలంగా మార్చుకునేలా కేవీ రావు పావులు కదిపారని సమాచారం. దీంతో కొందరు ఉన్నతస్థాయి వ్యక్తులు ఇరువర్గాల మధ్య రాజీప్రయత్నాలు మొదలుపెట్టి విజయవంతం చేశారని అంటున్నారు.అప్పట్లో రూ.2,500 కోట్ల విలువైన 2.15 కోట్ల షేర్లను రూ.494 కోట్లకు తీసుకున్నారని సీపోర్టు యజమాని కేవీ రావు ఆరోపించారు. అదేవిధంగా 8 వేల ఎకరాల కాకినాడ సెజ్ భూములు అరబిందో సొంతం చేసుకుందని ఫిర్యాదు చేశారు. అయితే రాజీలో భాగంగా అరబిందో పేరున ఉన్న 2.15 కోట్ల బదిలీ తిరిగి కేవీ రావుకు బదిలీ చేశారు. ఇందుకు ప్రతిగా కాకినాడ సెజ్ భూములను అరబిందోకు వదిలేయాలని నిర్ణయించినట్లు సమాచారం. అయితే సెజ్ భూములు మాత్రం వదులుకునేది లేదని కేవీ రావు పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. గతంలో అరబిందో తనకు ఇచ్చిన రూ.494 కోట్ల రూపాయలను కేవీ రావు తిరిగి ఇచ్చేశారని చెబుతున్నారు. ఇక రూ.1104 కోట్ల విలువైన కాకినాడ సెజ్ భూములు రూ.12 కోట్లకు తీసుకున్నారనే వివాదం ఇంకా పెండింగులో ఉన్నట్లు చెబుతున్నారు. సీపోర్టుకు స్టాక్ ఎక్ఛేంజీతో సంబంధం లేకపోవడంతో గుట్టుచప్పుడు కాకుండా ఈ వ్యవహారం సాగిపోయింది. అయితే ఈ డీల్ పై సీఐడీ, ఈడీ ఎలా స్పందిస్తాయో వేచిచూడాలి.

# కొత్త రేషన్ కార్డు లిస్టులో మీ పేరు లేదా.. అయితా ఇలా చేయండి



**హైదరాబాద్, జనవరి 21:** తెలంగాణలో చాలా సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు వారి ఎదురు చూపులు ఫలించేలా కొత్త రేషన్‌కార్డులను జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందాలంటే ఈ రేషన్ కార్డులు ఎంతో కీలకం. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులకు ఎంపికైన వారి జాబితా విడుదలకానుంది. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలైంది కూడా. అయితే పలు చోట్ల కొత్త రేషన్ కార్డుల జాబితా లీకులు అవడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జాబితాల్లో తమ పేర్లు లేవని టెన్షన్ పడుతున్నారు.అయితే జాబితాలో పేర్లు లేకపోయినా ఎలాంటి ఆందోళన అవసరం లేదని.. మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని ఇప్పటికే మంత్రులు సూచిస్తున్నారు. ఈ ప్రక్రియ నిరంతం కొనసాగుతుందని తెలిపారు. అలాగే గ్రామాల్లో జరిగే గ్రామ సభలో కొత్త రేషన్ కార్డులకు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. నేటి నుంచి (జనవరి 21) నుంచి జనవరి 24 వరకు కొత్త రేషన్ కార్డుల కోసం గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే అనేక మంది తమ కుటుంబ సభ్యులను రేషన్ కార్డుల్లో జత చేసేందుకు దరఖాస్తున్న చేసుకున్న విషయం తెలిసిందే. మొత్తం 12,07,558 దరఖాస్తుల్లో...18,00,515 మందిని అర్హులుగా గుర్తించి రేషన్ కార్డుల్లో జోడిస్తున్నట్లు అధికారులు తెలిపారు.గ్రామ సభల్లో దరఖాస్తులు...అలాగే నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ కోసం గ్రామ, బస్తీ సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈరోజు నుంచి 24 వరకు గ్రామ సభలను నిర్వహించనున్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం రాష్ట్రవ్యాప్తంగా 11,65,052 మందికి సంబంధించిన 6,68,309 కార్డుల సమాచారాన్ని సిద్ధం చేసినట్లు సీఎస్ శాంతి కుమారి తెలిపారు. ఈరోజు నుంచి జరిగే గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకోవాలని సీఎస్ చెప్పారు. అలాగే మరో 1.36 కోట్ల మందికి సంబంధించిన 41.25 లక్షల కార్డుల సమాచారాన్ని అవసరాన్ని బట్టి వెల్లడిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, అడ్రస్, ఫోన్ నంబర్, కులానికి సంబంధించిన వివరాలు నమోదు చేయాలని సూచించారు.జాబితాలో పేరు లేని వారు...కొత్త రేషన్ కార్డు జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలి. వారు సమర్పించిన వివరాల ఆధారంగా అధికారులు వాటిని పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను అందజేస్తారు. నగరాలు, పట్టణాల్లో కూడా గ్రామ సభలు ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు సామాజిక కులగణలో అనేక మంది తమ రేషన్ కార్డులు లేదని చెప్పడంతో ఎన్యూమరేటర్లు వాటిని నమోదు చేసుకుని పై అధికారులకు పంపించారు. కులగణన సందర్భంగా రేషన్ కార్డుల సమస్యలు బయటపడ్డాయి.

# రియల్ ఎస్టేట్ బ్రోకర్ పై చేయి చేసుకున్న ఎంపీ ఈటల రాజేందర్



**మేడ్చల్ మల్కాజిగిరి :** రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేయి చేసుకోవడం సంచలనంగా మారింది. జిల్లాలోని పోచారం మున్సిపాలిటీ ఏకశిల నగర్‌లో ఎంపీ పర్యటించారు. ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్ పేదల భూములు కబ్జా చేసి ఇబ్బందులు పెడుతున్నారని ఎంపీకి విన్నవించారు. ఈ నేపథ్యంలో పేదల భూములు కబ్జా చేయడంతో ఆగ్రహించిన రాజేందర్ స్థిరాస్తి వ్యాపారిపై దాడి చేశాడు. ఇదే సమయంలో ఎంపీ అనుచరులు, బాధితులు సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారిపై దాడికి పాల్పడ్డారు. కాగా, రద్దయిన ఏకశిల వెంచర్లో రియల్ బ్రోకర్స్ అమాయక ప్రజలకు ప్లాట్లు అమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ ఈటల బ్రోకర్లపై చేయి చేసుకున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# గణతంత్ర వేడుకల ముందు ఢిల్లీలో ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్..

**ఢిల్లీ:**భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ముందు దేశ రాజధాని ఢిల్లీలో ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్ నిర్వహిస్తున్నారు. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌ఈ రిహార్సల్స్ జరుగుతున్నాయి. వాయుసేనకు చెందిన యుద్ధ విమానాలు, హెలిక్యాప్టర్‌లు, విమానాలతో ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది చేస్తున్న విన్యాసాలు అబ్బురప ౕరుస్తున్నాయి. ప్రతి ఏడాది రిపబ్లిక్ డే వేడుకలకు ముందు



ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.అదేవిధంగా ప్రతి ఏడాది ఒక విదేశీ అధినేతను భారత రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా ఆహ్వానించడం కూడా ఆనవాయితీగా కొనసాగుతున్నది. కరోనా సమయంలో రెండేళ్లు తప్ప ఈ ఆనవాయితీకి ఎప్పుడూ బ్రేక్ పడలేదు. ఈసారి గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో చీఫ్ గెస్టుగా వస్తున్నారు.

రిపబ్లిక్ డే వేడుకలకు ముందు కర్తవ్యపథ్‌లో నిర్వహిస్తున్న ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్‌కు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.

# ఛత్తీస్‌గఢ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్.. 16కి చేరిన నక్సల్స్ మృతుల సంఖ్య



**ఛత్తీస్‌గఢ్:**ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. కులారీ ఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య మంగళవారం ఉదయం కూడా ఎదురుకాల్పులు జరిగాయి. రెండు రోజులుగా కొనసాగుతున్న ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 16 మంది మావోలు హతమయ్యారు.సోమవారం జరిగిన ఆపరేషన్‌లో.. ఇద్దరు మహిళా నక్సలైట్లు మృతిచెందగా, ఓ కోబ్రా జవాన్ గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే సోమవారం రాత్రి, మంగళవారం తెల్లవారు జామున .. మెయిన్‌పుర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 14 మంది మృతిచె ందారు. దీంతో నక్సల్స్ మృతుల సంఖ్య 16కు చేరినట్లు పోలీసులు వెల్లడించారు.మృతుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ నేత జయరాం అలియాస్ చలపతి కూడా ఉన్నారు. అతడిపై కోటి రూపాయల నజరానా ఉన్నట్లు గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రకీచా తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన నక్సల్స్ మృతదేహాలను గుర్తిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర సరిహద్దుల్లో ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా జనవరి 19వ తేదీన కులరీ ఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ మొదలైందన్నారు. సోమవారం జరిగిన ఎన్‌కౌ ంటర్ ప్రదేశం నుంచి భారీ స్థాయిలో ఫైర్‌ఆర్మ్స్, అమ్యూనిషన్, ఐఈడీలు, సెల్ఫ్ లోడింగ్ రైఫిళ్లు రికవరీ చేసినట్లు చెప్పారు. ఇక ఇప్పటి వరకు ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో 40 మంది నక్స్ల మృతి చెందారు. గత ఏడాది భద్రతా దళాలు వేర్వేరు ఘటనల్లో 219 మంది నక్సల్స్‌ను హతమార్చాయి.

# స్కీయింగ్ రిసార్టు హోటల్‌లో అగ్నిప్రమాదం.. 10 మంది మృతి, 32 మందికి గాయాలు

**టర్కీ:** టర్కీలోని స్కీయింగ్ రిసార్టు హోటల్‌లో అగ్నిప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో 10 మంది మృతిచెందగా, 32 మంది గాయపడ్డారు. బోలో ప్రావిన్సులో ఉన్న గ్రాండ్ కర్తాల్ హోటల్‌లో ప్రమాదం జరిగింది. 12 అంతస్తులు ఉన్న ఆ హోటల్‌లో తెల్లవారుజామున 3.30 నిమిషాలకు అగ్నిప్రమాదం జరిగింది. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపడుతున్నారు. హోటల్ మంటల నుంచి తప్పించుకునే క్రమంలో దూకిన ఇద్దరు



బాధితులు కూడా మృతిచెందారు.ప్రమాద సమయంలో హోటల్ కస్టమర్లు కొందరు బెడ్ షీట్లు, బ్లాంకెట్ల సాయంతో రూమ్‌ల నుంచి కిందకు వచ్చే ప్రయత్నంచేశారు. హోటల్‌కు నిప్పు అంటుకున్న సమయంలో.. 234 మంది గెస్టులు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. నిద్రలో ఉన్నప్పుడు నిప్పు అంటుకున్నదని, వెంటనే బయటకు పరుగులు తీశామని ఓ స్కీయింగ్ ఇన్‌స్ట్రక్టర్ తెలిపారు.హోటల్ గదుల్లో పొగ కమ్ముకుపోవడంతో..

గెస్టులు ఫైర్ ఎస్కేప్‌ను లొకేట్ చేయడం కష్టంగా మారిందన్నారు. హోటల్‌కు చెందిన రూఫ్‌తో పాటు టాప్ ఫ్లోర్లు కూడా అగ్నిప్రమాదంలో ఆహుతయ్యాయి. గ్రాండ్ కర్తాల్ హోటల్‌లో మొత్తం 161 రూమ్‌లు ఉన్నాయి. దేశ రాజధాని ఇస్తాంబుల్‌కు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొరొగ్లు పర్వతాల్లో స్కీయింగ్ రిసార్టు ఉన్నది.స్కూళ్లకు సెమిస్టర్ సెలువులు ఇవ్వడంతో.. రిసార్టులన్నీ పూర్తిగా గెస్టులతో నిండిపోయాయి. ప్రమాదం జరిగిన హోటల్ వద్దకు 30 ఫైర్ ట్రక్కులు, 28 అంబులెన్సులను పంపారు.

# కేటీఆర్ ఫొటో చూస్తేనే.. మంత్రి వెంకటరెడ్డికి వెన్నులో వణుకుపుడుతున్నది : జగదీష్ రెడ్డి

**సూర్యాపేట :** నల్లగొండ జిల్లాలో పోలీస్, కాంగ్రెస్ గుండాల రాజ్యం నడుస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సహా పార్టీ శ్రేణుల అరెస్ట్ పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మంత్రి వెంకట్ రెడ్డికి కేటీఆర్ ఫోబియా పట్టుకుంది.



కేటీఆర్ ఫొటోచూసినా గులాబీ రంగు చూసినా వెంకట్ రెడ్డికి బయమవుతున్నదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ఫ్లెక్సీలను వదిలి కావాలనే మున్సిపాలిటీ అధికారులు బీఆర్ఎస్ ఫ్లెక్సీలు చించేశారు.మంత్రి వెంకట్ రెడ్డి సోయిలో లేకుండా ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు.వెంకట్ రెడ్డి మాటలు విని డ్యూటీ చేస్తే అధికారులు ఇబ్బందులు పడుతారన్నారు. పోలీస్ రాజ్యం అమలు చేస్తే చూస్తూ ఊరుకోం. పాలన ఇలానే కొనసాగితే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మంత్రి స్వయంగా ఫోన్ చేసి మాపై కార్యకర్తలను ఉసిగొల్పుతున్నాడు. మున్సిపాలిటీ లో కాంగ్రెస్ నాయకులకు ఏం పని అని ప్రశ్నించారు. చిల్లర దాడులు మమ్మల్ని ఆపలేవన్నారు.కాంగ్రెస్ పాపాల పుట్ట పలుగుతుంది. కాంగ్రెస్ రహిత తెలంగాణా కోసం నల్లగొండ నుంచే ఉద్యమం మొదలవుతుందన్నారు.

# సైఫ్ దాడి కేసు: పోలీసుల కస్టడీలో నిందితుడు ఏం చెప్పాడు?



**ముంబై :** అయితే తాజాగా పోలీసుల విచారణలో అతడు ఒక రెస్టారెంట్‌లో వెయిటర్ ని అని చెప్పినట్టు సమాచారం. అంతేకాదు సైఫ్ పై దాడి చేశానని నేరం చేసినట్లు అంగీకరించినట్టు ముంబై పోలీసులు వెల్లడించారు. సైఫ్ అలీ ఖాన్ కత్తిపోటు ఘటనలో తాజా పరిణామం ఏమిటో తెలుసుకోవాలని ప్రజలు సర్వత్రా ఉత్కంఠగా వేచి చూస్తున్నారు. ముంబై పోలీసులు ఈ ఉదయం థానే నుండి ఈ కేసులో ప్రధాన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన నిందితుడు ఇంతకుముందు సైఫ్ ఖాన్ ఇంట్లో హౌస్ కీపింగ్ పని కోసం వెళ్లాడని కథనాలొచ్చాయి. అయితే తాజాగా పోలీసుల విచారణలో అతడు ఒక రెస్టారెంట్‌లో వెయిటర్ ని అని చెప్పినట్టు సమాచారం. అంతేకాదు సైఫ్ పై దాడి చేశానని నేరం చేసినట్లు అంగీకరించినట్టు ముంబై పోలీసులు వెల్లడించారు. నిందితుడి వేటలో సుమారు 100 మంది పోలీసులు పాల్గొన్నారు. ప్రస్తుతం థానేలో చిక్కిన నిందితుడి విచారణ సాగుతోంది. ఆదివారం మధ్యాహ్నం బాంద్రా మెట్రోపాలిటన్ కోర్టులో హాజరుపరచనున్నారని తెలిపారు. పోలీసు సిబ్బందిలో ఒక అధికారి జాతీయ మీడియాకు ఇచ్చిన వివరాల ప్రకారం....అవును నేనే ఈ నేరం చేసానని అతడు అంగీకరించినట్టు తెలిసింది. ఈరోజు అరెస్టయిన వ్యక్తి విజయ్ దాస్ బంగ్లాదేశ్ జాతీయుడని పేర్కొన్నారు. అతడికి బిజోయ్ దాస్, మొహమ్మద్ ఇలియాస్, బిజె అనే ఇతర పేర్లు ఉన్నాయి. ఆ పేర్లతో ఐడీలు కూడా ఉన్నాయని పోలీసులు గుర్తించారు. అయితే వారు అతడిని మొహమ్మద్ షరీఫుల్ ఇస్లాం షాజాద్ (30) గా గుర్తించారు. ఇది అతడి అసలు పేరు. అతడు తన బంగ్లాదేశ్ మూలాలను దాచడానికి భారతదేశంలోకి ప్రవేశించిన తర్వాత విజయ్ దాస్‌గా పేరు మార్చు కున్నాడు. మొహమ్మద్ షరీఫుల్ ఇస్లాం షాజాద్ బాలీవుడ్ నటుడు సైఫ్ ఖాన్ పై దాడి అనంతరం ఎప్పటికప్పుడు తాను ఉండే చోటును మార్చాడు. సిసిటివి కెమెరాల ద్వారా ఈ విషయం వెల్లడైంది. దాదర్, వర్లి ప్రాంతాలలో అతడు దాక్కున్నాడు. దాడి జరిగిన దా దాపు 70 గంటల తర్వాత దట్టమైన మడ అడవులలో దాక్కున్న సమయంలో అతడు థానేలోని ఘోడ్‌బందర్ ప్రాంతానికి వచ్చి అక్కడ పోలీసులకు పట్టుబడ్డాడు. తనను ఎవరో వెంబడిస్తున్నారని, తనకు దగ్గరగా ఎవరో ఉన్నారని గ్రహించి మొహమ్మద్ భయపడిపోయాడని.. కానీ చివరికి విధి నిర్ణయమైందని, అతడు పట్టుబడ్డాడని పోలీసులు తెలిపారు. పట్టుబడిన నిందితుడిని ముంబై ఖార్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు విచారిస్తున్నారు. ఇద్దరు అనుమానితులపై పోలీస్ వేట :అయితే సైఫ్ పై దాడి కేసులో ఇద్దరు అనుమానితులను పోలీసులు ఛేజ్ చేసారు. థానేలో పట్టుబడిన వ్యక్తి విజయ్ దాస్ కాగా, దుర్గ్‌కు చెందిన ఆకాష్ కనోజీని దుర్గ్‌లోని ఆర్‌పిఎఫ్ పోలీసులు విచారించారు. అయితే కనోజీ నిర్ధోషి. అతడిని పోలీసులు విడిచిపెట్టారు. అతడు విడుదలైన అనంతరం.. తాను నిందితుడిని కాదని, ఎటువంటి నేరం చేయలేదని మీడియాతో పేర్కొన్నాడు. నేను ఏ తప్పు చేయలేదు. నన్ను ఇక్కడికి విచారణ కోసం తీసుకువచ్చారని చెప్పాడు. పోలీసులు కూడా అతడిని అనుమానితుడుగానే పేర్కొన్నారు. ప్రస్తుతం థానేలో దొరికిన విజయ్ దాస్ అలియాస్ మొహమ్మద్ ఇస్లాం అసలు నిందితుడు.

# కేంద్ర ప్రభుత్వ అధికారి స్పీడుకు బ్రేకులు.. తమకేం తెలియదన్న హోంశాఖ




**తిరుపతి:** తిరుపతిలో వరుస సంఘటలపై కేంద్ర ప్రభుత్వానికి చెందిన విపత్తు నిర్వహణ విభాగం అదనపు డైరెక్టర్ సంజీవ్ కుమార్ జిందాల్ సమీక్షిస్తారంటూ కేంద్ర విపత్తు నిర్వహణ డైరెక్టర్ ఆశిష్ గవాయ్ రాసిన లేఖ పెను దుమారం రేపింది.
తిరుపతిలో వరుస సంఘటలపై కేంద్ర ప్రభుత్వానికి చెందిన విపత్తు నిర్వహణ విభాగం అదనపు డైరెక్టర్ సంజీవ్ కుమార్ జిందాల్ సమీక్షిస్తారంటూ కేంద్ర విపత్తు నిర్వహణ డైరెక్టర్ ఆశిష్ గవాయ్ రాసిన లేఖ పెను దుమారం రేపింది. కేంద్ర హోంమంత్రి పర్యటనకు వచ్చిన విపత్తు నిర్వహణ అదనపు డైరెక్టర్ తిరుమల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడంపై రాష్ట్ర ప్రభుత్వం విస్మయం వ్యక్తం చేసింది. దీనిపై కేంద్ర హోంశాఖకు అభ్యంతరం తెలపడంతో కేంద్ర అధికారి సమీక్ష నిలిచిపోయింది. తిరుమల తిరుపతి దేవస్థానం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న స్వయంప్రతిపత్తి సంస్థ. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేదు. గతంలో చాలా సార్లు టీటీడీపై పెత్తనం చేయడానికి కేంద్ర ప్రభుత్వాలు చొరవ చూపినా రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరంతో కుదరలేదు. కానీ, ఇటీవల తిరుమలలో జరిగిన ఘటనలపై సమీక్షకు కేంద్ర అధికారి వస్తారంటూ విపత్తు నిర్వహణ డైరెక్టర్ నుంచి లేఖ రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఉలిక్కి పడింది. టీటీడీపై కేంద్ర పెత్తనమేంటంటూ రాష్ట్ర ప్రభుత్వం సదరు అధికారి కోసం ఆరా తీయగా, కేంద్ర హోంశాఖకు ఆ లేఖతో ఎటువంటి సంబంధం లేదని తేలింది. దీంతో సదరు అధికారి ఓవరాక్షన్ వల్లే టీటీడీకి లేఖ రాశారంటూ కేంద్ర హోంశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారమిచ్చింది. అత్యంత నాటకీయంగా సాగిన ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో ఆసక్తిరేపింది. వైకుంఠ ఏకాదశి దర్శన టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత 13వ తేదీన తిరుమల ఆలయం వెలుపల ఉన్న లడ్డూ కౌంటరులో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. తొక్కిసలాటపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించి న్యాయవిచారణకు ఆదేశించింది. అయితే ఈ సంఘటనపై తమకు ఫిర్యాదులు అందాయని కేంద్ర హోంశాఖ పరిధిలోని విపత్తు నిర్వహణ విభాగం డైరెక్టర్ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడికి లేఖ రాశారు. అంతేకాకుండా తమ సంస్థ అదనపు డైరెక్టర్ సమీక్షిస్తారంటూ ఆ లేఖ ద్వారా సమాచారమిచ్చారు. అయితే టీటీడీ కేంద్ర పరిధిలో లేకపోవడం, టీటీడీలో జరిగిన ప్రమాదాలపై సీబీఐ వంటి సంస్థలు విచారణ చేపట్టకపోవడంతో కేంద్రం జోక్యం చేసుకోలేకపోయింది. ఇదే సమయంలో ఏ కేంద్ర సంస్థ కూడా నేరుగా రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు లేఖలు రాయకూడదు. ఏదైనా, ఏమైనా సమాచారం కావాలంటే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మాత్రమే లేఖ రాయాలి. కానీ, టీటీడీ వ్యవహారంలో అవేమీ జరగలేదు. కనీసం టీటీడీ ఈవోకు కూడా సమాచారమివ్వలేదు. మా అధికారి వస్తారు. సమీక్షిస్తారంటూ చైర్మన్ నాయుడికి లేఖ రావడంపై రాష్ట్ర ప్రభుత్వానికి చిర్రెత్తుకొచ్చింది. హోంశాఖ నుంచి వచ్చిన లేఖపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంబంధిత అధికారులతో చర్చించి తమ అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి ఒక్క అధికారి వచ్చి ఏం చూస్తారు? ఏం సమీక్షిస్తారంటూ నిలదీశారని సమాచారం. దీంతో అసలు విషయం బయటపడింది. తిరుమలలో సమీక్ష కోసం హోంశాఖ తరపున ఏ నిర్ణయం తీసుకోలేదని, విపత్తు నిర్వహణ విభాగం అదనపు డైరెక్టర్ సమీక్ష కూడా ఉండదని స్పష్టం చేస్తూ టీటీడీ ఈవో శ్యామలరావుకు లేఖ పంపారు. వాస్తవానికి విజయవాడ సమీపంలోని కొండపావులూరులో నిర్మించిన ఎన్డీఆర్‌ఎఫ్ భవనాల ప్రారంభానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా వచ్చారు. ఆయన వెంట వచ్చిన విపత్తు నిర్వహణ శాఖ అదనపు డైరెక్టర్ తిరుమలలో శ్రీవారి దర్శనానికి వెళ్లాలని భావించారని, తన పర్యటనకు అధికార ముద్ర వేసుకునేందుకు 'క్రౌడ్ మేనేజ్మెంట్'పై సమీక్ష అంటూ లేఖ పంపారని రాష్ట్ర అధికారులు చెబుతున్నారు. అదనపు డైరెక్టర్ అత్యుత్సాహం, రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరంతో సంజీవ్ కుమార్ జిందాల్ ప్రయత్నాలు బెడిసికొట్టాయని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# దారుణం... పిల్లలకు గంజాయి ఇచ్చి దారుణాలు!



**విజయవాడ :** ఇదంతా గత ప్రభుత్వం పనే అని నేటి ప్రభుత్వ పెద్దలు అంటే.. అధికారంలోకి వచ్చి 7 నెలలు అయినా ఈ తరహా మాటలు ఏమిటో అని పాత ప్రభుత్వ శ్రేణులు స్పందిస్తున్నాయి. గంజాయి విచ్చల విడిగా వ్యాపించిందని.. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా యువత దీనికి బానిసవుతున్నారనే కథనాలు నిత్యం వినిపిస్తూనే ఉన్న సంగతి తెలిసిందే. ఇదంతా గత ప్రభుత్వం పనే అని నేటి ప్రభుత్వ పెద్దలు అంటే.. అధికారంలోకి వచ్చి 7 నెలలు అయినా ఈ తరహా మాటలు ఏమిటో అని పాత ప్రభుత్వ శ్రేణులు స్పందిస్తున్నాయి. ఇక.. గంజాయిని అరికట్టడం కోసం ప్రత్యేక ప్రయత్నాలు చేస్తున్నట్లు ఏపీ హోంమంత్రి అనిత చెబు తున్నారు. ఏది ఏమైనా... ఆరోపణలు, ప్రత్యారోపణల సంగతి అలా ఉంచితే... తాజాగా ఓ షాకింగ్ విషయం తెరపైకి వచ్చి ంది. పల్నాడు జిల్లాలో పిల్లలకు గంజాయి అలవాటు చేసి, వారి తో దొంగతనాలు చేయిస్తున్న దారుణం వెలుగులోకి వచ్చింది. అవును... తనను గంజాయికి మత్తులోకి దించి.. దొంగతనాలు చేయిస్తున్నారని.. చేయను అని అంటే చంపేస్తామని బెదిరిస్తున్నారని.. పోలీసులకు చెప్పినప్పటికీ వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఇటీవల నరసరావుపేటకు చెందిన ఓ బాలుడు మీడియా ఎదుట వాపోయిన సంగతి తెలిసిందే. దీంతో.. ఒక్కసారిగా ఈ విషయం వైరల్ గా మారింది. ఈ సందర్భంగా స్పందించిన ఆ బాలుడి తల్లి కీలక విషయాలు వెల్లడించారు. ఇందులో భాగంగా... నరసరావుపేట టౌన్ కి చెందిన షారూఖ్, ఫారుఖ్ లతో పాటు రాధిక అనే ఓ మహిళ ఈ పనులకు పాల్పడుతున్నారని.. ఈ క్రమంలోనే తన కుమారుడికి గంజాయి అలవాటు చేశారని.. ఆ మత్తులో చోరీలు చేయిస్తున్నారని వాపోయారు. ఇదే సమయంలో తన కుమారుడితో పాటు మరో 10 - 15 మంది మైనర్లనూ ఈ రొంపిలోకి దింపారని ఆమె తెలిపారు. ఈ క్రమంలో విజయవాడలోని జువైనల్ హోమ్ లో మూడు నెలల జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చిన తన కుమారుడిని మళ్లీ ఆ రొంపిలోకి లాగుతున్నారని.. దొంగతనాలు చేయాలని బలవంతం చేస్తున్నారని వెల్లడించారు! ఈ సమయంలో...
గతంలో జరి గిందేదో జరిగింది, ఇకపై తమను వదిలేయాలని కోరిన ప్ప టికీ కనికరించడం లేదని.. చంపుతామని బెదిరిస్తున్నారని.. దీ నిపై పోలీసులు పట్టించుకోలేదని.. అందుకే ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. దీంతో.. ఈ విషయం ఒక్కసారిగా వైరల్ గా మారింది.

# గోమూత్రం తాగితే జ్వరం నయం... తెరపైకి సూడో సైన్స్ ప్రచారం



ఈ నెల 15న కనుమ సందర్భంగా చెన్నై వెస్ట్ మాంబళంలోని గోశాలలో జరిగిన గోపూజ కార్యక్రమంలో కామకోటి పాల్గొన్నారు. గోమూత్రం తాగితే జ్వరం నయమైపోతుందని.. అప్పుడప్పుడూ గోమూత్రం తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిదని ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ కామకోటి వ్యాఖ్యానించారు! ఈ వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర చర్చ మొదలయ్యింది. ఈ సమయంలో కామకోటి వ్యాఖ్యలను సూడో సైన్స్ ప్రచారం అంటూ విమర్శలు మొదలైపోయాయి. అవును... ఈ నెల 15న కనుమ సందర్భంగా చెన్నై వెస్ట్ మాంబళంలోని గోశాలలో జరిగిన గోపూజ కార్యక్రమంలో కామకోటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తన తండ్రి.. జ్వరం ఉందని, వైద్యుడి వద్దకు వెళ్లమంటారా అని ఓ సన్యాసిని అడిగారని.. గోముత్రం తాగితే తగ్గిపోతుందని ఆ సన్యాసి చెప్పారని తెలిపారు. ఆ సన్యాసి చెప్పినట్లు తన తండ్రి గోమూత్రం తీసుకున్న 15 నిమిషాల్లోపు జ్వరం తగ్గిపోయిందని కామకోటి చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా... గోమూత్రం అతిపెద్ద ఔషధమని, శరీరానికి హాని కలిగించే బాక్టీరియాలకు వ్యతిరేకంగా పోరాడే శక్తి ఉందని పేర్కొన్నారు. దీనిపై సోషల్ మీడియా వేదికగా బలమైన చర్చ మొదలైంది. ఇలా ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ గోమూత్రం తాగితే జ్వరం తగ్గుతుందని స్పందించారు.

# గంగా నదిలో పడవ బోల్తా.. ముగ్గురు మృతి, నలుగురు గల్లంతు



**పాట్నా:** గంగా నదిలో పడవ బోల్తా పడింది. ఈ సంఘటనలో ముగ్గురు మరణించారు. మరో నలుగురు గల్లంతయ్యారు. రెస్క్యూ బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. గల్లంతైన వారి కోసం నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. బీహార్‌లోని కతిహార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం 17 మందితో కూడిన పడవ అమ్దాబాద్ ప్రాంతంలోని గోలాఘాట్ సమీపంలో గంగా నదిలో బోల్తా పడి మునిగింది. అప్రమత్తమైన కొందరు ఈదుకుంటూ నది ఒడ్డుకు చేరుకున్నారు. కాగా, పడవ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. నదిలో పడిన పది మందిని రక్షించారు. ఈ సంఘటనలో ముగ్గురు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఇద్దరు మృతులను 60 ఏళ్ల పవన్ కుమార్, 70 ఏళ్ల సుధీర్ మండల్‌గా గుర్తించినట్లు చెప్పారు. మరణించిన మరో వ్యక్తిని ఇంకా గుర్తిం చలేదన్నారు. మరోవైపు పడవ బోల్తాపడిన ఘటనలో నలుగురు వ్యక్తులు గంగా నదిలో గల్లం తైనట్లు అధికారులు తెలిపారు. వారి కోసం సహాయక, గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పడవలో ఎక్కువ మంది ప్రయాణించడం వల్లనే బోల్తా పడి మునిగి ఉంటుందని అను మానిస్తున్నారు. పడవ ప్రమాదంపై దర్యాప్తునకు ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ మనేష్ కుమార్ మీనా వెల్లడించారు.

# రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలతో రూపాయి లాభం లేదు : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద



**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలతో రాష్ట్రానికి రూపాయి లాభం లేదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు .రేవంత్ రెడ్డి బృందం విదేశీ పర్యటనలతో పెట్టు బడులు రాబోతున్నాయని అసత్యపు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో అమెరికా ,దావోస్ పర్యటనలతో పెట్టుబడులు తెచ్చామని ప్రజలను నమ్మించి మోసం చేశారని విమర్శించారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న విధంగా రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైజమని ఆరోపించారు. అదానీ కంపెనీ నుంచి రూ. 12 వేల కోట్ల పెట్టుబడులు అన్నారు. ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రూ. 862 కోట్లు మాత్రమే తీసుకొచ్చిందని వివరించారు. ఫార్మా సిటీ ఎయిర్ పోర్ట్ మెట్రో, ఫార్ములా ఈ రేస్ రద్దు చేసిన సీఎం నిర్ణయం వల్ల రాష్ట్రానికి తీరని నష్టం వస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేక పోవడంతో రాష్ట్రం నుంచి కంపెనీలు ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నాయని వెల్లడించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అని మోసం చేశారు. దేవుళ్లపై ప్రమాణం చేసి రుణమాఫీ అని రైతులను మోసం చేశారని మండిపడ్డారు. అదాని పెట్టుబడులు అనుమానస్పదమే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు వల్ల వచ్చాయని చెప్పుకుంటున్న రూ. 40,232 కోట్ల పెట్టుబడుల్లో అసలు నిజాలు ఏమిటి ? అదాని సంస్థలకు చెందిన రూ. 12,400 కోట్ల పెట్టుబడి అనుమానాస్పదంగానే ఉందని స్పష్టం చేశారు. గోడి కంపెనీ రూ. 160 కోట్ల విలువ చేసే ఒక చిన్న షెల్ కంపెనీ తెలంగాణలో రూ. 8,000 కోట్లు పెట్టుబడి ఎలా పెడుతుందనే సందేహాలు ఉత్పన్నమవుతున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. జేఎస్‌డబ్ల్యూ సంస్థ ప్రకటించిన రూ. 9,000 కోట్ల పెట్టుబడి, వెబ్ వర్క్స్ సంస్థ ప్రకటించిన రూ. 5,200 కోట్ల పెట్టుబడి, గోద్రెజ్ సంస్థ ప్రకటించిన రూ. 1,270 కోట్ల పెట్టుబడిలో రూ. 300 కోట్లు గత బీఆర్ఎస్ హయాంలో జరిగినవేనని తెలిపారు. అప్పటి పరిశ్రమల శాఖా మంత్రి కేటీఆర్ చొరవతో టాటా గ్రూప్, గోద్రెజ్ సంస్థ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయని గుర్తు చేశారు.


# మహాకుంభ మేళాలో అగ్ని ప్రమాదం.. పరుగులు తీసిన భక్తులు..!



**ఉత్తరప్రదేశ్:** ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా జరుగుతున్న ప్రాంతంలో ఆదివారం అగ్ని ప్రమాదం సంభవించింది. సాధువుల కోసం వేసిన టెంట్లలో ఒక్కసారిగా మంటలు చెలరే గాయి. దాంతో సంఘటనా స్థలం మొత్తం భారీగా పొగ కమ్మేసింది. మంటలు ఎగిసి పడడంతో భక్తులు దూరంగా వెళ్లిపోయారు. అయితే, ప్రమాదానికి గల కారణాలు తెలియాలేదు. సంఘటనా స్థలంలో ఫైర్ ఇంజిన్లను మోహరించి మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. యూపీ ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఆదివారం ఉదయం 8 గంటల వరకు 1.7 మిలియన్లకుపైగా భక్తులు మహాకుంభ మేళాకు హాజరయ్యారు. ఏడో రోజు 1.7 మిలియన్ల మందికిపైగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు చేసినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. జనవరి 18 నాటికి మహా కుంభమేళా సందర్భంగా సంగం త్రివేణిలో 77.2 మిలియన్లకుపైగా యాత్రికులు స్నానాలు చేసినట్లు పేర్కొంది. ఆదివారం తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కమ్మేసినా.. భక్తులు భారీగా తరలివచ్చి స్నానాలు ఆచరించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను లెక్క చేయకుండా తరలివస్తున్నారు. మహా కుంభమేళా జనవరి 13న ప్రారంభం కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనున్నది.

# చంద్రబాబు భజనను పెంచిన పవన్‌కల్యాణ్ : అంబటి సంచలన వ్యాఖ్యలు

**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ భజన పెంచారని వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. నారా లోకేష్ తండ్రి భజనను తగ్గించగా పవన్‌కల్యాణ్ పెంచారని విమర్శించారు. ఆదివారం తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో అంబటి రాంబాబు మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు.
రాష్ట్రంలో అసమర్థపాలన కొనసాగుతుందని, , ప్రభుత్వానికి దేనిపైనా కూడా కంట్రోల్ లేదని విమర్శించారు. కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో అనేక సమస్యలుండగా వైఎస్ జగన్ ప్యాలెస్‌లోపై ఆరోపణలు చేయడం దౌర్భాగ్యకరమని పేర్కొన్నారు. సందు దొరికితే చాలు వైఎస్ జగన్‌పై బురద చల్లాలనే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు మాదిరిగా క్విడ్‌ప్రోకు పాల్పడి ఇళ్లను తీసుకోలేదని విమర్శించారు. విశాఖ ప్లాంట్ ప్రైవేటీకరణ రద్దు గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన తరువాత ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, తెలంగాణ నుంచి రూ. 8 వేల కోట్ల విద్యుత్ బకాయిలున్నాయని, వాటి గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు. చంద్రబాబు అవివేకం వల్లే పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిందని మరోసారి ఆరోపించారు.



తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ముమ్మాటికి మానవతప్పిదంతోనే జరిగిందని దుయ్యబట్టారు. గతంలో ఎప్పుడూ కూడా తిరుమలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని వెల్లడించారు. తిరుమలలో జరుగుతున్న మానవతప్పిదాలపై ఎన్డీయే ఎందుకు విచారణ జరిపించడం లేదని అంబటి నిలదీశారు. నారా లోకేష్‌పై అమిత్ షా ఫిర్యాదురాష్ట్రంలో చంద్రబాబు తనయుడు, మంత్రి నారా లోకేష్ ప్రవర్తన తీరుపై అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తమ వద్ద సమాచారం ఉందని అంబటి రాంబాబు పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడపడితే అక్కడ వసూళ్ల కార్యక్రమాన్ని చేస్తున్నారని , ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని , లోకేష్‌ను కంట్రోల్‌లో పెట్టాలని అమిత్ షా చంద్రబాబుకు సూచించారని తెలిపారు. చంద్రబాబుకు గత్యంతరం లేకనే పవన్‌ను డిప్యూటీ సీఎంగా చేశారని విమర్శించారు.

## డైరెక్టుగా ఓటీటీలోనే.. యామీ గౌతమ్ ధూమ్‌ధాం ఏ తేదీన వస్తుందంటే..?




**హైదరాబాద్ :** గౌరవం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది బాలీవుడ్ భామ యామీ గౌతమ్ యురి ఫేం ఆదిత్యాధర్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత సినిమాలు తగ్గించిన ఈ భామ గతేడాది ఆర్టికల్ 370తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రస్తుతం ధూమ్‌ధాం సినిమాలో నటిస్తోంది. ప్రతీక్ గాంధీ హీరోగా నటిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా పోస్టర్ ఒకటి విడుదల చేశారు.వరుడు కావలెను.. వధువు కావలెను అనే వివాహ ప్రకటనతో సరికొత్తగా డిజైన్ చేసిన ఈ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీ థియేటర్లలో విడుదల కాకుండా.. డైరెక్ట్‌గా ఓటీటీలో ప్రీమియర్ కానుంది. నెట్‌ఫ్లిక్స్ ఈ విషయాన్ని అఫీషియల్‌గా ప్రకటించేసింది. తాజా టాక్ ప్రకారం ధూమ్‌ధాం వాలైంటైన్స్ డేన రిలీజ్ కానుందని తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.ఇందులో ముంబైకి చెందిన కోయల్ చద్దా అనే మహిళ పాత్రలో నటిస్తోంది. ప్రతీక్ గాంధీ గుజరాత్‌కు చెందిన వెటర్నరీ డాక్టర్ వీర్‌గా కనిపించబోతున్నాడు. పెద్దలు కుదిర్చిన వివావాం, ఇద్దరి మధ్య సాగే ప్రయాణం నేపథ్యంలో కామెడీ, రొమాన్స్, యాక్షన్ ఎలిమెంట్స్ కలయికతో సినిమా ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ టాక్.రిషబ్ సేత్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని జ్యోతి దేశ్‌పాండే నిర్మిస్తున్నారు. ఆదిత్యా ధర్, లోకేశ్ ధార్, పునీత్ వడ్డన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కేశవ్ ధర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

## నీటిపారుదల శాఖ మంత్రి సొంత జిల్లాలో నీటి కరువు.. గడ్డికోసి నిరసన తెలిపిన అన్నదాతలు



**సూర్యాపేట :** కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయి. సాగు, తాగు నీరు కోసం ప్రజలు అల్లాడుతున్నారు. సాక్షాత్తు నీటి పారు దల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత జిల్లా సూర్యాపేటలో9 నీళ్లు లేక పంటలు ఎండి పోతున్నాయి. దీంతో రైతులు పంటలను కాల్చి, ఎండిన వరిని కోసి నిరసన తెలుపుతున్నారు. తాజాగా అర్వపల్లి మండలం కొమ్మాల గ్రామం, నాగారం మండలం లక్ష్మాపురం గ్రామాల్లో ఎస్సారెస్పీ కాల్వలకు మరమ్మతులు చేయించి నీళ్లు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో నీళ్లు అందకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయంటూ ఆవేదన చెందిన రైతులు కాలువలో పెరిగిన గడ్డిని కోసి తమ నిరసన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నీళ్లు అందించాలని డిమాండ్ చేస్తున్నారు.


## ఆలయంలోని విగ్రహాల చోరీపై వ్యక్తి ఫిర్యాదు.. అతడే దొంగ అని తేల్చిన పోలీసులు



**లక్నో:** ఒక ఆలయంలోని దేవుడి విగ్రహాలు చోరీ అయ్యాయి. ఆ గుడి బాధ్యతలు చూసే వ్యక్తి దీని గురించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. అయితే ఫిర్యాదు చేసిన వ్యక్తి మరికొందరితో కలిసి దేవుడి విగ్రహాలను దొంగిలించినట్లు తెలుసుకుని పోలీసులు షాక్ అయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో ఈ సంఘటన జరిగింది. పద్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతంలో పురాతన రామాలయం ఉంది. వంశీదాస్ అనే వ్యక్తి గత మూడేళ్లుగా ఆ గుడి నిర్వహణను పర్యవేక్షిస్తున్నాడు. ఆలయంలోని పురాతన దేవుడి విగ్రహాలు చోరీ అయ్యాయని జనవరి 14న పోలీస్ స్టేషన్‌లో అతడు ఫిర్యాదు చేశాడు. రాముడు, సీత, లక్ష్మణుడి విగ్రహాలు మాయమయ్యాయని చెప్పాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.కాగా, ఆలయంలోని దేవుడి విగ్రహాల చోరీపై ఫిర్యాదు చేసిన వంశీదాస్ వాటిని దొంగిలించినట్లు దర్యాప్తులో తెలుసుకుని పోలీసులు షాక్ అయ్యారు. జనవరి 18న అతడితోపాటు లవ్‌కుష్ పాల్, కుమార్ సోని, రామ్ బహదూర్ పాల్‌ను అరెస్ట్ చేశారు.

వారు దొంగిలించి దాచిన దేవుడి విగ్రహాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.మరోవైపు ఆలయ యాజమాన్యం అంశంలో గురువు మహారాజ్ జైరామ్, సాతువా బాబాతో వంశీదాస్‌కు చాలా కాలంగా వివాదం ఉన్నదని పోలీస్ అధికారి తెలిపారు. ఆలయ ఆస్తిని జైరామ్ దాస్ తన మేనల్లుడికి బదిలీ చేయడం గురించి అతడికి తెలిసిందని చెప్పారు. దీంతో మరో ముగ్గురితో కలిసి దేవుడి విగ్రహాలు దొంగిలించి వాటిని అమ్మేందుకు వంశీదాస్ కుట్రపన్నినట్లు దర్యాప్తులో తెలిసిందని పోలీస్ అధికారి వెల్లడించారు.

## స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి.. నాలుగు జిల్లాలకు రైలు సౌకర్యం



**రాంచీ:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటిన తర్వాత జార?ండ్‌లోని నాలుగు జిల్లాలకు తొలిసారి రైలు సౌకర్యం అందుబాటులోకి రానున్నది. ఖుంటి, సిమ్డేగా, గుమ్లా, చత్రా జిల్లాలను రైలు మార్గంతో అనుసంధానించనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది. రాంచీ డివిజన్ పరిధిలోకి వచ్చే ఈ రైల్వే ప్రాజెక్ట్ కోసం ప్రాథమిక సర్వే నివేదికను పూర్తి చేసినట్లు తెలిపింది. వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రైల్వే బోర్డుకు పంపినట్లు పేర్కొంది.కాగా, ప్రస్తుతం ఉన్న రాంచీ-లోహర్దగా రైలు మార్గంతో గుమ్లా, ఖుంటి, సిమ్డేగా జిల్లాలను అనుసంధానిస్తారు. అలాగే రాంచీ-హజారీబాగ్ రైలు మార్గంలో చత్రా జిల్లాను కలుపుతారు. జార?ండ్ రైల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ ప్రాజెక్ట్ సర్వేను పూర్తి చేసింది. లోహర్దగా నుంచి గుమ్లా వరకు 55 కిలోమీటర్లు, గుమ్లా నుంచి సిమ్డేగా వరకు 43 కిలోమీటర్లు, హతియా నుంచి ఖుంటి వరకు 20 కిలోమీటర్లు, హజారీబాగ్ నుంచి చత్రా వరకు 42 కిలోమీటర్ల మేర రైలు మార్గాన్ని నిర్మిస్తారు.మరోవైపు ఒడిశా, జార?ండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లోని ఏడు జిల్లాల్లో కొత్త రైల్వే లైన్లు, ఇతర ప్రాజెక్టుల కోసం బడ్జెట్‌ను గత ఏడాది ఆగస్ట్‌లో కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. రూ.6,500 కోట్ల వ్యయంతో చేపట్టే మూడు రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## మల్లన్న దర్శనం పులకించిన భక్తజనం



**చేర్యాల, జనవరి 19 :** గజ్జెల లాగులు.. ఢమరుక నాదాలు..డోలు చప్పులు..అర్చకుల పూజలు..ఒగ్గు పూజారుల పట్నాలు.. పోతురా జుల విన్యాసాలు, మహిళల బోనాల సమ ర్పణలతో మల్లన్న క్షేత్రం పులకించిపోయింది. స్వామి వారి దర్శనానికి తరలివచ్చిన భక్తులు చేసిన ఓం శ్రీ మల్లికార్జున స్వామియే నమహా నామస్మరణలతో మల్లన్న క్షేత్రం పరవశించింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రానికి పట్నం వారం సందర్భంగా 50వేల మంది భక్తులు తరలివచ్చారు. కొమురవెల్లి మల్లన్న ఉత్సవాలు పట్నం వారంతో వైభవంగా ప్రారంభమయ్యాయి.బ్రహ్మోత్సవాలలో మొదటి వారం పట్నంవారంగా పిలువడం ఆనవాయితీ,ఈ క్రమంలో పట్నం(హైదరాబాద్)కు చెందిన భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని, పెద్దపట్నం వేసి అగ్నిగుండం దాటుతారు దీంతో మొదటి వారాన్ని పట్నం వారంగా పిలుస్తున్నారు. పట్నం వారం సందర్భంగా మల్లన్నను మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తన బంధువులు, దర్శించుకున్నారు.

# కర్నూలు టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డికి తిక్క లేచింది?
# పార్టీ నేతలకు స్ట్రాంగ్ వార్నింగ్

**కర్నూలు :**సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత, కర్నూలు జిల్లా పార్టీ అధ్యక్షుడు పి.తిక్కారెడ్డికి కోపం వచ్చింది.పార్టీ కోసం కష్టపడిన నేతలను వదిలేసి, నిన్న, మొన్న వైసీపీ నుంచి వచ్చిన వాళ్లకే పట్టం కడుతున్నారని ఎమ్మెల్యేలు, మంత్రులపై తన అసంతృప్తి వ్యక్తంచేశారు తిక్కారెడ్డి. ఇందుకోసమేనా యువనేత లోకేశ్ పాదయాత్ర, అధినేత చంద్రబాబు జైలుకు వెళ్లారంటూ ఆయన నిలదీశారు.

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జరిగిన సమావేశంలో కర్నూలు టీడీపీ అధ్యక్షుడు పి.తిక్కారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు లేదంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. వైసీపీ హయాంలో టీడీపీ జెండా మోసిన కార్యకర్తలు, జైలుకు వెళ్లిన నాయకులను పక్కన పెడుతున్నారని తిక్కారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం రోడ్డుపై పోరాడినోళ్లు, ఆర్థికంగా నష్టపోయినోళ్లు ఇప్పటికీ అలానే ఉన్నారని, కానీ, అధికారం కోసం ఎన్నికల ముందు పార్టీలోకి వచ్చిన వైసీపీ వాళ్లకి పెద్దపీట వేస్తున్నారని దుయ్యబట్టారు. ఇందుకోసమేనా లోకేశ్ పాదయాత్ర, అధినేత జైలుకు వెళ్లిందంటూ నిలదీశారు.రాయలసీమలోని కీలకమైన కర్నూలు జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలు,

పార్టీ ఇన్ చార్జిలుగా చెప్పుకుంటున్న నేతలు ఏం చేస్తున్నారని సూటిగా ప్రశ్నించారు. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు ఎంతో కష్టపడితే, అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ డిపో డీలర్ పోస్టుకు సైతం రూ.2 నుంచి రూ.5 లక్షల వరకు లంచం అడుగుతున్నారని మండిపడ్డారు. మన కార్యకర్తల దగ్గర మనమే డబ్బు వసూలు చేస్తే ఎలా అంటూ తిక్కారెడ్డి వేసిన ప్రశ్నతో సమావేశంలో కలకలం రేగింది. లంచం ఎవడిస్తే వారికే పనులు చేస్తారా? పదవులు ఇస్తారా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో జరుగుతున్న తతంగం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు తెలిస్తే బాధపడతారంటూ తిక్కారెడ్డి గుట్టు రట్టు చేయడం సంచలనంగా మారింది. జిల్లాలో వాస్తవ పరిస్థితులను అధినేత చంద్రబాబుకు నివేదిస్తానని, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు చేస్తానని తిక్కారెడ్డి చెప్పారు.పార్టీ జిల్లా అధ్యక్షుడే ఎమ్మెల్యేలు,



ఇన్చార్జిలపై ఘాటు వ్యాఖ్యలు చేయడంతో టీడీపీలో కలకలం రేగింది. మంత్రాలయం నియోజకవర్గంలో వైసీపీ నేతలపై మడమతిప్పని పోరాటం చేసిన తిక్కారెడ్డి గత ప్రభుత్వ హయాంలో బులెట్ గాయాలకు గురయ్యారు. గత ఎన్నికల్లో ఆయనకు టికెట్ నిరాకరించిన టీడీపీ నల్లగౌని రాఘవేంద్రరెడ్డిని బరిలోకి దింపింది. అయినప్పటికీ ఆ నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గెలుపొందారు. పార్టీ టికెట్ ఇవ్వకపోయినా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు చూస్తున్న తిక్కారెడ్డి సంచలన ఆరోపణలు చేయడంపై విస్తృత చర్చ జరుగుతోంది.

# గోవాలో ఘోరం... పర్యాటకురాలు, ఇన్ స్ట్రక్టర్ కు ఏమైంది..?


**గోవా:**గోవాలో పారాగ్లైడింగ్ చేస్తూ ప్రమాదవశాత్తు సుమారు వంద డుగుల ఎత్తు నుంచి లోయలో పడిపోయారు ఓ పర్యాటకురాలు, ఆమె ఇన్ స్ట్రక్టర్. దీంతో... వారిరువురూ మృతి చెందారు.ఏదైనా ఒక కార్యక్రమం చట్ట విరుద్ధంగా నడుస్తున్నప్పటికీ చాలా సందర్భాల్లో అది ఎందుకో అధికారుల దృష్టికి వెళ్లదు! అయితే.. ఆ చట్ట విరుద్ధ కార్యక్రమం వల్ల ప్రాణం పోయిన తర్వాత ఆ విషయం వెలుగులోకి వస్తుంది.. అప్పుడు అధికారులు రంగంలోకి దిగుతుంటారు. ఇక్కడ ప్రాణాలపై ఉన్న నిర్లక్ష్యం, విలువ ఒకేసారి తెరపైకి వస్తుంటాయని అంటుంటారు.ఆ సంగతి అలా ఉంటే... తాజాగా చట్టవిరుద్ధంగా గోవాలో జరుగుతున్న పారాగ్లైడింగ్ వల్ల ఘోరం జరిగిపోయింది. తాజాగా జరిగిన ఘటనలో ప్రమాదవశాత్తు ఓ మహిళా టూరిస్టుతో పాటు ఆమె ఇన్ స్ట్రక్టర్ మృతి చెందారు. ఈ ఘటన ఉత్తర గోవాలో చోటు చేసుకోగా.. సుమారు 100 అడుగుల ఎత్తు నుంచి నేరుగా లోయలో పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు చెబుతున్నారు.అవును... గోవాలో పారాగ్లైడింగ్ చేస్తూ ప్రమాదవశాత్తు సుమారు వంద డుగుల ఎత్తు నుంచి లోయలో పడిపోయారు ఓ పర్యాటకురాలు, ఆమె ఇన్ స్ట్రక్టర్. దీంతో... వారిరువురూ మృతి చెందారు. తాజాగా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని పుణెకు చెందిన మహిళా పర్యాటకురాలు (27) శనివారం సాయంత్రం గోవాకు వెళ్లారు.ఇక్కడ కేరి గ్రామంలోని సుమల్ నేపాలీ (26) అనే ఇన్ స్ట్రక్టర్ సహాయంతో పారాగ్లైడింగ్ చేయాలని నిర్ణయించుకుని వెళ్లారు. ఈ క్రమంలో వీరిరువురూ సుమారు 100 అడుగుల ఎత్తుకు చేరుకున్న అనంతరం పట్టుతప్పి నేరుగా లోయలో పడిపోయారు. దీంతో... ఇద్దరూ అక్కడికక్కడే మరణించారని పోలీసులు తెలిపారు.

ఈ సందర్భంగా స్పందించిన పోలీసులు... ఈ పారాగ్లైడింగ్ ను అడ్వెంచర్ స్పోర్ట్స్ కంపెనీ చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ నేపథ్యంలో... ఆ సంస్థ యజమాని



శేఖర్ రైజాదాపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.మరోవైపు హిమాచల్ ప్రదేశ్ లోనూ 24 గంటల వ్యవధిలో రెండు వేర్వేరు పారాగ్లైడింగ్ ప్రమాదాలు జరగగా.. ఈ ప్రమాదాల్లో ఇద్దరు పర్యాటకులు మరణించారు. ఇవి శుక్రవారం నాడు హిమాచల్ ప్రదేశ్ లోని కాంగ్రా, కులు జిల్లాల్లో జరిగాయి. మృతుల్లో ఒకరు తమిళనాడుకు చెందిన వ్యక్తి కాగా.. మరొకరు గుజరాత్ కు చెందిన వ్యక్తి అని చెబుతున్నారు.

# అమెరికాలో టిక్ టాక్ బంద్... తెరపైకి సంస్థ కొత్త ఆశాభావం!



**అమెరికా:**అలాంటిది ఏమీ లేకుండా అర్ధరాత్రి నుంచి అమెరికాలో టిక్ టాక్ సేవలు నిలిచిపోయాయి.ఈ నెల 19నుంచి అమెరికాలో టిక్ టాక్ యాప్ సేవలు నిలిచిపో నున్నాయనే కథనాలు గత కొన్ని రోజులుగా విపరీతంగా దర్శనమిచ్చిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో అమెరికాలో టిక్ టాక్ బాధ్యతలు ఎలాన్ మస్క్ కు ఇవ్వబోతున్నారనే చర్చా జరిగింది. అయితే.. అలాంటిది ఏమీ లేకుండా అర్ధరాత్రి నుంచి అమెరికాలో టిక్ టాక్ సేవలు నిలిచిపోయాయి.అవును... ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్ టాక్ అగ్రరాజ్యంలో తన సేవలను నిలిపివేసింది. ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించింది. ఇప్పటికే యూఎస్ లోని గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ స్టోర్ లలో ఈ యాప్ కనుమరుగైందది. ఈ మేరకు ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లకు తన సేవలను మూసివేస్తున్నట్లు మెసేజ్ లు పంపిస్తోందని చెబు తున్నారు. ఇందులో భాగంగా... అమెరికాలో టిక్ టాక్ ను నిషేధం చేందుకు తీసుకొచ్చిన చట్టం జనవరి 19 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో.. ఈ సేవలను తాత్కాలికంగా నిలిపి వేయనున్నాం అని టిక్ టాక్ మాతృసంస్థ బైట్ డ్యాన్స్ నుంచి యూజర్లకు మేసేజ్ లు అందుతున్నాయని అంటున్నారు. అయితే.. ఇది శాస్వతమా, తాత్కాలికమా అనే సస్పెన్స్ కొనసాగుతుంది!వాస్తవానికి ఈ టిక్ టాక్ ను భారత్ సహా అనేక దేశాలు నిషేధించాయి. ఇదే సమయంలో అమెరికాలోని ప్రతినిధుల సహా ఇటీవల ఓ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా.. చైనా యాజమాన్యాన్ని వదిలుకోకపోతే టిక్ టాక్ నిషేధం ఎదుర్కోవాల్సిందే అనే సారాంశంతో బిల్లు తయారైందని అంటున్నారు.ఈ నేపథ్యంలోనే టిక్ టాక్ మాతృసంస్థ బైట్ డ్యాన్స్ కు అమెరికా సుప్రీంకోర్టు డెడ్ లైన్ విధించింది. ఈ సమయంలో ఈ నెల 19లోపు టిక్ టాక్ ను అమ్ముతారా.. లేక, నిషేధాన్ని ఎదుర్కొంటారా అనేది నిర్ణయించుకోవాలని తెలిపింది. దీంతో... విక్రయంపై ఆసక్తి లేదో ఏమో కానీ సేవలు ఆపేయాలనే సంస్థ నిర్ణయించుకుంది.. ఈ మేరకు యూజర్లకు సమాచారం ఇచ్చింది.దీంతో.. నేటి నుంచి 170 మిలియన్ల మంది యూజర్స్ ని కలిగి ఉన్న అమె రికాలో టిక్ టాక్ అదృశ్యమవుతోంది. అయితే... ఈ నెల 20న అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం అన ంతరం టిక్ టాక్ పునరుద్ధరణకు చర్చలు జరుపుతామని.. టిక్ టాక్ ఈ సందర్భంగా చెబుతూ ఆశాభావం వ్యక్తం చేసింది. కా గా... టిక్ టాక్ యాప్ 2017లో ప్రారంభమైనతెలిసిందే.

# షాకింగ్... ఆ 20 వేల మంది భారతీయ విద్యార్థులు కెనడాలో చేస్తున్నది అదా?

**కెనడా :**ఇందులో భాగంగా... 2024కి సంబంధించి కెనడా కాలేజీలలో ప్రవేశాలు పొందిన సుమారు 20,000 మంది భారతీయ విద్యార్థులు క్లాస్ లకు హాజరు కావడం లేదని అంటు న్నారు. విదేశాలకు వెళ్లిన భారతీయ విద్యార్థులకు సంబంధించి ఓ ఆసక్తికర విషయం తాజాగా తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... 2024కి సంబంధించి కెనడా కాలేజీలలో ప్రవేశాలు పొందిన సుమారు 20,000 మంది భారతీయ విద్యార్థులు క్లాస్ లకు హాజరు కావడం లేదని అంటున్నారు. దీంతో.. వీరంతా



ఏమి చేస్తున్నారనేది ఆసక్తిగా మారింది.అవును... కెనడా కాలేజీలలో అడ్మిషన్స్ పొందిన భారతీయ విద్యార్థులు సుమారు 20,000 మంది వరకూ క్లాస్ లకు అటెండ్ కావడం లేదనే విషయం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో... వీళ్లంతా ఎక్కడికి వెళ్తున్నారు.. ఏమి చేస్తున్నారు అనే విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఈ సమయంలో ఓ ఆసక్తికర సమాధానం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... వీరంతా స్వదేశంలో తీసుకున్న ఎడ్యుకేషన్ లోన్స్ అంటున్నారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నూతన పథకాల లబ్ధిదారుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు

**తేదీ, జనవరి 22, 2025 :**నిర్మల్: జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నూతన పథకాల లబ్దిదారుల ఎంపిక సర్వే, గ్రామ, వార్డు సభలు, పథకాల అమలుపై అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి కలెక్టర్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇండ్ల పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక కై జరుగుతున్న క్షేత్రస్థాయి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలు జరుగకుండా నిర్దేశిత గడువులోగా సర్వేను పూర్తి చేయాలన్నారు. రోజువారీగా నిర్వహించిన సర్వే వివరాలను ఎప్పటికప్పుడు అందజేయాలని తెలిపారు.



సర్వే సమయంలో ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని తెలిపారు. సర్వేలో పేర్లు లేని వారిని ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తులు చేసుకునే విధంగా సూచించాలన్నారు. మండల స్థాయి ఉద్యోగులంతా ఎప్పటికప్పుడు సర్వే తీరును పర్యవేక్షించాలి అన్నారు. ఈనెల 21 వ తేది నుండి గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి ప్రజల నుంచి పథకాలపై సలహాలు సూచనలు స్వీకరించాలన్నారు. ఈ పథకాల మంజూరు ఏక కాలానికి మాత్రమే పరిమితం కాదని, పథకాల అమలు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రజలకు తెలపాలన్నారు. క్షేత్రస్థాయి సర్వేకు వెళ్లిన సిబ్బంది పథకాలపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిసిఎస్ఓ కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలు తెలిపారు



**తేదీ, జనవరి 22, 2025– నిర్మల్:** జిల్లా కేంద్రంతో పాటురేపటి సోమవారం (20వ తేదీ నాటి) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు.అధికారులంతా క్షేత్ర స్థాయిలో నూతన పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వేలో ఉన్నందున కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి, క్షేత్రస్థాయి సర్వేలో అధికారులకు సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## వడ్ల బస్తాల దొంగలు అరెస్ట్

**11 కేసులలో 359 వడ్ల బస్తాలు స్వాదినం వాటి విలువ 4,00,000/-**

**8 మంది పై కేసు నమోదు**



**-నెల్లికుదురు** :మహబూబాబాద్ జిల్లా నెల్లికుదుర్ మండలం మెచిరాజూపల్లి వద్ద నెల్లికుదుర్ ఎస్.ఐ సిబ్బంది తో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా ఒక అశోక్ లేలాండ్ వెహికల్ వేగంగా అనుమాస్పద్ధంగా వెళ్తుంటే వాహనాన్ని ఆపి తనిఖీ చేసి విచారించగా 50 వడ్ల బస్తాలు ఉన్నాయి, ఇవి ఎక్కడివి అని అడగగా డ్రైవర్ పేరు హలవత్ సాగర్, కొత్తూరు జీపీ రాపర్తి మండలం అతను కేసముద్రం మార్కెట్ లో రాము మరియు నెహ్రు అనే వ్యక్తులకు అమ్ముతున్నట్లు చెప్పారు. వారిని పూర్తిగా విచారించగా మహబూబాబాద్ జిల్లా లో మెచూరాజుపల్లి -50,తొర్రుర్-30,పూసపల్లి -30,ఇనుగుర్తి -20 బస్తాలు మొత్తం 4 దొంగతనాలు మరియు వరంగల్ లో రాపర్తిలో 104 బస్తాలు, నెక్కొండ లో 75,పర్వతగిరి లో 30 మొత్తంగా 359 బస్తాలు కేసముద్రం లో స్వాదినం చేసుకోవడం జరిగింది.8 మంది పైన కేసు నమోదు చేయడం జరిగింది.కొన్నవారి పేర్లు బానోత్ నెహ్రు,బానోత్ రాము కేసముద్రం దొంగతనం చేసిన వారు సాగర్ భాష కొత్తూరు జీపీ, రాపర్తి, మరియు 5 గురు మైనార్లు,

## కామారెడ్డి జిల్లాలో నకిలీ నోట్ల కలకలం



**గాంధారి, జనవరి 22:** కామారెడ్డి జిల్లా గాంధారి మండలం చద్మల్‌తండాలో నకిలీ 500 రూపాయల నోట్లు కలకలం రేపాయి. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చద్మల్‌తండాలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా లక్ష్మమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆలయ అభివృద్ధికి భక్తులు పెద్ద మొత్తంలో కానుకలు, వివరాలు సమర్పిస్తారు. ఆ డబ్బులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తండాలో అవసరం ఉన్న వారికి వడ్డీకి ఇస్తారు. కమిటీలోని ఓ బాధ్యుడు ఉత్సవాల అనంతరం వడ్డీకి ఇచ్చి, తిరిగి జాతర సందర్భంగా వాటిని తీసుకుంటాడు.సుమారు రూ.కోటి వరకు ఆలయ డబ్బులు ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాది కూడా జాతర అనంతరం డబ్బులను తండాలో అవసరం ఉన్న పలువురికి వడ్డీకి ఇచ్చారు. ప్రతి ఐదు వందల నోట్ల కట్టలో మూడు, నాలుగు నకిలీ నోట్లు ఉన్నట్లు కొందరు గుర్తించారు. ఈ విషయమై పలువురు బాధితులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కాగా తండాలోని పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

## ఇజ్రాయెల్ క్యాబినెట్‌లో గాజా కాల్పుల విరమణ ఒప్పందం మంటలు.. మంత్రి రాజీనామా



**న్యూఢిల్లీ:** హమస్–గాజా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమలును నిరసిస్తూ ఇజ్రాయెల్ జాతీయ భద్రతా వ్యవహారాల శాఖ మంత్రి ఇతా మార్ బెన్ గ్విర్ క్యాబినెట్ నుంచి వైదొలిగారు. బెన్ గ్విర్, బెజాలెల్ స్మూట్రిచ్ సహా ఎనిమిది మంది మంత్రులు వ్యతిరేకించిన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ.. 'గాజా–హమాస్' మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి ఆమోదం తెలిపారు. ఒప్పందానికి ఆమోదం తెలిపిన వెంటనే క్యాబినెట్ నుంచి వైదొలుగుతున్నట్లు ఇతామార్ బెన్ గ్విర్ తెలిపారు.ఆదివారం నుంచి ఈ కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. గాజాలోని జైళ్లలో మగ్గుతున్న హమాస్, పాలస్తీనా ఖైదీలను దశల వారీగా ఇజ్రాయెల్ విడుదల చేయనున్నది.

# క్యాన్సర్ వస్తే ఆందోళన చెందొద్దు

### ధైర్యమే చికిత్సకు భరోసా
### క్యాన్సర్ అవగాహన సదస్సు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్






**రాజేంద్రనగర్:**క్యాన్సర్ బారిన పడినవారు ఆందోళన చెందకుండా ధైర్యంతో చికిత్స చేయించుకుంటే తగ్గు తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఎలా ంటి వ్యాధులకు అయినా ధైర్యమే సగం బలమని ఆయన పేర్కొ న్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పద్మశాలిపురం లోని మార్కండేయ భవన్ లో కిమ్స్ ఆసుపత్రి ఆంకాలజీ విభాగం అధిపతి మధు దేవరశెట్టి ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన శిబిరాన్ని ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్ర కాష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ.... ఇటీవల కాలంలో చాలా మంది యువత మద్యం అధికంగా సేవిస్తున్నారని అన్నారు. అధిక మద్యం సేవించడం, సిగిరెట్లు తాగడం, గుట్కాలు తినడం ఇలాంటి అలవాట్లు అన్ని క్యాన్సర్ కారకాలని వైద్యులు చెబుతున్న పెడచెవిన పెడుతున్నారని చెప్పారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం వ్యాయామాన్ని అలవాటుగా చేసుకో వాలన్నారు.అయితే ఎంత జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ అప్పుడప్పుడు వ్యక్తులకు వ్యాధులు ప్రబలడం సహజమేనని చెప్పారు. అలాంటి సమయంలో అనవసర ఆందోళన చెందకుండా ధైర్యంతో తగిన చికిత్స చేయించుకోవాలన్నారు.ఎంతటి వ్యాధినైనా ధైర్యంతో ఎదుర్కోవచ్చుని, సగం చికిత్సల పనిచేస్తుందని వివరించారు. కిమ్స్ ఆసుపత్రి క్యాన్సర్ వైద్య నిపుణులు మధు దేవరశెట్టి మాట్లాడుతూ... సరైన అవగాహన లేక చాలామంది క్యాన్సర్ బారినపడుతున్నారన్నారు. జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా క్యాన్సర్ దరిచేరకుండా జీవించొచ్చు అన్నారు. హైదరాబాద్ నగరం ఎలాంటి క్యాన్సర్లనైనా తగ్గించే అధునాతన వైద్యం అందుబాటులో ఉందన్నారు. ఒకప్పుడు క్యాన్సర్ కు ఆందోళన చెందేవారని ప్రస్తుతం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వివరించారు. అయితే క్యాన్సర్ బారిన పడిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే, దరిచేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా కిమ్స్ వైద్యులు స్థానికులకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం డాక్టర్ అన్వర్ అహ్మద్,డాక్టర్ కార్తీక్, ధనుంజయ్,స్థానికులు గంజి వెంకటేష్, సరికొండ వెంకటేష్,మస్న వెంకటేష్,టి.ప్రేమ్ గౌడ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## మాట వినకపోతే సస్పెండ్ చేయిస్తాం.. దళిత తహసీల్దార్‌కు కాంగ్రెస్ నాయకుల బెదిరింపులు



**మహబూబ్‌నగర్, జనవరి 22 :** అధికారులపై అధికార పార్టీ నాయకుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా పనిచేయాలని లేకపోతే సస్పెండ్ చేయిస్తామని బెదరింపులకు దిగుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గంలో అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో పలువురు అధికారులు పనిచేయలేక సతమతమవుతున్నారు. తాజాగా పెంట్లవెల్లి మండల దళిత తహసీల్దార్‌పై అధికార పార్టీ నాయకులు నిబంధనలకు విరుద్ధంగా పనిచేయాలని ఒత్తిడి చేయడంతో ఆమె నిరాకరించారు.దీంతో అధికార మదంతో మహిళ, దళిత తహసీల్దార్అని చూడకుండా పేపర్లను తాసీల్దార్ మొఖంపై విసిరేసి నిన్ను సస్పెండ్ చేయించిన తర్వాతే కార్యాలయంలోకి అడుగుపెడతామని కాంగ్రెస్ నాయకులు బెదిరించినట్లు తెలిసింది. శుక్రవారం కళ్యాణలక్ష్మి కార్యక్రమంలో ప్రజాప్రతినిధికి తప్పుడు సమాచారం ఇచ్చి సస్పెండ్ చేస్తామని పబ్లిక్‌లో బెదరింపులకు దిగారు. అధికార పార్టీ నాయకులు కార్యాలయాల్లో తిష్టవేసి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పనులు చేయాలని ఒత్తిడి చేస్తుండడంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో అధికారులు ఉన్నారు.అధికారపార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలిఅధికార పార్టీ నాయకులు దళిత మహిళ తహసీల్దార్‌ను బెదరించడంపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఆదివారం మండలకేంద్రంలో మాలమహానాడు రాష్ట్ర నాయకులు పీవీ రావు, గోవురాజు విలేకరులతో మాట్లాడుతూ మండలానికి చెందిన అధికార పార్టీ నాయకులు తాము చెప్పిన వారికి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని దళిత తహసీల్దార్‌ను బెదరించడం సరైనది కాదన్నారు. రెవెన్యూ చట్టాలకు విరుద్ధంగా పనిచేయనని చెప్పిన దళిత తహసీల్దార్ మొఖంపై పేపర్లు విసిరి వివక్షత చూపిన అధికార పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు వెంకటేశ్, వెంకటయ్య, ప్రకాశ్, వెంకటస్వామి ఉన్నారు.

## జుట్టు బాగా రాలుతుందా అయితే ఇవే కారణాలు కావచ్చు.. జాగ్రత్తలు పాటించండి..!

**హైదరాబాద్ :** జుట్టు రాలడం అన్నది ప్రస్తుతం చాలా మందికి సమస్యగా మారింది. రోజూ జుట్టు రాలుతూ ఉండడం వల్ల చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఆందోళన చెందుతున్నారు. అయితే జుట్టు రాలిపోయేందుకు అనేక కారణాలు ఉంటాయి. ఇందుకు స్త్రీలు, పురుషుల్లో దాదాపుగా ఒకే రకమైన కారణాలు ఉంటాయని చెప్పవచ్చు. హార్మోన్ల సమస్యలు, పోషకాహార లోపంతోపాటు కాలుష్యం, నీటి ప్రభావం, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం వంటి వాటిని జుట్టు రాలిపోయేందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. అలాగే పలు ఇతర కారణాల వల్ల కూడా జుట్టు రాలుతుంటుంది. ముఖ్యంగా ఐరన్, ప్రోటీన్లు, విటమిన్ల లోపం ఉంటే జుట్టుకు సరిగ్గా పోషణ లభించదు. దీంతో జుట్టు కుదుళ్లు బలహీనంగా మారుతాయి. ఫలితంగా జుట్టు రాలుతుంది. స్త్రీ, పురుషులు ఇద్దరిలోనూ ఈ సమస్య ఉంటుంది.తలస్నానం..కొందరు అవసరం అయిన దానికన్నా ఎక్కువగా తలస్నానం చేస్తుంటారు. కొందరు రోజూ తలస్నానం చేస్తుంటారు. వాస్తవానికి ఇలా చేయకూడదు. రోజూ తలస్నానం చేయడం వల్ల జుట్టు కుదుళ్లు పొడిగా మారి విరిగిపోతాయి. దీంతో జుట్టు బలహీనంగా మారి రాలిపోతుంది. అదేవిధంగా కొందరు కెమికల్స్ ఎక్కువగా ఉండే ప్రొడక్ట్స్‌ను రెగ్యులర్‌గా



వాడుతుంటారు. ముఖ్యంగా హెయిర్ డై, బ్లీచ్, స్టైలింగ్ ఉత్పత్తులను వాడుతుంటారు. అయితే వీటిల్లో ఉండే కెమికల్స్ కారణంగా జుట్టుకు హాని జరుగుతుంది. ఫలితంగా జుట్టు బలహీనంగా మారి రాలిపోతుంది. కనుక ఏ ప్రొడక్ట్ ను పడితే దాన్ని వాడకూడదు. డాక్టర్ సలహా మేరకు మాత్రమే వాడుకోవాలి.జుట్టును బంధించడం..

అదేవిధంగా కొందరు జుట్టును గట్టిగా బంధించి ఉంచే విధంగా స్టైల్ చేస్తుంటారు. దీంతో జుట్టుకు పోషణ లభించదు. తలలో రక్త ప్రసరణ సరిగ్గా ఉండదు. దీని వల్ల కూడా జుట్టు రాలిపోతుంది. కనుక జుట్టును మరీ గట్టిగా బంధించకూడదు. వదులుగా ఉండేలా జుట్టును స్టైల్ చేసుకోవాలి. అలాగే చాలా మంది హెయిర్ డ్రయర్స్‌ను ఉపయోగిస్తుంటారు. దీంతో త్వరగా జుట్టును తడి ఆరబెట్టుకోవచ్చు. కానీ దీర్ఘకాలంగా వీటిని ఉపయోగించడం అంత మంచిది కాదు. వీటి వాడకం వల్ల జుట్టు పొడిబారిపోతుంది. జుట్టు కుదుళ్లు బలహీనంగా మారి జుట్టు రాలుతుంది. కాబట్టి హెయిర్ డ్రయర్ లాంటి ప్రొడక్ట్స్ వాడకాన్ని తగ్గించాల్సి ఉంటుంది. దీంతో జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.ఒత్తిడి, ఆందోళన..ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉన్నా కూడా జుట్టు బలహీనంగా మారి రాలిపోతుంది. కనుక ఒత్తిడి, ఆందోళనను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. నిత్యం మనం చాలా సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటూ ఉంటాం. అయితే రోజూ కాసేపు యోగా లేదా మెడిటేషన్ చేయడం, ఇష్టమైన సంగీతం వినడం, కంప్యూటర్ గేమ్స్ ఆడడం, సినిమాలు చూడడం, హాస్య సన్నివేశాలను తిలకించడం, ప్రకృతిలో కాసేపు గడపడం, పుస్తకాలను చదవడం వంటి పనులు చేయాలి. దీంతో ఒత్తిడి, ఆందోళనను తగ్గించుకోవచ్చు. దీని వల్ల జుట్టు కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా పలు రకాల సూచనలు పాటించడం వల్ల జుట్టు రాలడాన్ని ఆపవచ్చు. శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి.

# స్వచ్ఛ ఆంధ్ర కోసం పని

### మంచికోసం మైండ్‌సెట్ మార్చుకోవాలన్న చంద్రబాబు మైదుకూరులో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' ప్రారంభం

**కడప,జనవరి19:** ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కోసం పని చేయాలని సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తరతరాలుగా వస్తున్న అలవాట్లు త్వరగా పోవు. మంచి అలవాట్లు పాటించేందుకు చాలా సమయం పడుతుంది. చెడు ఆలోచనలు, చెడు పనులు చేయకుండా మన మైండ్‌ను నిత్యం మనమే కంట్రోల్ చేయాలి. ఇల్లు, పరిసరాలు బాగుంటేనే మంచి ఆలోచనలు వస్తాయి. ఆహ్లాదకర వాతావరణం ఉంటేనే ఏదైనా సాధించగలం. పని ప్రాంతాన్ని కూడా అందరూ శుభ్రంగా ఉంచుకోవాలని సీఎం సూచించారు. 'స్వచ్ఛ ఆంధ్ర' కోసం అందరూ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కడప జిల్లా మైదుకూరులో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్'ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'మన దేశం పరిశుభ్రంగా ఉండాలని గాంధీజీ తపించారు. ప్రధాని మోదీ సారథ్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టాం. పారిశుద్ధ్య సాధన దిశగా దేశ ప్రజలంతా చేతులు కలపాలి. జపాన్‌లో రోడ్లు కూడా ఎంతో పరిశుభ్రంగా ఉంటాయి. అక్కడ కాగితం కూడా జేబులో పెట్టుకుని ఇంట్లోని చెత్తబుట్టలో వేస్తారు. మనం మాత్రం ఇంట్లో ఉండే చెత్తను రోడ్డుపై పోస్తున్నాం. గతంలో ఏ ఊరు వెళ్లినా చెత్తాచెదారం కనిపించేది. గ్రామాల్లో మహిళల పరిస్థితి చూసి ఎంతో బాధపడే వాడిని. ఆరోజుల్లో వంట చేయడం మహిళలకు నరకంగా ఉండేది. దీపం కార్యక్రమం కింద ఆనాడు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం. ఇప్పుడు దీపం-2 కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆరోజు మేం ఇచ్చిన నివేదిక మేరకు స్వచ్ఛభారత్ కార్పొరేషన్ తెచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం సేవకులుగా పనిచేస్తామని చాలా మంది వచ్చారు. సమాజహితం కోసం కష్టపడేవారిని మనమంతా గుర్తించాలి.మైదుకూరులో సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టాం అని అన్నారు. ఇదిలావుంటే విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి లోకేశ్‌ని ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ప్రమోట్ చేయాలని శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మైదుకూరు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆయన కోరారు. రాష్ట్రాభివృద్ధి కోసం లోకేశ్ చేస్తున్న కృషిని గుర్తించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. అన్ని రకాలుగా యువతను పోత్సహించే విధంగా ఐటీ, పారిశ్రామిక రంగాలకు చెందిన అనేక పరిశ్రమలను ఏపీకి తెచ్చేందుకు లోకేశ్ విశేష కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో పార్టీకి, యువతకు భరోసా ఇవ్వాలంటే లోకేశ్‌ను డిప్యూటీ సీఎంగా ప్రమోట్ చేయాలంటూ సీఎం చంద్రబాబు ఎదుట శ్రీనివాసరెడ్డి ప్రతిపాదనలు పెట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. నదుల అనుసంధానం ద్వారా కరవు రహిత రాష్ట్రంగా ఆంధప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడని, రెండేళ్లల్లో దాన్ని పూర్తి చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. రాయలసీమకు గోదావరి నీటిని తీసుకువస్తామని, సీమ రైతులు మీసం తిప్పేలా చేస్తానని సీఎం చెప్పారు. వేంకటేశ్వరస్వామి పాదాల వరకూ గోదావరి నీటిని తీసుకువస్తామని, బనకచర్లకు నీళ్లు తీసుకురావడం తన జీవిత ఆశయమని చంద్రబాబు చెప్పుకొచ్చారు. కడప స్టీల్‌ఎ÷–లాంట్, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ త్వరలోనే పూర్తి చేసి ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు.

# స్టార్ బౌలర్ కెరీర్ క్లోజ్.. అంతా బీసీసీఐగంభీర్ ప్లాన్ ప్రకారమే



ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదలతో ఆడుతూ భారత జట్టుకు ఎన్నో విజయాలు అందించిన ఆటగాడతను. 150కి పైగా ఇంటర్నేషనల్ మ్యాచుల్లో ఆడిన ఆ స్టార్ బౌలర్.. 217 వికెట్లు పడగొట్టాడు. వైట్‌బాల్ మ్యాచుల్లో అతడు బంతిని గింగిరాలు తిప్పుతుంటే తోపు బ్యాటర్లు కూడా భయపడేవారు. ఈ స్పిన్నర్‌తో మనకెందుకని వెనకడుగు వేసేవారు. అతడి తెలివి, చాకచక్యం, వ్యూహాలను చూసి భయపడేవారు. ఫామ్, ఫిట్‌నెస్.. ఇలా ఏది చూసుకున్నా టాప్‌లో ఉన్న ఆ క్రేజీ స్పిన్నర్ మరెవరో కాదు.. యుజ్వేంద్ర చాహల్. భారత జట్టుతో పాటు ఐపీఎల్‌లో ఆడుతూ ఎంతో మంది మనసులు చూరగొన్న ఈ బౌలర్ కెరీర్ దాదాపుగా ముగిసినట్లేననే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. బీసీసీఐతో పాటు టీమ్ మేనేజ్‌మెంట్ తీరు వల్లే చాహల్‌కు ఈ పరిస్థితి తలెత్తిందని అంటున్నారు.ఫైల్ క్లోజ్!చాంపియన్స్ ట్రోఫీ-2025 కోసం బీసీసీఐ ప్రకటించిన టీమిండియా స్క్వాడ్‌లో చాహల్‌కు చోటు దక్కలేదు. గాయం నుంచి కోలుకున్న ఏస్ పేసర్ మహ్మద్ షమి, చైనామన్ కుల్దీప్ యాదవ్‌ను టీమ్‌లోకి తీసుకున్నారు. కానీ చాహల్‌ను మాత్రం పక్కన పెట్టేశారు. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కూ అతడ్ని ఎంపిక చేయలేదు. అటు డొమెస్టిక్ క్రికెట్, ఇటు ఐపీఎల్‌కు తోడుగా కౌంటీ క్రికెట్‌లోనూ దుమ్మురేపుతున్నా చాహల్‌కు మొండిచేయి చూపించింది బీసీసీఐ. దీంతో అతడి కెరీర్ ముగిసిపోయిందనే కామెంట్స్ వస్తున్నాయి. దీనిపై సీనియర్ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. చాహల్ ఫైల్‌ను బోర్డు క్లోజ్ చేసిందన్నాడు.ఎందుకీ పక్షపాతం?చాహల్ అనే కాదు.. పలువురు సీనియర్లతో బీసీసీఐ వ్యవహరిస్తున్న తీరు చర్చలకు దారితీస్తోంది. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్‌కూ చాంపియన్స్ ట్రోఫీ టీమ్‌లో చోటు దక్కలేదు. దేశవాళీల్లో బౌలర్లకు చుక్కలు చూపిస్తున్న బ్యాటర్ కరుణ్ నాయర్‌నూ సెలెక్టర్లు పట్టించుకోలేదు. టెస్టుల్లో వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడిన జడేజా, రోహిత్, కోహ్లీని ఏమీ అనకపోవడం, ఉన్నపళంగా రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ తీసుకోవడం కూడా కొత్త డిస్కషన్స్‌కు దారితీసింది. ఇప్పుడు చాహల్‌ను పట్టించుకోకపోవడం ద్వారా అతడి కెరీర్‌ను క్లోజ్ చేసిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. బోర్డు-కోచ్ గంభీర్ కొందరు స్టార్ల విషయంలో మెతక వైఖరితో.. మరికొందరి విషయంలో పగబట్టినట్లుగా వ్యవహరించడం కరెక్ట్ కాదనే కామెంట్స్ వస్తున్నాయి.

# ‘చాంపియన్స్’ ముందు ధనాధన్ విందు



ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ కోసం అందరూ ఎదురు చూస్తుండగా.. అంతకంటే ముందే భారత్-ఇంగ్లండ్ జట్లు ధనాధన్ పోరుతో అలరించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇరు జట్లలోనూ...‘చాంపియన్స్’ ముందు ధనాధన్ విందు రాత్రి 7 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో.. ఇంగ్లండ్‌తో తొలి టీ20 నేడు ఏడాది విరామం తర్వాత బరిలోకి షమి జోష్‌లో టీమిండియాకోల్‌కతా: ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ కోసం అందరూ ఎదురు చూస్తుండగా.. అంతకంటే ముందే భారత్-ఇంగ్లండ్ జట్లు ధనాధన్ పోరుతో అలరించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇరు జట్లలోనూ హిట్టర్లకు కొదువ లేకపోవడంతో ఈ ఐదు టీ20ల సిరీస్ ఫ్యాన్స్‌ను మురిపించడం ఖాయమే. ఈడెన్ గార్డెన్స్‌లో బుధవారం తొలి మ్యాచ్ జరుగనుంది. కోహ్లీ, రోహిత్‌లేకున్నా సూర్యకుమార్ నేతృత్వంలోని యువ భారత్ టీ20ల్లో అదరగొడుతోంది. అటు పర్యాటక ఇంగ్లండ్ కూడా యువకులతో నిండి ఉంది. ప్రస్తుత జట్టులోని 8 మంది ఆటగాళ్లకు భారత్‌లో టీ20 మ్యాచ్ ఆడిన అనుభవం లేదు.

అంచనాలను అందుకునేందుకు..: అభిమానులతో పాటు టీమ్ మేనేజ్‌మెంట్ దృష్టంతా ఇప్పుడు పేసర్ మహ్మద్ షమిపైనే ఉంది. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో విశేషంగా రాణించిన తను ఆ తర్వాత గాయంతో జట్టుకు దూరమయ్యాడు. సుదీర్ఘ విరామం తర్వాత కోలుకుని దేశవాళీల్లో మెరుగ్గా రాణించి సెలెక్టర్లను ఆకర్షించాడు. దీంతో ఇంగ్లండ్‌తో సిరీసలతో పాటు చాంపియన్స్ ట్రోఫీకి కూడా ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో తాజా సిరీస్ అతడికి అత్యంత కీలకం కానుంది. ఏడాది తర్వాత తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతుండడంతో షమి మైదానంలో ఎలా రాణిస్తాడనేది తేలాల్సి ఉంది. బుమ్రా గాయంతో బాధపడుతున్న వేళ షమి అంచనాలకు తగ్గట్టు రాణించాల్సి ఉంది. అలాగే తను ఈ ఫార్మాట్‌లో 2022 టీ20 వరల్డ్‌కప్ సెమీసలో చివరిసారి ఆడడం గమనార్హం. ఇక వైస్‌కెప్టెన్ హోదాలోనూ అక్షర్‌కిది తొలి మ్యాచ్ కానుంది. గతేడాది టీ20 మెగా టోర్నీలో తను ఆల్‌రౌండర్‌గా ఆకట్టుకున్నాడు. దక్షిణాఫ్రికాపై వరుసగా రెండు టీ20 సెంచరీలు బాదిన కీపర్ శాంసన్‌తో పాటు తిలక్ వర్మ కూడా భీకర ఫామ్‌లో ఉన్నాడు. ఆసీస్ గడ్డపై టెస్టు సెంచరీ బాదిన నితీశ్ కుమార్ తుది జట్టులో చోటు కోసం ఎదురుచూస్తున్నాడు. కెప్టెన్ సూర్య, రింకూ, హార్దిక్‌లతో కలిపి ఓవరాల్‌గా భారత బ్యాటింగ్ పటిష్ఠంగా కనిపిస్తోంది. అలాగే స్పిన్ త్రయం అక్షర్, వరుణ్, బిష్ణోయ్ ఇంగ్లండ్‌ను కట్టడి చేస్తే ఇక తిరుగే ఉండదు.తొలిసారి మెకల్లమ్ శిక్షణలో..: పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో కోచ్ బ్రెండన్ మెకల్లమ్ ఆధ్వర్యంలో మొదటిసారి ఇంగ్లండ్ బరిలోకి దిగబోతోంది. టెస్టుల్లోనే బజ్‌బాల్ గేమ్‌తో ఆట స్వరూపాన్ని మార్చిన మెకల్లమ్ భారత్‌తో పొట్టి పోరుకు ఎలాంటి వ్యూహాలు రచిస్తాడనేది ఆసక్తికరంగా మారింది. ఇంగ్లండ్ తుది జట్టును ప్రకటించడంతో బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ ఓపెనర్లుగా రానున్నారు. కేకేఆర్ మాజీ ఆటగాడైన సాల్ట్‌కు ఈడెన్ గ్రౌండ్‌పై చక్కటి అవగాహన ఉంది. టోప్లే, కర్రాన్, విల్ జాక్స్ జట్టులో లేకపోయినా 21 ఏళ్ల జాకబ్ బేథెల్‌పై జట్టు నమ్మకం పెట్టుకుంది. తను ఆడిన ఏడు టీ20ల్లో 57.66 సగటుతో ఉన్నాడు. ఇక షమి మాదిరిగానే గాయం నుంచి కోలుకున్న పేసర్ జోఫ్రా ఆర్చర్ రాణింపుపై పర్యాటక జట్టు దృష్టి సారించింది. మిడిలార్డర్‌లో కెప్టెన్ బట్లర్, బ్రూక్, లివింగ్‌స్టోన్ కీలకం కానున్నారు.తుది జట్లు (అంచనా)

భారత్: శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ (కెప్టెన్), హార్దిక్, రింకూ సింగ్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, మహ్మద్ షమి.ఇంగ్లండ్: డకెట్, సాల్ట్, బట్లర్ (కెప్టెన్), బ్రూక్, లివింగ్‌స్టోన్, బేథెల్, ఒవర్టన్, అట్కిన్సన్, ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ ఉడ్.పిచ్, వాతావరణంగతేడాది ఈడెన్‌లో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌ల సగటు స్కోరు 198. ఎనిమిది సార్లు ఇక్కడ 200ం స్కోర్లు నమోదు కావడం విశేషం. నేటి మ్యాచ్‌లోనూ పరుగుల వరద పారడం ఖాయమే. మంచు ప్రభావం అధికం కావడంతో టాస్ నెగ్గిన జట్టు బౌలింగ్ తీసుకునే చాన్సుంది.కుటుంబ సభ్యులు ఉండాల్సిందే..ఇంగ్లండ్ కెప్టెన్ బట్లర్

కోల్‌కతా: విదేశీ పర్యటనల్లో క్రికెటర్ల వెంట కుటుంబ సభ్యులు ప్రయాణిస్తే వచ్చే నష్టమేమీ ఉండదని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ అభిప్రాయపడ్డాడు. ఇటీవల బీసీసీఐ తమ ఆటగాళ్ల వెంట కుటుంబాలను తీసుకెళ్లడంపై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తీరిక లేని షెడ్యూల్‌తో ఆటగాళ్లు తమ కుటుంబాలకు దూరంగా ఉండాల్సి వస్తోందని, ఈ నేపథ్యంలో వారి చెంత ఫ్యామిలీ ఉంటే మానసికంగా బలంగానూ ఉంటారని తెలిపాడు. కుటుంబ సభ్యులు ఆటపై ప్రభావం చూపుతారని తానైతే అనుకోవడం లేదని బట్లర్ స్పష్టం చేశాడు.

# లోన్ తీసుకుంటున్నారా? ఇవి తప్పక తెలుసుకోండి..




డబ్బు అత్యవసరమా? పర్సనల్ లోన్ తీసుకోవాలని భావిస్తున్నారా? అయితే లోన్ తీసుకోవడానికంటే ముందే కొన్ని విషయాలు తప్పక తెలుసుకోవాలి. లేదంటే.. లోన్ తీసుకున్న తరువాత మీరు ఇబ్బంది ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. ఈ విషయాలు తెలుసుకుని, బ్యాంకు వారిని తప్పక అడగాల్సిన అంశాలివి. ఒకవేళ మీరు బ్యాంకు నుంచి సమాచారం తెలుసుకోకపోతే మీరే నష్టపోయే అవకాశం ఉంటుంది.

ఆర్థికంగా ఇబ్బంది ఎదురైనప్పుడు అప్పులు తీసుకోవడం సహజం. పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమైతే.. చాలా మంది బ్యాంకులను ఆశ్రయిస్తారు. బ్యాంకు ద్వారా అవసరమైన లోన్ తీసుకుని.. అప్పులు తీర్చడం సహా ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. బ్యాంకు ద్వారా పర్సనల్ లోన్ తీసుకోవడం చాలా ఈజీ కూడా. అయితే, పర్సనల్ లోన్స్‌కి కొన్ని ఛార్జీలను బ్యాంకులు వసూలు చేస్తాయి. ఈ విషయాన్ని బ్యాంకు అధికారులు స్వయంగా చెప్పరు. కానీ, పర్సనల్ లోన్ తీసుకోవాలని భావించే వారు తప్పనిసరిగా ఆ ఛార్జీలకు సంబంధించిన వివరాలను తెలుసుకోవాలి. పర్సనల్ లోన్‌కు సంబంధించి బ్యాంకుల రూల్స్ ఓసారి చూద్దాం.ప్రాసెసింగ్ ఛార్జీలు: పర్సనల్ లోన్ ఇచ్చే బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు.. ప్రాసెసింగ్ ఛార్జీలను వసూలు చేస్తాయి. ఈ రుసుము సాధారణంగా లోన్ మొత్తంలో 1% నుండి 3% వరకు ఉంటుంది. రుణం మంజూరు చేయడానికి ముందు ఈ రుసుమును చెల్లించాల్సి ఉంటుంది. ఇది మీ లోన్ అమౌంట్‌లో కట్ అవుతుంది. అందుకే.. ఈ ఛార్జీలను తప్పనిసరిగా తెలుసుకోవాలి.లేట్ పేమెంట్ పెనాల్టీ: మీరు లోన్ తీసుకుని.. ఈఎంఐ సకాలంలో చెల్లించకపోతే బ్యాంకులు పెనాల్టీని విధిస్తాయి. వివిధ బ్యాంకులు తమ నిబంధనల ప్రకారం ఈ ఛార్జీలను నిర్ణయిస్తాయి. అయితే, దీనిపై బ్యాంకులు ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వవు. అందుకే.. వీటి గురించి ముందుగానే తెలుసుకోవాలి. అలాగే.. ఈ పెనాల్టీలను నివారించాలంటే.. టైమ్ ప్రకారం ఈఎంఐలు చెల్లించాల్సి ఉంటుంది.స్టేట్‌మెంట్ కాపీపై ఛార్జీలు: పర్సనల్ లోన్‌లపై స్టేట్‌మెంట్ కాపీని జారీ చేసినందుకు ఛార్జీలు విధిస్తారు. ఈ రుసుమును బ్యాంకు నిర్ణయిస్తుంది. సాధారణంగా బ్యాంకులు 100 నుంచి 500 రూపాయలు వసూలు చేస్తాయి. పర్సనల్ లోన్ స్టేట్‌మెంట్ అన్ని రుణ సంబంధిత లావాదేవీల రికార్డును కలిగి ఉంటుంది. ఇందులో వడ్డీ రేటు, బకాయి, పేమెంట్ హిస్టరీ, గడువు తేదీ, ఇతర ఛార్జీలకు సంబంధించిన వివరాలన్నీ ఉంటాయి. ఇతర పన్నులు: పర్సనల్ లోన్ ప్రాసెసింగ్ ఛార్జీలు, ప్రీ-పేమెంట్ ఛార్జీలు, ఎన్‌రోల్‌మెంట్ ఛార్జీలు మొదలైన వాటిపై వర్తిస్తుంది. ఈ పన్నులు మీ లోన్‌ను పెంచుతాయి. వాస్తవానికి, పర్సనల్ లోన్ వడ్డీ రేట్లపై %+ూ% వర్తించదు.ప్రస్తుత కాలంలో లోన్స్ తీసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. బ్యాంకులు కస్టమర్లకు వివిధ రకాల రుణాలను అందిస్తున్నాయి. రుణ గ్రహీతలు రుణాన్ని పొందే ముందు ప్రీ పేమెంట్ నియమాలు, వడ్డీ రేటు, ఇతర ఛార్జీలను క్షుణ్ణంగా తెలుసుకోవాలి.

## భారత్-ఇంగ్లండ్ టీ20 సిరీస్.. మ్యాచ్ టైమింగ్స్‌లైవ్ స్ట్రీమింగ్ డీటెయిల్స్ ఇవే..




నిన్న మొన్నటి వరకు టెస్టుల మీద టెస్టులు ఆడుతూ ఫుల్ బిజీగా ఉండేది టీమిండియా. వరుసగా బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో లాంగ్ ఫార్మాట్ మ్యాచ్‌లు ఆడి అలసిపోయారు ఆటగాళ్లు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ముగిశాక స్వదేశానికి చేరుకున్న ప్లేయర్లు కొన్ని వారాలు విశ్రాంతి తీసుకొని తిరిగి ప్రాక్టీస్ మొదలుపెట్టారు. ఇంగ్లండ్‌తో సిరీస్ కోసం జోరుగా సాధన చేశారు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఇవాళ జరిగే తొలి టీ20తో సిరీస్‌కు తెరలేవనుంది. 5 టీ20ల ఈ సిరీస్‌ను గెలుచుకోవాలని అటు బట్లర్ సేన, ఇటు సూర్య సేన పంతంతో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ పొట్టి సిరీస్ మ్యాచులు ఎక్కడ చూడాలనేది ఇప్పుడు తెలుసుకుందాం..ఆ ఓటీటీలోనే..!భారత్-ఇంగ్లండ్ ఫస్ట్ టీ20 మ్యాచ్ జనవరి 22, బుధవారం సాయంత్రం 7 గంటలకు మొదలవనుంది. 6.30 గంటలకు టాస్ వేస్తారు. ఈ మ్యాచులు స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రసారం అవుతాయి. స్టార్ స్పోర్ట్స్ 1, స్టార్ స్పోర్ట్స్ హిందీ, స్టార్ స్పోర్ట్స్ తమిళ్, స్టార్ స్పోర్ట్స్ తెలుగు, స్టార్ స్పోర్ట్స్ కన్నడ చానళ్లలో ఈ సిరీస్ మ్యాచుల్ని చూడొచ్చు. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ స్ట్రీమింగ్ చేయొచ్చు. కాగా, ఈ సిరీస్‌లోని రెండో టీ20 జనవరి 24న ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది. మూడో మ్యాచ్ జనవరి 27న చిన్నస్వామి స్టేడియం (బెంగళూరు), నాలుగో టీ20 జనవరి 29వ తేదీన సర్దార్ పటేల్ స్టేడియం (అహ్మదాబాద్)లో జరుగుతాయి. ఈ సిరీస్‌లోని ఆఖరి మ్యాచ్‌కు ఉప్పల్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఫిబ్రవరి 1న ఆ మ్యాచ్ జరగనుంది.

# 5 పరుగులకే 5 వికెట్లు



అరంగేట్రం లెఫ్టామ్ స్పిన్నర్ వైష్ణవి శర్మ (5/5) హ్యాట్రిక్ సహా ఐదు వికెట్లతో విజృంభించడంతో.. అండర్-19 మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది...5 పరుగులకే 5 వికెట్లు స్పిన్నర్ వైష్ణవి సూపర్ ఫీట్అండర్-19 మహిళల టీ20 వరల్డ్‌కప్ యువ భారత్‌కు రెండో విజయం 10 వికెట్లతో మలేసియా చిత్తు కౌలాలంపూర్: అరంగేట్రం లెఫ్టామ్ స్పిన్నర్ వైష్ణవి శర్మ (5/5) హ్యాట్రిక్ సహా ఐదు వికెట్లతో విజృంభించడంతో.. అండర్-19 మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. మంగళవారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో భారత్ 10 వికెట్లతో ఆతిథ్య మలేసియాను చిత్తు చేసింది. మొదట మలేసియా 14.3 ఓవర్లలో 31 పరుగులకే కుప్పకూలింది. వైష్ణవితోపాటు ఆయుషి శుక్లా (3/8) వికెట్ల వేటను కొనసాగించడంతో.. మలేసియా బ్యాటర్ ఒక్కరు కూడా రెండంకెల స్కోరును అందుకోలేక పోయారు. మన బౌలర్లు వేసిన 10 వైడ్‌లతో కలిపి ఎక్స్‌ట్రాలే టాప్ స్కోర్ అంటే ఆధిపత్యం ఏవిధంగా సాగిందో అర్థం చేసుకోవాలి. పిచ్ నుంచి లభిస్తున్న టర్న్, బౌన్స్‌ను సద్వినియోగం చేసుకొన్న శర్మ.. కేవలం 5 పరుగులే ఇచ్చి 5 వికెట్లతో మలేసియా బ్యాటింగ్ వెన్నువిరిచింది.14వ ఓవర్‌లో నూర్ అయిన్ బింటీ రోస్లాన్ (3), నూర్ ఇస్మా దానియా (0), సీటి నజ్వా (0)ను వరుసగా అవుట్ చేసిన వైష్ణవి ఆడిన తొలి మ్యాచ్‌లోనే హ్యాట్రిక్ నమోదు చేసింది. ఛేదనలో భారత్ 2.5 ఓవర్లలో 32/0 స్కోరు చేసి గెలిచింది. ఓపెనర్లు గొంగడి త్రిష (12 బంతుల్లో 5 ఫోర్లతో 27 నాటౌట్), కమలిని (4 నాటౌట్) 103 బంతులు మిగిలుండగానే జట్టును గెలిపించారు. మొత్తంగా మ్యాచ్ కేవలం 18 ఓవర్ల లోపలే ముగియడం విశేషం.

## చివర్లో కొనుగోళ్లు.. సెన్సెక్స్ 500 పాయింట్లు జంప్




మంగళవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు బుధవారం చాలా వరకు నిస్తేజంగా కదలాడాయి. ముఖ్యంగా మిడ్ అండ్ స్మాల్ క్యాప్స్ రంగాల్లో అమ్మకాలు వెల్లువెత్తాయి. అయితే చివర్లో ఐటీ, ప్రైవేట్ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్లు జరగడంతో సూచీలు లాభాల్లోకి దూసుకొచ్చాయి. మంగళవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు బుధవారం చాలా వరకు నిస్తేజంగా కదలాడాయి. ముఖ్యంగా మిడ్ అండ్ స్మాల్ క్యాప్స్ రంగాల్లో అమ్మకాలు వెల్లువెత్తాయి. అయితే చివర్లో ఐటీ, ప్రైవేట్ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్లు జరగడంతో సూచీలు లాభాల్లోకి దూసుకొచ్చాయి. విదేశీ మదుపర్లు అమ్మకాలు కొనసాగిస్తుండడం, అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు దేశీయ సూచీల కారణంగా బుధవారం కూడా సూచీలు స్తబ్దుగా కదలాడాయి. అయితే చివర్లో కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడింది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. మంగళవారం ముగింపు (75, 838)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులాడింది. మిడ్, స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లు భారీ నష్టాలను చవిచూసినప్పటికీ సెన్సెక్స్, నిఫ్టీ మాత్రం నిలదొక్కుకున్నాయి. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు మొదలు కావడంతో సెన్సెక్స్ భారీగా లాభపడింది. చివరికి 566 పాయింట్లు లాభపడి 76, 404 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ 130 పాయింట్ల లాభంతో 23, 155 వద్ద రోజును ముగించింది.సెన్సెక్స్‌లో ఎమ్‌సీఎక్స్ ఇండియా, విప్రో, ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు లాభాలను ఆర్జించాయి. ఇండియా మార్ట్, మాక్రోటెక్ డెవలపర్స్, పాలీక్యాబ్, ఐసీఐసీఐ ప్రుడెన్సియల్స్ నష్టాలను చవిచూశాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ 721 పాయింట్ల భారీ నష్టాన్ని మూటగట్టుకుంది. బ్యాంక్ నిఫ్టీ 153 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 86.32గా ఉంది.

## ఐపీఓల సొమ్ము దుర్వినియోగమవుతోంది..



**ముంబై:** పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) మార్కెట్‌పై క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్ మరోసారి ఆందోళన వ్యక్తం చేశారు. ఐపీఓల ద్వారా సేకరించిన నిధులను కొన్ని కంపెనీలు దుర్వినియోగం చేస్తున్నా యన్నారు. ఇలాంటి కంపెనీలు అసలు ఐపీఓ మార్కెట్‌కే రాకుండా ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు కట్టడి చేయాలని కోరారు. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐబీఏఐ) నిర్వహించిన ఒక సదస్సులో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఏడాది కాలంలో ఐపీఓలు జారీ చేసిన కొన్ని కంపెనీల షేర్లు వందల రెట్లు సబ్‌స్క్రైబ్ కావడం, భారీ లాభాలతో లిస్టింగ్ కావడం, తర్వాత నీరుగారి పోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సెబీ చీఫ్ బుచ్ ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. ఇలాంటి కంపెనీలను ఆమె ‘పంప్ అండ్ డంప్’ కంపెనీలుగా వర్ణించారు. దీనికి చెక్ పెట్టేందుకు లిస్టింగ్‌కు ముందే ఐపీఓ షేర్లలో ట్రేడింగ్‌ను అనుమతించే విషయాన్ని పరిశీలిస్తున్నట్టు తెలిపారు.అసాధారణ దుర్వినియోగం: భారీ లాభాలతో లిస్టయిన వెంటనే పంప్ అండ్ డంప్ కంపెనీల ప్రమోటర్లు తమ వాటా షేర్లనూ భారీ లాభాలకు విక్రయించడాన్ని గుర్తు చేశారు. ఈ భారీ లాభాలను వారు తమకు సంబంధించిన వ్యక్తుల బ్యాంకు ఖాతాల ద్వారా విదేశాలకు తరలించుకు పోతున్నారన్నారు లేదా వ్యాపార అభివృద్ధి కోసం విదేశాల్లో ఏదో ఒక అల్లాటప్పా కంపెనీని లేదా యాప్‌ను కొనుగోలుకు వినియోగించినట్టు నాటకాలు వేస్తున్నట్టు తెలిపారు. వచ్చే రెండేళ్లలో దాదాపు వెయ్యికిపైగా కంపెనీలు నిధుల సేకరణ కోసం ఐపీఓలు జారీ చేయనున్నాయన్నారు.

# ఆటో డ్రైవర్ భజన్ సింగ్‌ను కలిసిన సైఫ్ అలీ ఖాన్



ముంబైలో ఈ నెల 16న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ పై తన ఇంట్లో ఓ దుండగడు కత్తితో దాడి చేశాడని తెలిసిందే. తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో దాడి జరగ్గా.. అతన్ని 3.30 నిమిషాలకు లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటన జరిగిన సమయంలో తనను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన ఆటోడ్రైవర్ భజన్ సింగ్ రానాను సైఫ్ అలీ ఖాన్ కలిశాడు.దాడి జరిగిన సమయంలో ఆస్పత్రికి తీసుకెళ్లి తనను కాపాడిన భజన్ సింగ్ రానాను ఇంటికి పిలిపించుకుని కృతజ్ఞతలు తెలియజేశాడు సైఫ్ అలీఖాన్. భజన్ సింగ్‌తో సైఫ్ అలీఖాన్ దిగిన ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. దాడి జరిగిన సమయంలో సైఫ్ అలీ ఖాన్ కుర్తా మొత్తం రక్తంతో తడిసిపోయిందని, నడవలేని స్థితిలో ఉన్నాడని ఆటో డ్రైవర్ భజన్ సింగ్ ఇప్పటికే మీడియాకు వెల్లడించిన విషయం తెలిసిందే.పదునైన ఆయుధంతో..సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో హీరోను పొడిచాడు. సుమారు ఆరు చోట్ల బలమైన కత్తిపోట్లు ఉన్నట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్లు చెప్పారు. రెండు చోట్ల మాత్రం ఆ కత్తి పోట్లు చాలా డీప్‌గా ఉన్నాయని.. ఒక కత్తిపోటు సైఫ్ వెన్నుపూస సమీపంలో డీప్‌గా దిగినట్లు చెప్పారు. మెడ, చేయి, వెన్నులో ఓ పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు తెలిపారు. వెన్నులో దిగిన వస్తువును సర్జరీ ద్వారా తొలగించినట్లు వెల్లడించారు.

ముంబైలో ఈ నెల 16న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ పై తన ఇంట్లో ఓ దుండగడు కత్తితో దాడి చేశాడని తెలిసిందే. తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో దాడి జరగ్గా.. అతన్ని 3.30 నిమిషాలకు లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటన జరిగిన సమయంలో తనను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన ఆటోడ్రైవర్ భజన్ సింగ్ రానాను సైఫ్ అలీ ఖాన్ కలిశాడు.దాడి జరిగిన సమయంలో ఆస్పత్రికి తీసుకెళ్లి తనను కాపాడిన భజన్ సింగ్ రానాను ఇంటికి పిలిపించుకుని కృతజ్ఞతలు తెలియజేశాడు సైఫ్ అలీఖాన్. భజన్ సింగ్‌తో సైఫ్ అలీఖాన్ దిగిన ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. దాడి జరిగిన సమయంలో సైఫ్ అలీ ఖాన్ కుర్తా మొత్తం రక్తంతో తడిసిపోయిందని, నడవలేని స్థితిలో ఉన్నాడని ఆటో డ్రైవర్ భజన్ సింగ్ ఇప్పటికే మీడియాకు వెల్లడించిన విషయం తెలిసిందే.
పదునైన ఆయుధంతో..సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో హీరోను పొడిచాడు. సుమారు ఆరు చోట్ల బలమైన కత్తిపోట్లు ఉన్నట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్లు చెప్పారు. రెండు చోట్ల మాత్రం ఆ కత్తి పోట్లు చాలా డీప్‌గా ఉన్నాయని.. ఒక కత్తిపోటు సైఫ్ వెన్నుపూస సమీపంలో డీప్‌గా దిగినట్లు చెప్పారు. మెడ, చేయి, వెన్నులో ఓ పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు తెలిపారు. వెన్నులో దిగిన వస్తువును సర్జరీ ద్వారా తొలగించినట్లు వెల్లడించారు.

## స్టార్ హీరో రామ్ చరణ్ సరసన రుద్రాక్ష మాలల పాప



సోషల్ మీడియాలో ఒక వెలుగు వెలిగిన మధ్యప్రదేశ్‌కు చెందిన మోనాలిసా భోంస్లే మాత్రం అందమంటే ఇలాగే ఉంటుందా?అన్నంతగా ఆకట్టుకుంటోంది. మహా కుంభమేళాలో రుద్రాక్ష, ముత్యాల హారాలు అమ్ముకుంటూ..సోషల్ మీడియాకు రీల్స్‌కు చిక్కిన ఈ మోనాలిసా భోంస్లే.. ఒక్కసారిగా టాక్ ఆఫ్‌ది కంట్రీగా మారిపోయింది.నేషనల్ మీడియా క్యూలు కట్టి మరి మోనాలిసాతో ఇంటర్వ్యూలు చేస్తుంది. కుంభామేళా పుణ్యమా అని ట్రెండింగ్‌లోకి వచ్చిన ఈ యువతి.. ఇప్పుడు ఓ సినిమా చాన్స్ కొట్టేసిందట. అదీ కూడా మన తెలుగు హీరోతో మూవీ చేయబో తుందట.

# రియా క్యూట్ వీడియో.. విక్రమ్ వీరధీరసూరన్ అప్‌డేట్ ఏంటో మరి..?

కోలీవుడ్ స్టార్ యాక్టర్ చియాన్ విక్రమ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ స్టార్ హీరో నటిస్తున్న చిత్రాల్లో ఒకటి వీరధీరసూరన్ ఛియాన్ 62 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ మూవీకి చిత్త (చిన్నా) ఫేం ఎస్‌యూ అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇవాళ సాయంత్రం 6 గంటలకు ఎక్జయిటింగ్ అప్‌డేట్ అందించబోతున్నారంటూ యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ రియా ఓ సెల్ఫీ వీడియో షేర్ చేసింది.భిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుదల తేదీయే అయి ఉంటుందని అంతా చర్చించుకుంటుండగా.. దీనిపై మరికొన్ని గంటల్లోనే క్లారిటీ రానుంది. క్యూట్ క్యూట్‌గా సాగుతున్న రియా సెల్ఫీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన వీరధీరసూరన్ టైటిల్ టీజర్ పక్కా యాక్షన్ ప్యాక్‌డ్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు తెలియజేస్తుంది.

చిత్రాన్ని ఏపీలో శ్రీలక్ష్మి మూవీస్, తెలంగాణలో ఎన్‌వీఆర్ బ్యానర్లు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మూవీలో కోలీవుడ్ భామ దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య, పాపులర్ మలయాళ నటుడు సూరజ్ వెంజరమూడు కీలక పాత్రలు పోషిస్తున్నారు.




# ఒకే రోజు టీవీలోకి అమరన్, క సినిమాలు.. ప్రీమియర్ డేట్, టైం ఇవే




గతేడాది దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి హిట్స్‌గా నిలిచాయి అమరన్, క. టాలీవుడ్ యువ హీరో కిరణ్ అబ్బవరం తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ క 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం నేపథ్యంలో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదలై హిట్ టాక్ తెచ్చుకుంది.మేజర్ ముకుంద్ జీవితంలోని పలు కోణాలను ఆవిష్కరిస్తూ కోలీవుడ్ స్టార్ యాక్టర్ శివకార్తికేయన్ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం అమరన్ అక్టోబర్ 31న తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది.ఈ రెండు సినిమాలు రిపబ్లిక్ డే కానుకగా జనవరి 26న (ఆదివారం) ప్రీమియర్ కానున్నాయి. అమరన్ తెలుగు వెర్షన్ స్టార్ మా ఛానెల్‌లో సాయంత్రం 5:30 గంటల నుంచి ప్రీమియర్ కానుండగా.. క సినిమా సాయంత్రం 6 గంటల నుంచి ఈటీవీలో ప్రీమియర్ కానుంది. బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినిమాలు మరి టీవీలో ఎలాంటి టీఆర్పీ రేటింగ్ ఆసక్తికరంగా మారింది.

# ఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరుగడం లేదు




ఐటీ అధికారులు మంగళవారం ఉదయం నుంచి హైదరాబాద్‌లో సోదాలు కొనసాగిస్తున్నారని తెలిసిందే. నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఆఫీసుతోపాటు మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు, పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్ ఇంట్లో కూడా తనిఖీలు చేపట్టారు.మరోవైపు దిల్ రాజు సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి ఇండ్లలోనూ.. దిల్ రాజు వ్యాపార భాగస్వాముల నివాసాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారని వార్తలు వచ్చాయని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐటీ దాడులపై దిల్ రాజు స్పందించారు. ఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరుగడం లేదన్నారు. ఇండస్ట్రీ మొత్తం ఐటీ దాడులు కొనసాగుతున్నాయని ఓ ప్రకటనలో తెలియజేశారు.ఐటీ అధికారులు మంగళవారం హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి.వారిసు వసూళ్లు రూ.120 కోట్లు మాత్రమే..సినిమాలకు పెట్టుబడులు.. వచ్చిన ఆదాయం ఇతర అంశాలపై దిల్ రాజును ప్రశ్నించగా%ొ% తాను విజయ్‌తో తెరకెక్కించిన వారిసు (వారసుడు) సినిమా రూ.120 కోట్లు మాత్రమే వసూళ్లు చేసిందని దిల్ రాజు ఐటీ అధికారులకు చెప్పినట్టు తెలుస్తోంది. అంతేకాదు విజయ్‌కు రూ.40 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చాం. ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పూడ్చేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు రూ.60 కోట్ల నష్టపరిహారం చెల్లించామని చెప్పినట్టు సమాచారం.ఇప్పటికే ఐటీ అధికారులు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ , మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు ఆయా సినిమాలకు పెట్టిన పెట్టుబడులు, ఆదాయాలపై టాక్.

# ప్రశాంత్ వర్మ నెక్ట్స్ ప్లాన్ ఏంటి.?




గతేడాది సంక్రాంతికి హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ ప్రశాంత్‌వర్మ . తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టించడమే కాకుండా వరల్డ్‌వైడ్‌గా రూ.250 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం హన్‌మాన్ సినిమాకు సీక్వెల్ వస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 'జై హనుమాన్' అంటూ ఈ సినిమా రానుండగా.. ఇప్పటికే ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుని షూటింగ్‌కి రెడీగా ఉంది. అయితే హన్‌మాన్ తర్వాత ప్రశాంత్ నుంచి ఏ ఒక్క ప్రాజెక్ట్ కూడా సెట్స్ మీదకి వెళ్లలేదు.హన్‌మాన్ అనంతరం బాలీవుడ్ నటుడు రణ్వీర్ సింగ్‌తో కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ స్టార్ట్ చేశాడు ప్రశాంత్. అయితే ఈ ప్రాజెక్ట్ అనుకొని కారణాల వలన క్యాన్సిల్ అయ్యింది. దీని తర్వాత కన్నడ నటుడు రిషబ్ శెట్టితో జై హన్‌మాన్, నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞతో డెబ్యూ సినిమాని ప్లాన్ చేశాడు. అయితే
ఈ రెండు ప్రాజెక్టుల అనౌన్స్‌మెంట్ వచ్చి కనీసం నాలుగు నెలలకి పైగా అవుతున్న ఇప్పటివరకు అప్‌డేట్ లేదు. మరోవైపు హనుమాన్ తర్వాత జాంబీరెడ్డి సీక్వెల్ తీసే ఆలోచనలో ప్రశాంత్ ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌పై కూడా క్లారిటీ లేదు. గత ఏడాది నుంచి సెట్స్ మీదకి వెళ్లకుండా ఉన్న ప్రశాంత్ వర్మ ఈ ఏడాది అయిన తన ప్రాజెక్ట్‌లను ఫినిష్ చేస్తాడా అని ఆయన ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకులు కోరుకుంటున్నారు.

# రాంచరణ్ ఆర్‌సీ 16 టైటిల్ ఇదేనట.. హైప్ పెంచేస్తున్న బుచ్చిబాబు టీం




టాలీవుడ్ స్టార్ హీరో రాంచరణ్ ప్రస్తుతం రెండు సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన డైరెక్షన్‌లో చేస్తున్న ఆర్‌సీ 16 సినిమా కాగా.. మరొకటి సుకుమార్ డైరెక్షన్‌లో రాబోతున్న ఆర్‌సీ 17 ప్రాజెక్ట్. ప్రస్తుతానికి అభిమానులు, మూవీ లవర్స్ ఫోకస్ అంతా బుచ్చి బాబు డైరెక్షన్‌లో చేస్తున్న సినిమాపైనే ఉంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా మూడో షెడ్యూల్ జనవరి 27 నుంచి హైదరాబాద్‌లో మొదలు కానుందని వార్తలు కూడా వచ్చాయి.తాజాగా బుచ్చిబాబు టీం ఈ సినిమాకు అనే టైటిల్‌ను ఫిక్స్ చేసిందని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. త్వరలోనే అధికారికంగా టైటిల్ అనౌన్స్‌మెంట్ ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. ఇదే నిజమైతే స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమాకు ఫిక్స్ చేసిన టైటిల్ ఆసక్తిని పెంచుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. జాన్వీకపూర్‌కు దేవర తర్వాత తెలుగులో ఇది రెండో సినిమా. ఆర్‌సీ 16 షూటింగ్‌ను జులైకల్లా పూర్తి చేసి.. దసరా లేదా డిసెంబర్ మొదటి వారంలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు రెడీ అవుతున్నారని తెలుస్తోంది. ఈ చిత్రానికి తంగలాన్ ఫేం ఏగన్ ఏకాంబరం కాస్ట్యూమ్ డిజైనర్ పనిచేస్తున్నాడు.

# ఔరంగజేబుగా అక్షయ్ ఖన్నా.. 'చావా' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్




నటుడు విక్కీ కౌశల్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుండగా.. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా వాలంటైన్స్ డే కానుకగా.. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి వరుస అప్‌డేట్‌లను ప్రకటిస్తున్నారు మేకర్స్. ఇప్పటికే శంభాజీ మహారాజ్ పాత్రలో విక్కీ కౌశల్ ఫస్ట్ లుక్‌తో పాటు అతడి భార్యఏసు బాయి పాత్రలో రష్మిక ఫస్ట్ లుక్‌లను చిత్రబృందం విడుదల చేసింది.ఇప్పుడు తాజాగా ఈ సినిమా నుంచి బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. అక్షయ్ ఖన్నా ఈ సినిమాలో మొగల్ చక్రవర్తి ఔరంగజేబు పాత్రలో కనిపించబోతున్నాడు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 8096660656